PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ◆

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక :124 | విజయవాడ, సోమవారం 5 డిసెంబర్ 2022 | 8+8 పేజీలు వెల : 5. 50

Vol No | Vijayawada, Monday 5 December 2022 | Rs



గగనతలంలో దూసుకుపోతున్న ఫైటర్ జెట్‌లు



విజయవాడలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పౌరసన్మానం సందర్భంగా జ్ఞాపికను బహూకరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి. చిత్రంలో గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్ కూడా ఉన్నారు.

తెలుగు నేలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

విజయవాడలో పౌరసన్మానం.. విశాఖలో నేవీ విన్యాసాల వీక్షణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత దౌపది ముర్ము ఆదివారం తొలిసారిగా రాష్ట్రానికి వచ్చారు. ఆమె రాష్ట్ర ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. విజయవాడలో పౌరసన్మానం నిర్వహించింది. రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తదితరులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళలందరికీ రాష్ట్రపతి స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. అనంతరం రాష్ట్రపతి మాట్లాడుతూ తెలుగు ప్రజల ఖ్యాతి దేశమంతా వ్యాపించిందన్నారు. మహాకవి గురజాడను, ఆయన రచించిన కన్యాశుల్కాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. అల్లూరి సీతారామరాజు, పింగళి వెంకయ్య, దుర్గాబాయి దేశ్‌ముఖ్ తదితరుల బాటలో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. అనంతరం విజయవాడ నుండి విశాఖకు వెళ్లారు. నౌకాదళ దినోత్సవం సందర్భంగా ఆర్కేబీచ్‌లో నౌకాదళ విన్యాసాలకు ముఖ్య అతిధిగా హాజరై వీక్షించారు. ఈ సందర్భంగా ఐఎన్ఎస్ సింధు వీర్ జలాంతర్గామి ద్వారా రాష్ట్రపతికి నౌకాదళం త్రివర్ణ బాంబర్లతో స్వాగతం పలికింది. ప్రముఖ గాయకుడు శంకర్ మహాదేవన్ నౌకాదళ గీతం ఆలపించారు. నౌకదళ విన్యాసాలను తిలకించడానికి భారీ సంఖ్యలో ప్రజానీకం తరలివచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం రాష్ట్రపతి తిరుపతికి వెళ్లారు.

విన్యాసాల్లో భాగంగా సముద్రంలో బాంబు విస్ఫోటనాన్ని తిలకిస్తున్న ప్రజలు

'స్కిల్ డెవలప్‌మెంట్' పై ఇడి ఫోకస్

- 26 మందికి నోటీసులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగుదేశం హయంలో 2014 నుండి 2019 దాకా ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లో జరిగిన అక్రమాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దష్టి సారించింది. విచారణకు హాజరు కావాలంటూ 26 మందికి నోటీసులు జారీ చేసింది. నోటీసులు అందుకున్న వారిలో స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పోరేషన్ మాజి చైర్మన్ గంటా సుబ్బారావు, మాజి డైరెక్టర్ లక్ష్మీనారాయణ, ఓఎస్‌డి కష్ణప్రసాద్ తదితరులు ఉన్నారు. సోమవారం రోజున హైదరాబాద్‌లోని ఇడి కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని నోటీస్‌లో పేర్కొన్నారు. 2014-19 మద్య కాలంలో జర్మనీకి చెందిన సీమెన్స్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రూ 3,350 కోట్ల ప్రాజెక్టు ఒప్పందం చేసుకుంది. అందులో 10 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ 370 కోట్లు కాగా ఇందులో నుంచి రూ 241 కోట్లు దారి మళ్లినట్లు ఇడి గుర్తించింది. స్కిల్‌డెవలప్‌మెంట్‌లో నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్‌లో కూడా ఈ మేరకు నిర్ధారణ అయినట్లు గుర్తించారు. పలు షెల్ కంపెనీల ద్వారా నిధులను దారి మళ్లించినట్లు గుర్తించారు.

చంద్రబాబు, లోకేష్ పై కూడా : జోగి రమేష్

తెలుగుదేశం హయంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌లో జరిగిన కుంభకోణంలో చంద్రబాబు నాయుడు, లోకేష్‌ల పాత్రపై విచారణ జరపాలని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ డిమాండ్ చేశారు..చంద్రబాబునాయుడుకు, లోకేష్‌కు తెలియకుండా ఇంతపెద్ద స్కామ్ జరిగే అవకాశమే లేదని పేర్కొన్నారు. ఈ స్కామ్‌పై సమగ్ర విచారణ జరపాలని కోరారు.

'బొండాలు'వైపే మొగ్గు

- వద్దువద్దంటున్న సర్కార్
- గందరగోళంలో రైతులు

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

ప్రభుత్వ తీరుతో వరి రైతులకు కష్టాలు తప్పడం లేదు. దిగుబడి బాగా వస్తుందనే, ధర కూడా ఆశాజనకంగా ఉంటుందనే కారణంతో ఏటా రబీ సీజన్‌లో రైతులు బొండాలు రకం ధాన్యం పండించేందుకు మొగ్గు చూపుతున్నారు. ప్రభుత్వం మాత్రం సన్నాలనే సాగు చేయాలని, బొండాలు రకం ధాన్యాన్ని కొనుగోలు చేయబోమని చెబుతోంది. దీంతో రైతులు గందరగోళంలో ఉన్నారు. కాకినాడ జిల్లాలో ఈ ఏడాది రబీ సీజన్‌లో 1.70 లక్షల ఎకరాలు, తూర్పుగోదావరి జిల్లాలో 71,711 ఎకరాలు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1.95 లక్షల ఎకరాల్లో రైతులు వరిని సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఈ జిల్లాల్లో ఖరీఫ్‌లో సన్నాలు రకం, రబీలో బొండాలు రకం ఎక్కువగా సాగు చేస్తుంటారు. బొండాలు రకం ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదు. సన్నాల సేకరణకే ముందుకొస్తోంది.

పిఠాపురం మండలంలో సాగు చేస్తున్న బొండాలు రకం వరి (ఫైల్ ఫొటో)

పెట్టుబడులు పెరగడంతో...

వ్యవసాయ పెట్టుబడులు ఏటా అంతకంతకూ పెరుగుతున్నాయి. దమ్ములు, ఎరువులు, పురుగుల మందుల ధరలు, కోత మిషన్లకు, ట్రాక్టర్లకు అద్దెలు, ఇతర ఖర్చులు గణనీయంగా పెరిగి తమకు నష్టమే మిగులుతోందని పలువురు రైతులు వాపోతున్నారు. దిగుబడి తక్కువగా ఉండే ధాన్యం సాగు పట్ల ఆసక్తి చూపడం లేదు. దిగుబడి ఎక్కువగా వచ్చే బొండాల రకం సాగుకు మొగ్గు చూపుతున్నారు. వర్షాలు, తుపానుల సమయంలో, నీటి ఎద్దడి సమయంలో ఈ వంగడం తట్టుకుని నిలబడుతోంది. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే ఎకరాకు 41 నుంచి 48 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. ఈ రకానికి మార్కెట్లో క్వింటాలుకు రూ.2,500 ధర లభిస్తోంది. బొండాలు రకం ధాన్యానికి కేరళలో డిమాండ్ ఎక్కువగా ఉంది. అక్కడ రికార్డు ధర పలుకుతోంది. సన్నాలు రకానికి ప్రభుత్వం కనీస మద్దతు ధర ఎ-గ్రేడ్‌కు రూ.2,060, కామన్ రకానికి రూ.2,040 ఇస్తోంది. సన్నాలు రకం ఎకరానికి 30 నుంచి 33 క్వింటాళ్ల దిగుబడి వస్తోంది. తేమ శాతం ఎక్కువగా ఉంటే ధర తగ్గుతోందని రైతులు చెబుతున్నారు. రబీలో పండించే బొండాలు రకం వరిని ఈ సీజన్ నుంచైనా ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. సాగునీరు లభ్యత, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తక్కువ రోజుల్లో పంట చేతికి వచ్చే రకాల మాత్రమే వేయాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. 120 రోజుల పంట కాలం కలిగిన రకాలైన ఎంటియు 1121, 1224, 3626 రకాలను మాత్రమే సాగు చేయాలని నిర్దేశిస్తున్నారు. 1121 రకం సాగు చేస్తే సకాలంలో మంచి దిగుబడులు వస్తాయని చెబుతున్నారు.

డిఎపి కోసం రైతుల ఆందోళన

లక్నో : రబీ సీజన్ కాలంలో అవసరమైనంత డిఎపి (డై అమ్మోనియం ఫాస్పేట్) సరఫరా చేయకపోవడంపై బుందేల్‌ఖండ్ కిసాన్ యూనియన్‌కి చెందిన రైతులు నిరసన తెలిపారు. మహోబా, బందా, చిత్రకూట్‌ల్లో రైతులు కిసాన్ సమృద్ధి పాదయాత్ర చేపట్టారు. డిఎపి కోసం బుందేల్‌ఖండ్ ప్రాంతంలో రైతులు పెద్ద పెద్ద క్యూల్లో వేచి వుండాల్సి వస్తోంది. ఏడు కిలోమీటర్ల పొడవునా సాగిన ఈ ప్రదర్శనలో ఎడ్ల బండ్లతో రైతులు పాల్గొన్నారు. ఎరువుల సరఫరా సరిగా లేకపోవడంతో మహోబా, బందాల్లో రైతులు ప్రధాన రహదారిని దిగ్బంధించి నినాదాలు చేశారు. దాదాపు అరగంట పాటు ఈ దిగ్బంధనం కొనసాగింది. జిల్లా యంత్రాంగం హామీ ఇవ్వడంతో రైతులు దిగ్బంధనాన్ని విరమించారు. తమ డిమాండ్లను వివరిస్తూ ఎస్‌డిఎంకి రైతులు మెమోరాండం సమర్పిం చారు. కల్తీ ఎరువుల సరఫరాలో అధికారుల ప్రమేయం వుందని వారు విమర్శించారు. దీనిపై వెంటనే దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. సాధ్యమైనంత త్వరలో డిఎపి సరఫరాను పునరుద్ధరించకపోతే నిరసన ఇలాగే కొనసాగుతుందని బుందేల్ ఖండ్ కిసాన్ యూనియన్ అధ్యక్షులు విమల్ శర్మ మీడియాకు తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడమేనా ప్రధాని పని?

బిజెపి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కెసిఆర్

బహిరంగ సభలో ప్రసంగిస్తున్న కెసిఆర్

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ఎమ్మెల్యేలను కొని రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడమేనా ప్రధాని మోడీ పని అని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా నూతన సమీకృత కలెక్టరేట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఎంవిఎస్ కళాశాల మైదానంలో జరిగిన బహిరంగ సభలో కె.చంద్రశేఖరరావు (కెసిఆర్) మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఎమ్మెల్యేలను కొని బిజెపి ప్రభుత్వాలను అప్రజాస్వామికంగా ఏర్పాటు చేసుకుందని విమర్శించారు. అదే ప్రయోగాన్ని తెలంగాణలో చేయాలని చూస్తే చైతన్యవంతమైన మన ఎమ్మెల్యేలు వారికి తగిన బుద్ధి చెప్పారని అన్నారు. విపక్ష ఎమ్మెల్యేలు తనతో టచ్‌లో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వాలను పడగొడతామని స్వయంగా ప్రధాని మోడీ అనడం సమంజసమా? అని ప్రశ్నించారు. ప్రతిపక్షాల మీద దాడులు చేస్తే రాజ్యాంగంపై దాడి చేసినట్లేనని అన్నారు. బిజెపి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. దశాబ్ద కాలంగా గుజరాత్‌లో అధికారంలో ఉన్న బిజెపి అక్కడ ఉచిత విద్యుత్తు, తాగునీరు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఎనిమిదేళ్లు దాటినా కృష్ణా నీటి వాటా తేల్చకపోవడం వివక్ష కాదా? అని సిఎం కేంద్రాన్ని ప్రశ్నించారు. కేంద్రం చిల్లర రాజకీయాలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కేంద్రంలోని బిజెపి అనాలోచిత నిర్ణయాల వల్ల తెలంగాణ రాష్ట్రం మూడున్నర లక్షల కోట్ల రూపాయలు నష్టపోయిందని తెలిపారు. 24గంటల ఉచిత

మిగతా 5లో

పోలింగ్ 50 శాతమే

- ఢిల్లీ పుర సమరంలో గతం కంటే క్షీణించిన ఓటింగ్

'ప్రైవేటు'లో రిజర్వేషన్లు

- డిఎస్ఎంఎం మహాసభ డిమాండ్

సిపిఎస్‌కు ప్రత్యామ్నాయం జిపిఎస్ కాదు

- ఓపిఎస్ అమలు చేయాలని ఉపాధ్యాయుల నిరసనలు

● లోపలి పేజీలో.. ●

ఫిబ్రవరిలో కాంగ్రెస్ ప్లీనరీ

- రెండు నెలల పాటు 'హాత్ సే హాత్ జోడో అభియాన్'
- జనవరి 26న మహిళా మార్చ్‌లు
- స్టీరింగ్ కమిటీ తొలి భేటీలో నిర్ణయం

సోనియాను సత్కరిస్తున్న ఖర్గే, కెసి వేణుగోపాల్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఫిబ్రవరి రెండో భాగంలో ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో కాంగ్రెస్ పార్టీ మూడు రోజుల పాటు ప్లీనరీ సమావేశాన్ని నిర్వహించనుంది. అలాగే భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా జనవరి 26 నుంచి రెండు నెలల పాటు 'హాత్ సే హాత్ జోడో అభియాన్' నిర్వహించాలని నిర్ణయించింది. మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహించిన తరువాత మొదటి స్టీరింగ్ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహిచారు. ఆయన అధ్యక్షతన ఎఐసిసి కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో సీనియర్ నేత సోనియా గాంధీ, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రులు అశోక్ గెహ్లాట్, భూపేష్ బఘేలా, ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, పి.చిదంబరం, అంబికా సోని, మీరా కుమారి, ఆనంద్ శర్మ తదితరులు పాల్గొన్నారు. ఖర్గే మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో నాయకులు సమర్ధవంతంగా తమ బాధ్యతలు నిర్వహించాల్సిఉందని, అలా చేయలేని వారు సహచరులకు బాధ్యతలను అప్పగించాలని అన్నారు. రానున్న 30 నుండి 90 రోజుల వరకు దేశ వ్యాప్తంగా ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేయాలని పిలుపునిచ్చారు. దీనికోసం అన్ని రాష్ట్రాల ఇన్‌ఛార్జిలు రోడ్‌మ్యాప్‌ను సమర్పించాలని ఆదేశించారు. సమావేశానంతరం మీడియాతో మాట్లాడిన ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ జనవరి 26 నుండి రెండు నెలల పాటు 'హత్ సే హత్ జోడో అభియాన్' నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. దీనిలో భాగంగా అన్ని పంచాయతీలు, బూత్‌లను కవర్ చేస్తూ బ్లాక్ స్థాయిలో పాదయాత్రలు, జిల్లా స్థాయిలో సమావేశాలు, రాష్ట్ర రాజధానులలో భారీ ర్యాలీలు నిర్వహిస్తామని చెప్పారు. జైరాం రమేష్ మాట్లాడుతూ 'జోడోయాత్ర తరువాత ఏమి చేయాలనేదానిపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిపారు.

భారత్‌లో సామూహిక హత్యల ముప్పు అధికం

ప్రపంచంలో 8వ స్థానంలో ఉందని 'ఎర్లీ వార్నింగ్' హెచ్చరిక

న్యూఢిల్లీ : 2022- 2023లో సామూహిక హత్యలు జరిగే ప్రమాదం అధికంగా ఉన్న దేశాల్లో భారత్ ఎనిమిదో స్థానంలో ఉందని అమెరికాకు చెందిన పరిశోధనా సంస్థ "ఎర్లీ వార్నింగ్" అధ్యయన నివేదిక హెచ్చరించింది. హింసాత్మక ఘటనలు జరిగే ప్రమాదం ఉన్న దేశాలపై ఆ సంస్థ ఇటీవల నివేదిక విడుదల చేసింది. 2022-23లో భారత్‌లో సామూహికంగా హత్యలు జరిగే అవకాశం 7.4 శాతంగా ఉందని తెలిపింది. మొత్తం 162 దేశాలకు గానూ ఈ ఏడాది జాబితాలో పాకిస్థాన్ అగ్రస్థానంలో ఉండగా, యెమెన్ రెండోస్థానంలో, మయన్మార్ మూడోస్థానంలో, ఇథియోపియా ఐదో స్థానంలో, నైజీరియా ఆరో స్థానంలో, ఆఫ్ఘనిస్థాన్ ఏడో స్థానంలో నిలిచాయని పేర్కొంది. నివేదిక కోసం దేశాల భౌగోళిక ప్రాంతం, జనాభా, సామాజిక ఆర్థిక చర్యలు, ఆయా దేశాల ప్రభుత్వాల ఆంక్షలు, మానవ హక్కుల స్థాయిలు, గతంలో హింసాత్మక సంఘర్షణ రికార్డులను విశ్లేషించింది. ఈ అధ్యయనానికి సంబంధించిన నివేదికను గత నెలలో విడుదల చేసింది. దేశంలోని ముస్లిముల పట్ల కేంద్రం, రాష్ట్రాల్లోని బిజెపి ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న విద్వేషాన్ని, అసహనాన్ని ఈ నివేదిక వివరించింది. డిసెంబర్ 2021 నుంచి బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు సామూహిక హత్యలకు పిలుపునిచ్చేలా విద్వేష ప్రసంగాలు చేస్తున్నారని పేర్కొంది. ఇటీవల అనేక రాష్ట్రాల్లో ముస్లిములను లక్ష్యంగా చేసుకుని పెద్ద ఎత్తున హింసాత్మక ఘటనలు జరిగాయి. హనుమాన్ జయంతి సందర్భంగా చేపట్టిన ఊరేగింపుల్లో ముస్లిం వ్యతిరేక నినాదాలు, మసీదులను అపవిత్రం చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. హింసాత్మక ఘటనల అనంతరం రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లిముల నివాసాలు, ఆస్తులను బుల్డోజర్లతో ధ్వంసం చేశారు. ఒక వర్గంపై సామూహిక శిక్షకు స్పష్టమైన ఉదాహరణగా పై ఘటనలను హక్కుల సంఘాలు ఉదహరిస్తున్నాయి.

పాఠశాలల్లో ఎనర్జీ క్లబ్‌లు

- ఇంధన శాఖ స్పెషల్ సిఎస్ విజయానంద్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పాఠశాల విద్యార్థులకు విద్యుత్ పొదుపు, ఇంధన వనరుల పరిరక్షణపై అవగాహన కల్పించే లక్ష్యంతో పాఠశాలల్లో ఎనర్జీ క్లబ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ తెలిపారు. మొదటి దశలో భాగంగా 150 మోడల్ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మలిదశలో ఈ మరిన్ని పాఠశాలలకు విస్తరిస్తామని తెలిపారు. విద్యాశాఖ సహకారంతో రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ (ఎపిఎస్ఈసిఎం) వీటిని ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ పొదుపు, సహజ ఇంధన వనరుల పరిరక్షణలో విద్యార్థులను భవిష్యత్ తరాలను భాగస్వాములను చేయటం ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ఎనర్జీ క్లబ్‌లో చేరిన విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని, ఇందుకోసం వ్యాస రచన పోటీ, స్లోగన్ కాంపిటీషన్, షార్ట్‌వీడియో కాంపిటీషన్ వంటివి నిర్వహిస్తారని వివరించారు.

ఘంటసాల అమర గాయకుడు

ఘనంగా శత జయంతి ఉత్సవం

ప్రజాశక్తి- విజయనగరం కోట

ఘంటసాల వెంకటేశ్వరరావు అమర గాయకుడని పలువురు వక్తలు కొనియాడారు. పద్మశ్రీ ఘంటసాల శత జయంతి ఉత్సవం ఆదివారం విజయనగరంలో ఘనంగా జరిగింది. ఘంటసాల స్మారక కళాపీఠం ఆధ్వర్యాన గుమ్చీ సెంటర్‌లోని ఘంటసాల విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సంగీతాన్ని అభ్యసించిన ప్రభుత్వ సంగీత కళాశాల వరకూ గుర్రపు బగ్గీపై ఘంటసాల చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అక్కడి ఘంటసాల కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి ఘంటసాల చిత్రపటంతో నగర పురవీధుల్లో ఘంటసాల అభిమానులు ఆయన పాటలు పాడుతూ ప్రదర్శన నిర్వహించారు. గుర్రపు బగ్గీపైకళాపీఠం ప్రధాన కార్యదర్శి ధవళ సర్వేశ్వరరావు... తంబుర పట్టుకుని ఘంటసాల వేషధారణతో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఘంటసాల స్మారక కళా పీఠం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గ్రంధి విష్ణుమూర్తి, సర్వేశ్వరరావు మాట్లాడుతూ విజయనగరం ఖ్యాతిని ప్రపంచ దశ దిశలా వ్యాప్తి చేసిన మహనీయుడు ఘంటసాల సంగీత సామ్రాజ్యంలో ప్రముఖుడని అన్నారు. ఆయన సంగీత సాధన సమయంలో ఏవైతే కష్టాలు ఎదుర్కొన్నాడో అటువంటి కష్టాలతో ఆయన దగ్గరకు వచ్చిన వారిని చేరదీసి ఆదరించారని కొనియాడారు. ఘంటసాల పాడలేని పాటలు లేవని, యుగళ గీతాలైనా, భక్తి గీతాలైనా ఆయనకు ఆయనే సాటని అన్నారు. ఆనంద గజపతి ఆడిటోరియంలో సంగీత దర్శకులు ఎం.భీష్మారావు సారథ్యంలో 12 గంటల పాటు నిర్విరామంగా ఘంటసాల శత వసంతాల పాటల పండగ నిర్వహించారు. ఈ కార్యక్రమం అనంతరం ప్రముఖ సంగీత దర్శకులు వసూరావుకు ఘంటసాల స్మారక కళాపీఠం ఆధ్వర్యాన స్వర్ణ కంకణాన్ని బహూకరించారు.

ఘంటసాల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఘంటసాల స్మారక కళాపీఠం సభ్యులు

అద్భుతం

- అబ్బురపరిచిన నావికాదళ విన్యాసాలు
- విశాఖ తీరంలో ఘనంగా నేవీ డే
- ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

అభివాదం చేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రజాశక్తి- గ్రేటర్ విశాఖ బ్యూరో

ఇండియన్ నేవీ డే సందర్భంగా ఆదివారం సాయంత్రం విశాఖ సాగర తీరంలో జరిగిన నౌకాదళ విన్యాసాలు ఆద్యంతం సాహసోపేతంగా, ఆహ్లాదకరంగా సాగి వీక్షకులను అబ్బురపరిచాయి. భారత నౌకాదళాలైన తూర్పు, పశ్చిమ, సదరన్ నేవల్ కమాండ్‌లకు చెందిన దేశీయ నౌకలు, జలాంతర్గాములు, యుద్ధ విమానాల తాకిడితో సాగరతీరంలో యుద్ధ వాతావరణం అలుముకుంది. విన్యాసాలను తిలకిస్తోన్న సమయంలో రాకెట్ ఫైరింగ్ హెలికాప్టర్లు, చేతక్ యుద్ధ విమానాలు గగనతలం నుంచి అకస్మాత్తుగా దూసుకొస్తూ చేసిన సందడితో సాగర తీరం హోరెత్తింది. మొత్తంగా ఈ నావికాదళ విన్యాసాల ప్రదర్శనలతో మన దేశ నౌకాదళ శక్తి సామర్థ్యాలు, నావికుల సత్తా ప్రపంచానికి చాటిచెప్పినట్టయింది. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సాయంత్రం 4.40 గంటలకు ఆర్‌కె బీచ్‌లోని నౌకాదళ విన్యాసాలు జరిగే సముద్ర ముఖద్వారం వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్దకు విచ్చేసిన అనంతరం ఈ విన్యాసాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నేవీ డే వేడుకల్లో పాల్గొనేందుకు విచ్చేసిన నేవీ సిబ్బంది నుంచి ఆమె గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్రపతితోపాటు సభా వేదికపై రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, చీఫ్ ఆఫ్ నేవల్ స్టాఫ్ ఆర్.హరికుమార్, రాష్ట్ర శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రాష్ట్ర మంత్రులు గుడివాడ అమర్‌నాథ్, విడదల రజని ఉన్నారు.

యుద్ధ వాతావరణాన్ని తలపించేలా విన్యాసాలు

విన్యాసాల ప్రదర్శనలో భాగంగా తొలుత హాక్ ఎయిర్ క్రాఫ్టర్లు గగనతలంలో భారీ శబ్దం చేస్తూ సముద్ర జలాలపై ఉన్న జలాంతర్గాములు, నౌకలపైనుంచి గగనతలంలో చక్కర్లు కొట్టడం వీక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. మెరైన్ కమోండోలు హెలికాప్టర్ల నుంచి భారీ రోప్‌లపై సముద్రంపైకి వచ్చి శత్రుమూకల బోట్లపై దాడి చేసి, మరలా హెలికాప్టర్‌పైకి రోప్‌లతో వెళ్లిపోయే దృశ్యాలు చూపరులను గగుర్పాటుకు గురిచేశాయి. నీటిపైగల ఆయిల్ రిగ్‌ను బాంబులతో పేల్చడం, శరవేగంగా ఆకాశంలోకి దూసుకెళ్లే ఫాస్ట్ ఇంటర్ సెప్టార్‌క్రాఫ్ట్‌లు, హై స్పీడ్ నౌకల విన్యాసాలు అందరినీ కట్టిపడేశాయి. సముద్రం, గగనతలంలో నౌకలు, విమానాల సందడి వీక్షకుల్లో ఉత్సాహం నింపింది. నేవీ పతాకం, దేశ త్రివర్ణ పతాకాలతో స్కై డైవింగ్ బృందాలు గగనతలంలో విన్యాసాలు చేస్తూ సముద్రం ఒడ్డుకు చేరుకునే సన్నివేశాలు ఆద్యంతం రక్తికట్టించాయి.

ఒకేసారి నాలుగు హెలీకాప్టర్ల ల్యాండింగ్ ఓ అద్భుత దృశ్యమే!

భారత నౌకాదళానికి చెందిన నాలుగు శక్తివంతమైన యుద్ధనౌకలు ఐఎన్‌ఎస్ ఢిల్లీపై ఐఎన్‌ఎస్ చేతక్, సహ్యాద్రిపై మిగ్ 29 కె ఎయిర్‌క్రాఫ్ట్, కొచ్చిపై సీకింగ్ ఎయిర్ క్రాఫ్ట్, జలాశ్వపై యుహెచ్‌పిఎస్ విమానం ఒకేసారి ల్యాండింగ్ కావడం ఒక అద్భుత దృశ్యంగా నిలిచింది. భారత నౌకాదళంలో వ్యూహాత్మక ఆపరేషన్లలో పాల్గొనే యుద్ధ నౌకలైన ఐఎన్‌ఎస్ ఖంజర్, కద్మత్, ఖిర్జ్ సముద్రంపై వీనుల విందు చేయగా, హెవీ మెషిన్‌గన్ లాంచర్లను పేల్చుతూ మరో మూడు దేశీయ యుద్ధ నౌకలు ఐఎన్‌ఎస్ సహ్యాద్రి, ఐఎన్‌ఎస్ ఢిల్లీ, కొచ్చి మరింతగా సముద్రంపై సందడి చేశాయి. మిగ్ 29కె యుద్ధ విమానం గగనతలం నుంచి సముద్రంపైకి హాహాకారాలు చేసుకుంటూ వచ్చిన సమయంలో సాగరతీరమంతా ఒక్కసారిగా భయకంపితంగా మారిపోయింది. ఆ తర్వాత ఒకేసారి రాకెట్ ఫైరింగ్ చేసుకుంటూ తూర్పు నౌకాదళానికి చెందిన ఏడు హెలీకాప్టర్లు రయ్‌రయ్‌మంటూ జనంపై నుంచి సముద్రంపైకి అకస్మాత్తుగా దూసుకురావడం కాసేపటి వరకూ అందరినీ భయాందోళనకు గురిచేసినట్టయింది. పి 8ఐ లాంగ్ రేంజ్ హెలికాప్టర్లు ఆకాశంలో నిప్పులు కక్కుకుంటూ సముద్రంపై నుంచి పయనించే సన్నివేశాలు, పొగలు చిమ్మే దృశ్యాలు వీనుల విందు చేశాయి. విన్యాసాలను తిలకించడానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. భారతదేశపు సహజ సిద్ధమైన రాజధాని విశాఖపట్నం అని నేవీ డే వేడుకల కామెంటీరు వ్యాఖ్యానించారు.

దేశ చరిత్రలో నౌకాదళానిది చెరగని ముద్ర : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

'దేశ చరిత్రలో నౌకాదళానిది చెరగని ముద్ర. దేశాభివృద్ధిలో సముద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. జాతీయ సముద్ర ప్రయోజనాలకు భద్రత కల్పించే బాధ్యతా నౌకాదళానిదే. ఇండియన్ నేవీ పట్టుదలతో ఆ కృషి చేస్తుందన్న నమ్మకం నాకుంది' అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం విశాఖ తీరంలో జరిగిన నేవీ డే ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ భారతదేశ చారిత్రాత్మక విజయానికి దోహదపడిన 1971 యుద్ధంలో భారత నౌకాదళం సాహసోపేత కార్యాచరణను స్మరించుకోడానికి డిసెంబర్ 4న 'ఇండియన్ నేవీ డే' జరుపుకుంటున్నామని, దేశానికి ఇదెంతో గర్వకారణమని అన్నారు. ఆనాడు అమరులైన నావికులు చరిత్రలో తమకంటూ ఒక శాశ్వత స్థానాన్ని పొందారని, వారి నుంచి స్ఫూర్తి పొందాలని తెలిపారు.

పలు ప్రాజెక్టులు ప్రారంభం

రక్షణ మంత్రిత్వ శాఖ, జాతీయ రహదారులు, గిరిజన మంత్రిత్వ శాఖలకు చెందిన రూ.వందల కోట్ల విలువైన పనులను నేవీ డే సందర్భంగా ఆదివారం సాయంత్రం విశాఖ సాగర తీరం నుంచి భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. కర్నూలు జిల్లా డోర్నకల్‌లో 300 ఎకరాల్లో 7.5 కిలోమీటర్ల పరిధిలో డిఆర్‌డిఒకు చెందిన ఎన్‌ఒఎఆర్ (నేషనల్ ఓపెన్ ఎయిర్ రేంజ్) యూనిట్‌ను ఆమె వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.932 కోట్లతో కర్నూలు జిల్లా డోన్‌లో జాతీయ రహదారి 44ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. చంద్రగిరి–తిరుపతి 4 లేన్ ఆర్‌ఒబికి, నిమ్మలూరు అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ ప్రొడక్టు ఫ్యాక్టరీకి, జాతీయ రహదారి 342 ముదిగుబ్బ–పుట్టపర్తి మధ్య విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. దేశంలో 740 ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ప్రతి బాలుడు, బాలిక చదువుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నావికాదళ చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు.

ఐక్య పోరాటాలతో 'ఉక్కు'ను కాపాడుకుంటాం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

ఐక్య పోరాటాలతో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ స్పష్టం చేసింది. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారానికి 661వ రోజుకు చేరుకున్నాయి. స్టీల్‌ప్లాంట్‌లోని వివిధ విభాగాలకు చెందిన కాంట్రాక్టు కార్మికులు దీక్షల్లో కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ నాయకులు శ్రీనివాసరాజు మాట్లాడుతూ అకుంఠిత దీక్షతో పర్మినెంట్ కార్మికులు చేస్తున్న పోరాటానికి కాంట్రాక్టు కార్మికులు సైతం తోడవడం ఉద్యమానికి మరింత బలం చేకూరినట్టయిందన్నారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును నష్టాల వైపు నడిపించేందుకు చేస్తోన్న ప్రయత్నాలను కార్మికులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పోరాట కమిటీ బలంగా పోరాడడం వల్లే ఇప్పటి వరకూ కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణపై అడుగులు ముందుకు వేయలేకపోయిందని తెలిపారు. కార్యక్రమంలో పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ, సిఐటియు నాయకులు వైటి దాస్, స్టీల్ కాంట్రాక్టు కార్మిక సంఘం అధ్యక్షులు జి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి నమ్మి రమణ, ఎఐటియుసి నాయకులు ఎన్ తాతారావు, వైఎస్‌ఆర్‌టియుసి నాయకులు దాలినాయుడు, ఎం పరదేశి, శశిభూషణ్ పాల్గొన్నారు.

12 నుంచి ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభ

- వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన నాయకులు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరంలో ఈ నెల 12, 13, 14 తేదీల్లో మూడ్రోజులు పాటు జరగనున్న ఆశా వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి బి సుధారాణి కోరారు. మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను విజయనగరంలోని స్థానిక ఎన్‌పిఆర్ భవనంలో నాయకులు ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో సుధారాణి మాట్లాడుతూ ఆశావర్కర్లు గత 16 ఏళ్లగా గ్రామీణ, పట్టణ నివాస ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనేక రకాల వ్యాధిగ్రస్తులకు, గర్భిణులకు వారు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కోవిడ్ సమయంలో రాష్ట్రంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడటంలో ముఖ్య ప్రాత పోషించారని, ఆ సమయంలో 70 మంది ఆశాలు మరణించారని గుర్తుచేశారు. పనిభారం, వేదింపులు, ఆశాలను కార్మికులుగా గుర్తించక పోవడంతో పాటు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జరిగే మహాసభలో నేడు వైద్యరంగంలో వస్తున్న మార్పులు, ప్రజలకు మెరుగైన వైద్యం అందించటానికి పాలకులు చేపట్టాల్సిన చర్యలు వంటి అనేక విషయాలపై చర్చించి కర్తవ్యాలను రూపొందిస్తామని తెలిపారు. ఈ సభకు జాతీయ, రాష్ట్ర నాయకులు, రాష్ట్రంలోని ఆశా వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు, మేధావులు హాజరవుతారని చెప్పారు. మహాసభ సందర్భంగా ఈ నెల 12న విజయనగరంలో వేలాది మందితో ప్రదర్శన, అనంతరం సభ నిర్వహిస్తామని తెలిపారు. బహిరంగ సభకు పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి హాజరు కానున్నారని తెలిపారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె సురేష్, యూనియన్ నాయకులు వాసవి, గాయత్రి, విజయలక్ష్మి, యశోద, జానకి, వసంత పాల్గొన్నారు.

బిజెపి హింసా కాండపై సిపిఎం నిరసనలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్, బొబ్బిలి

త్రిపురలో సిపిఎం కార్యకర్తలపై బిజెపి మూకల హింసాకాండను నిరసిస్తూ ఆదివారం విజయనగరం జిల్లాలో సిపిఎం ఆధ్వర్యాన పలుచోట్ల రాస్తారోకోలు చేపట్టారు. బొబ్బిలిలోని గొల్లవీధి జంక్షన్, విజయనగరం ఆర్‌టిసి కాంప్లెక్సు జంక్షన్, కొత్తవలసలో అంబేద్కర్ జంక్షన్, భోగాపురం, నెల్లిమర్ల రాస్తారోకోలు చేశారు. శృంగవరపుకోట ఆర్‌టిసి కాంప్లెక్సు వద్ద రాస్తారోకో, ర్యాలీ నిర్వహించారు. బొబ్బిలిలో సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ త్రిపురలో సంపూర్ణ బలం లేకపోయినా టిఎంసి, ఇతర పార్టీల ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి బిజెపి అధికారం చేపట్టిందన్నారు. ఆ పార్టీ నాయకులు రౌడీయిజంతో సిపిఎం నాయకులు, కార్యకర్తలపై దాడులు, హత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో సిపిఎంను ఎదుర్కొనే సామర్థ్యం లేకే హత్యా రాజకీయాలకు పాల్పడుతున్నారని అన్నారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రెడ్డి శంకర్రావు మాట్లాడుతూ త్రిపురలో ప్రతిపక్షాల, ప్రజాసంఘాల కార్యాలయాలను బలవంతంగా మూసివేయించడం దారుణమన్నారు. గత నెల 30న త్రిపురలో సిపిఎం నాయకులు, కార్యకర్తలపై హింసాకాండను ప్రజాతంత్ర వాదులు, ప్రజలు ఖండించాలని కోరారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి-కణేకల్లు (అనంతపురం జిల్లా)

అప్పుల బాధ తాళలేక ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన అనంతపురం జిల్లా కణేకల్లు మండలంలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల మేరకు.. తుంబిగనూరు గ్రామానికి చెందిన రైతు నాగభూషణం (42) కు ఒక ఎకరా సొంత భూమి ఉంది. మరో ఐదెకరాలు కౌలుకు తీసుకుని పత్తి, మిరప, మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారు. వ్యవసాయం నిమిత్తం ఇప్పటి వరకూ రూ.15 లక్షల వరకు అప్పులు చేశారు. గతేడాది సరైన దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాదీ పంటలు సాగు చేయగా అధిక వర్షాలకు దెబ్బతిన్నాయి. అప్పు చెల్లించాలని రుణదాతలు నాలుగు రోజులుగా గొడవచేయడంతో ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితిలో తన పత్తి పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు.

ఆయనకు భార్య సుంకమ్మ, నలుగు కుమార్తెలు ఉన్నారు. ముగ్గురు కుమార్తెలకు వివాహాలు అయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్టాల్స్‌ను పరిశీలిస్తున్న వైస్ ఛాన్సలర్ విష్ణువర్ధన్ రెడ్డి

అనుసంధాన సేద్యం మేలు

- రెండో రోజూ కొనసాగిన ఆగ్రిటెక్ -2022 సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు జిల్లా లాం ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అగ్రిటెక్ అత్యాధునిక వ్యవసాయ సాంకేతికతలపై ప్రదర్శన రెండో రోజు కొనసాగింది. వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు, వివిధ ప్రాంతాల్లోని వ్యవసాయ కళాశాలల విద్యార్థులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 'ఆర్థిక వ్యవసాయం- ఆదాయం కోసం సమీకృత వ్యవసాయ విధానాలు' అన్న అంశంపై ఆదివారం సదస్సు నిర్వహించారు. వ్యవసాయ ఉద్యాన అనుసంధానం, హైడ్రో ఫోనిక్స్, ఆయిల్‌పాం సాగు, వ్యవసాయంతో ఆక్వా సాగు అనుసంధానం, వ్యవసాయానికి మార్కెట్ అనుసంధానం, సమీకృత వ్యవసాయ విధానాలు, మొలక అనంతర కలుపు యాజమాన్యం తదితర అంశాలపై వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు వివరించారు. రైతులు అడిగిన పలు ప్రశ్నలకు వారు సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారు వి తిరుపాల్ రెడ్డి మాట్లాడుతూ వరి, చిరు ధాన్యాలలో మేలైన రకాలు, చిరుధాన్యాలల్లో విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు. అంతర పంటలకు ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. సేంద్రీయ పద్ధతులు పాటించాలని కోరారు.

వ్యవసాయ పరిశోధన స్థానం సంచాలకులు ఎల్ ప్రశాంతి, వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆదాల విష్ణువర్ధన్‌రెడ్డి, విస్తరణ సంచాలకులు పి రాంబాబు మాట్లాడారు.. శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకులు కె సజ్జనరావు, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచా లకులు ఆర్ జగదీశ్వర్, వైఎస్సార్ స్థానం ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ విభాగం డైరక్టరు బి కరుణశ్రీ పాల్గొన్నారు.

దేశమంతా తెలుగు వెలుగు

పౌరసన్మాన సభలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగు వెలుగుల ఖ్యాతి దేశమంతా సుపరిచితమేనని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాష్ట్ర పర్యటనలో భాగంగా విజయవాడకు వచ్చిన ఆమెకు ప్రభుత్వం ఆదివారం ఘనంగ పౌర సన్మానం నిర్వహించింది. రాష్ట్రగవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, కేంద్ర పర్యాటక శాఖమంత్రి కిషన్ రెడ్డి, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ముర్మును శాలువాలతో సత్కారించి జ్ఞాపికలు అందించారు. అనంతరం రాష్ట్రపతి మాట్లాడుతూ రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను ప్రస్తావించారు. దేశభాషలందు తెలుగు లెస్స అన్న నానుడి భారతీయ భాషల పట్ల మనకున్న గౌరవభావానికి ప్రతీక అని తెలిపారు. తెలుగుభాష, సంస్కృతి ప్రాశస్త్యం యావత్ భారతానికి చిరపరిచితమేనని అన్నారు. నన్నయ, తిక్కన, ఎర్రనలు భారతీయ భాషల అద్భుతమైన అభివ్యక్తీకరణకు ఉదాహరణలు అని చెప్పారు. గోదావరి, కృష్ణ, పెన్నా, వంశధార వంటి నదులు ఆంధ్రప్రదేశ్‌ను సశ్యశ్యామలం చేస్తున్నాయని అన్నారు. జీవనాడులైన నదులను సంరక్షించుకోవాలని కోరారు. బౌద్ధ గురువైన నాగార్జునుడి పేరుతో నాగార్జున సాగర్‌ను నిర్మించడం, అభివృద్ధిని, మన వారసత్వంతో జోడించే అద్భుతమైన ఘట్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. నాగార్జున కొండ, అమరావతి ప్రాంతాలు భారతదేశ ఆధ్యాత్మిక వైవిధ్యతకు తార్కాణంగా నిలుస్తున్నాయని తెలిపారు. మహిళల పట్ల గౌరవభావాన్ని ప్రదర్శించే ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేకస్థానం ఉందన్నారు. మహాకవి గురజాడ అప్పారావును ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆయన రాసిన కన్యాశుల్కం నేటికీ ప్రత్యేక గుర్తింపు కలిగి ఉందన్నారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ వందేళ్ల క్రితమే మహిళా సాధికారతకోసం పాటుపడుతూనే దేశస్వాతంత్ర్య పోరాటంలో కీలక భూమిక పోషించారని తెలిపారు. అల్లూరి సీతారామరాజు, బ బిర్సాముండా వంటి వారు చేసిన త్యాగాల గురించి నేటితరం యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. త్రివర్ణ పతాక రూపకర్త పింగళి వెంకయ్యను, వైద్య రంగంలో విశేష పాత్ర పోషించిన ఎల్లా ప్రగడ సుబ్బారావును రాష్ట్రపతి ప్రస్తావించారు.

గవర్నర్ హరిచందన్ మాట్లాడుతూ దేశంలోని కీలకమైన అభివృద్ధి రంగాల్లో రాష్ట్రం మరింత ముందుకు సాగుతుందని, అధిక వృద్ధి రేటును సాధిస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రపతిని మహిళా సాధికారతకు ప్రతిబింబంగా అభివర్ణించారు. ఆమెను ఆదర్శంగా తీసుకుని రాష్ట్ర మహిళలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని కోరారు. రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి స్వాగతోపన్యాసం చేసిన ఈ కార్యక్రమంలో పలువురులు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం రాజ్‌భవన్‌లో గవర్నర్ ఏర్పాటు చేసిన అధికారిక విందులో పాల్గొన్నారు. అనంతరం గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి విశాఖ బయలుదేరిన రాష్ట్రపతికి గవర్నర్, సిఎం వీడ్కోలు పలికారు.

రాష్ట్రపతిని కలిసిన టిడిపి నేతలు

రాష్ట్రపర్యటనకు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును టిడిపి నేతలు కలిశారు. రాష్ట్రపతి కార్యాలయం నుంచి టిడిపి నేతలకు ఆహ్వానం అందడంతో, రాజ్‌భవన్‌లో ముర్మును మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. రాష్ట్రపతిని కలిసిన వారిలో టిడిపి ఎంపి కేశినేని నాని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, ఆ పార్టీ టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఉన్నారు.

వచ్చే ఏడాదంతా నిరుద్యోగంపై యుద్ధం

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు

ప్రజాశక్తి-శ్రీకాకుళం ప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువతను సమీకరించి వచ్చే ఏడాదంతా నిరుద్యోగంపై యుద్ధం చేసేందుకు రూపకల్పన చేస్తున్నామని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు తెలిపారు. శ్రీకాకుళంలో జరుగుతున్న సిఐటియు 11వ జిల్లా మహాసభకు ఆయన ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.గఫూర్‌తో కలిసి మాట్లాడారు. అధికారంలోకి రాకముందు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నరేంద్ర మోడీ, కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇస్తామని రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రకటించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిరుద్యోగ యువతను మోసం చేశారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాల కల్పనలో విఫలం చెందాయన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్యను సృష్టించి కార్మికులతో చౌకగా పని చేయించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. పరిశ్రమల్లో స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు కల్పిస్తామని చట్టం తెచ్చినా అది అమలు కావడం లేదని, ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని నియమిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి మూడున్నరేళ్లు గడుస్తున్నప్పటికీ కొత్తగా ఒక్క పరిశ్రమను ఏర్పాటు చేయకపోగా ఉన్నవి తరలిపోతున్నాయని అన్నారు. ప్రభుత్వాలు అనుసరిస్తోన్న తప్పుడు విధానాలతో పారిశ్రామిక రంగం కుంటుపడుతోందని తెలిపారు. ఎం.ఎ.గఫూర్ మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం ద్వారా వచ్చే సెస్‌ను కార్మికుల సంక్షేమానికి ఉపయోగించకుండా జగనన్న బీమా పథకానికి నిధులను మళ్లించడం అన్యాయమన్నారు. కార్మిక చట్టాలు అమలు చేయకుండా కార్మికశాఖ నిద్రపోతోందని, ప్రభుత్వ యంత్రాంగం యజమానులకు తొత్తుగా మారిందని విమర్శించారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు పాల్గొన్నారు.

సిపిఎస్‌కు ప్రత్యామ్నాయం జిపిఎస్ కాదు

- ఒపిఎస్ అమలు చేయాలని ఉపాధ్యాయుల నిరసనలు

ప్రజాశక్తి- యంత్రాంగం

సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దు చేసి ఒపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఆదివారం పలు చోట్ల నిరసనలు తెలిపారు. పార్వతీపురంలో 5కె వాక్, పశ్చిమగోదావరిలో 10కె వాక్, ఏలూరులో 10కె రన్ నిర్వహించారు. ర్యాలీలు సంతకాల సేకరణ చేపట్టారు. సిపిఎస్‌ను రద్దు చేయాల్సిందేనని ముక్తకంఠంతో నినదించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఒపిఎస్ అమలు చేయకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఏలూరులో 10కె రన్‌ను ఎమ్మెల్సీ షేక్ సాబ్జి ప్రారంభించి మాట్లాడుతూ సిపిఎస్‌కు ప్రత్యామ్నాయం జిపిఎస్ కాదని, ఒపిఎస్ మాత్రమేనని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఏలూరులోని జిల్లా పరిషత్ కార్యాలయం నుండి ప్రారంభమైన 10కె రన్ ఓవర్‌బ్రిడ్జి, పాత బస్టాండ్, కర్రల వంతెన, పవర్‌పేట, ఆర్‌ఆర్‌పేట, ఫైర్ స్టేషన్ సెంటర్ మీదుగా తిరిగి జడ్‌పి కార్యాలయానికి చేరుకుంది. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో ఉపాధ్యాయులు 10కె వాక్ నిర్వహించారు. ముగింపు సందర్భంగా అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన సభలో యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి మాట్లాడారు. పాలకొల్లు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగి గాంధీ బొమ్మ సెంటర్‌కు చేరుకుంది. అక్కడ మానవహారం నిర్వహించారు. పార్వతీపురంలో 5కె వాక్‌ను యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శించారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను తీసుకొస్తామని పాదయాత్ర సమయంలో జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీని అమలు చేయకపోవడం సరికాదన్నారు. పార్వతీపురంలోని బెలగాం చర్చి సెంటర్ నుంచి ప్రారంభమైన 5కె వాక్ బైపాస్ రోడ్డు, పాత బస్టాండ్, మెయిన్ రోడ్డు వరకు సాగింది. కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీమోహనరావు పాల్గొన్నారు. బొబ్బిలిలో యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కె.విజయగౌరి ఆధ్వర్యాన సంతకాల సేకరణ చేపట్టారు.

పార్వతీపురంలో 5కె వాక్ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల్లో అలజడి

- సంఘాల ఆగ్రహం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులపై వేటు వేయడానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించడంతో ఉద్యోగవర్గాల్లో అలజడి ప్రారంభమైంది. ఈ మేరకు ప్రజాశక్తిలో ఆదివారం ప్రచురితమైన వార్త చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ తీరు పట్ల ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను తొలగించవద్దని, ఆయా ఉద్యోగులను ఇతర శాఖల్లోకి సర్దుబాటు చేయాలని ఎపి ఎన్‌జిఒ అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఆ సంఘ అధ్యక్షుడు బండి శ్రీనివాసరావు నేతృత్వంలోని బృందం ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డిని ఆరవ తేదిన కలిసి విజ్ఞాపన పత్రం అందచేయనుంది. ఎపి జెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు వైవిరావు, ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ జెఎసి నాయకులు కె సుమన్, డి. భానోజిరావులు ఇప్పటికే జారీ చేసిన తొలగింపు ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వారిని ఇతర శాఖలకు సర్దుబాటు చేయాలని కోరారు. ఉత్తర్వులు వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళన నిర్వహిస్తామని ఎపిసి స్టేట్ గవర్నమెంటు కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ అండ్ ఎంప్లామిస్, టీచర్స్, వర్కర్స్ జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, సెక్రటరీ జనరల్ ఎం.బాలకాశి, కో చక్మిర్మన్ కె. విజయ్, ఇ, విజయ్‌కుమార్‌లు హెచ్చరించారు. టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తమను రె గ్యులర్ చేస్తారని, సమాన పనికి సమాన వేతనం ఇస్తారని ఎదురుచూస్తున్న రెండున్నర లక్షల మందికిపైగా అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఉపాధిపైన జగన్మోహన్‌రెడ్డి వేటు వేస్తున్నారని, ఆయనను ప్రజలు ఎందుకు నమ్మాలని ప్రశ్నించారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో ప్రతి ఏటా జనవరి1న జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని హామీ నిచ్చి నిరుద్యోగుల ఓట్లతో గద్దెనెక్కిన జగన్‌మోహన్‌రెడ్డి ఏళ్లు గడుస్తున్నా ఒక్క జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదంటూ విమర్శించారు. వారంలో రద్దు చేస్తానన్న సిపిఎస్ 150 వారాలైనా రద్దు చేయనట్లే అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత హామీగాలికి ఎగిరిపోయిందన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - వినుకొండ (గుంటూరు జిల్లా)

ఏలూరు జిల్లా జంగారెడ్డి గూడెంలో ఈ నెల 7, 8, 9 తేదీల్లో నిర్వహించే వ్యవసాయ కార్మిక సంఘం 29వ మహాసభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు పల్నాడు జిల్లా వినుకొండలో ఆదివారం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం కొత్త బస్టాండ్ పక్కన ఈ నెల ఎనిమిదిన నిర్వహించే బహిరంగ సభకు వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. మహాసభకు మాజీ ఎంపి బృందాకరత్, సంఘం అఖిలభారత అధ్యక్షులు ఎ విజయ రాఘవన్, కార్యదర్శి బి వెంకట్, రైతు సంఘం నాయకులు వి శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్, కె హనుమంతరెడ్డి, శివరామకృష్ణ, రాజా, బి వెంకటేశ్వర్లు, రంజాన్‌బి, తిరుమల లక్ష్మి పాల్గొన్నారు.

రేపటి నుండి రైతు అమరుల జ్యోతి యాత్ర

ప్రజాశక్తి - వినుకొండ (గుంటూరు జిల్లా)

ఆలిండియా కిసాన్ (ఎఐకెఎస్) జాతీయ మహాసభ ఈ నెల 13, 14, 15, 16 తేదీల్లో కేరళలోని త్రిసూర్‌లో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో చేపట్టిన రైతు అమరుల జ్యోతి' ప్రచార జాతా ఈ నెల ఆరవ తేదీన పల్నాడు జిల్లాకు వస్తోందని, రైతులంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు పల్నాడు జిల్లా వినుకొండలోని సిఐటియు కార్యాలయంలో కరపత్రాలను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాత్ర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటా తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య పేరుతో ఆయన సొంతూరైన కడివెండి నుండి సోమవారం బయలుదేరుతుందని, ఆరున పల్నాడు జిల్లా దాచేపల్లికి చేరుకుంటుందని చెప్పారు. అనంతరం పిడుగురాళ్ల నరసరావుపేటలో యాత్ర సందర్భంగా సభ ఉంటుందని, అనంతరం వినుకొండకు చేరుకుంటుందని చెప్పారు.

13న క్యాబినెట్ సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర మంత్రి మండలి సమావేశం ఈనెల 13న ఉదయం 11 గంటలకు సెక్రటేరియట్‌లోని ఒకటవ అంతస్తులో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, ప్రభుత్వ కార్యదర్శులు, క్యాబినెట్ హ్యాండ్‌బుక్‌లో వివరించిన విధంగా నిర్ణీత ఫార్మేట్‌లో ప్రతిపాదనలు పంపాలని తెలిపారు. ప్రతిపాదనలన్నింటినీ ఈనెల 9న సాయంత్రం 4గంటలలోగా సాధారణ పరిపాలనాశాఖకు పంపాలని తెలిపారు. మెమోరాండం సాఫ్ట్ కాఫీని ఇంగ్లీషు, తెలుగు భాషల్లో అందించాలని కోరారు.

నేడు ఢిల్లీకి సిఎం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారంనాడు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఢిల్లీలో జి20 సదస్సు నిర్వహణ కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోడి నిర్వహించే అఖిలపక్ష సమావేశంలో పాల్గొనేందుకు ఆయన మధ్యాహ్నం 12.30 గంటలకు తాడేపల్లి నుంచి గన్నవరం విమానాశ్రయం చేరుకుంటారు. 3.15 గంటలకు ఢిల్లీ చేరుకుని సాయంత్రం 5 గంటల నుంచి 7గంటల దాకా రాష్ట్రపతి భవన్‌లో జరిగే జి 20 సదస్సు నిర్వహణ కోసం జరిగే అఖిలపక్ష సమావేశంలో పాల్గొంటారు. తిరిగి రాత్రి 7.55 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరి తాడేపల్లి చేరుకుంటారు.

విద్వేషమే అసలు ఎజెండా

మోడీ ప్రభుత్వ ప్రస్థానం

2014 ఎన్నికలకు ముందు బిజెపి, నరేంద్ర మోడీ ఇచ్చిన హామీలకు, ఆ తరువాత పాలన సాగుతున్న తీరుకు పొంతన లేని పరిస్థితి నెలకొంది. మోసపుమాటలతో, ఎన్నికల టక్కుటమారాలతో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఆ తరువాత విద్వేషాన్ని వెదజల్లడం, మెజార్టీ ప్రజల మెదళ్లలో విషాన్ని నింపడమే అజెండాగా మార్చుకుంది. ప్రజలను చీల్చి అధికారంలో కొనసాగే గుజరాత్ వ్యూహాన్నే దేశమంతా అమలు చేస్తోంది. అందుకే నరేంద్ర మోడీ పాలన అనగానే గుర్తొచ్చే నోట్లరద్దు, కరోనా లాక్‌డౌన్, వ్యవసాయ చట్టాలు (ఇవి కూడా ప్రజావ్యతిరేక చర్యలే)ను మినహాయిస్తే మిగిలినవన్నీ విద్వేషపు ఆనవాళ్లే!

అద్వానీ, మోడీ, రాజనాథ్‌సింగ్ త్రయం

- వి రాజగోపాల్

2014లో అధికారంలోకి రాగానే ఒక పథకం ప్రకారం దేశ వ్యాప్తంగా మేథావులు, రచయితలు, ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలపై దాడులు ప్రారంభమయ్యాయి. అర్బన్ నక్సలైట్లని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీనే ముద్ర వేయడంతో నిర్బంధం పరాకాష్టకు చేరుకుంది. మహారాష్ట్రలో గోవింద పన్సారే. కర్నాటకలో ఎంఎం కుల్బర్గీ, గౌరీ లంకేష్, ఉత్తర ప్రదేశ్‌లో జోగేంద్ర సింగ్ ఇలా ఎందరో సంఘ్ పరివార్ గూండాల దాడిలో ప్రాణాలు విడిచారు. ఈ దాడులను అదుపుచేసి హింసకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం దానికి భిన్నంగా వ్యవహరించింది. ఇక 2018 జనవరి ఒకటిన జరిగిన బీమా కోర్గావ్ కేసులో దేశ వ్యాప్తంగా పలువురు మేథావులను, రచయితలను ప్రభుత్వమే అరెస్ట్ చేసి, జైళ్లలో నిర్బంధించింది. వీరిలో అత్యధికులు మైనార్టీలకు, దళితులకు అండగా నిల్చిన వారే కావడం గమనార్హం.

గో గూండాల హింసా రాజ్యం ...

బిజెపి అధికారంలోకి రాగానే గో రక్షణ పేరుతో సంఘ్ పరివార్ గూండాలు చెలరేగిపోయారు. దేశవ్యాప్తంగా మైనార్టీలను, దళితులను లక్ష్యంగా చేసుకుని దాడులకు దిగారు. ఇళ్లలోకి చొరబడి ఏం వండుతున్నారో కూడా తనిఖీలు చేసిన సంఘటనలు ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకున్నాయి. అధికారిక సమాచారం ప్రకారం 2015 నుండి 2021 వరకు దేశ వ్యాప్తంగా 53 మంది గో గూండాల దాడిలో మరణించారు. వందల సంఖ్యలో గాయపడ్డారు. రాయటర్స్ నివేదిక ప్రకారం 2015 నుండి 2017 జూన్ వరకు దేశ వ్యాప్తంగా 22 దాడులు, సంఘటనలు చోటుచేసుకోగా 28 మంది మరణించారు. అదే సంవత్సరం మరో ఇద్దరు మరణించగా,2018లో ఏడుగురు, 2019లో ఆరుగురు, 2021లో నలుగురు మృతి చెందినట్లు సమాచారం.

2014 ఎన్నికల ముందు మోడీ హామీలు

1. ప్రతి ఏటా 2 కోట్ల ఉద్యోగాల భర్తీ
2. ధరల అదుపుకోసం ప్రత్యేక చర్యలు
3. విదేశాల్లో ఉన్న నల్లధనం దేశానికి తరలింపు
4. ప్రతి ఒక్కరికి విద్యుత్, నీళ్ల,మరుగుదొడ్ల వంటి కనీస సౌకర్యాలు
5. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు

అధికారంలోకి వచ్చిన తరువాత

1. మేథావులు, రచయితలపై దాడులు
2. గో గూండాల హింస
3. లవ్ జీహాద్
4. ట్రిపుల్ తలాక్
5. ఆర్టికల్ 370 రద్దు–జమ్మూ కాశ్మీర్ విభజన
6. సిఎఎ, ఎన్ఆర్‌ఎ
7. 2023 నాటికి అయోధ్య రామమందిర నిర్మాణం
8. కాశీ వివాదం
9. హిజాబ్ రద్దు
10. బుల్డోజర్ రాజకీయాలు

నిలువెల్లా విద్వేషమే...

ప్రజల ఐక్యతకు భంగం కలిగించేలా విద్వేష వ్యాఖ్యలు చేయడం సంఘపరివార్ వ్యూహంలో ఒక భాగం. రాజకీయ నాయకుల నుండి సన్యాసులు, మఠాధిపతులు, ప్రవచనకర్తలు ఈ వ్యూహంలో భాగస్వాములు అవుతున్నారు. మతం, కులం, లింగం ఆధారంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, ప్రజల్లో మత భావనను సజీవంగా ఉంచడం వీరి వ్యూహం. విద్వేష వ్యాఖ్యలకు సంబంధించిన కేసులు కూడా ప్రతి ఏడూ పెరుగుతున్నాయి. నేషనల్ క్రైం బ్యూరో లెక్కల ప్రకారం 2015లో 378 విద్వేష వ్యాఖ్యలు కేసులు నమోదుకాగా, 2016లో 447, 2017లో 934, 2018లో 1,076, 2019లో 1,055, 2020లో 1,804 కేసులు రిజిస్టర్ అయ్యాయి. 2021లో దాదాపుగా 2వేలు కేసులు నమోదైనట్లు సమాచారం.

ప్రజలను చీల్చడమే వారి లక్ష్యం...

ఇచ్చిన హామీలను అమలు చేయడం, అభివృద్ధి పనులు చేయడం వంటివి అధికారంలో కొనసాగడానికి సాధారణంగా రాజకీయ పార్టీలు చేస్తాయి. కానీ, బిజెపి రూటే వేరు. అధికారంలో కొనసాగడానికి ప్రజలను చీల్చే వ్యూహాన్ని ఆ పార్టీ అమలు చేస్తోంది. అందుకే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోయినా, దేశాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతున్నా పట్టించుకోని విధంగా ప్రజల మెదళ్లలో విషాన్ని నింపుతోంది. ఇప్పటికే సిఎఎ, ఎన్ఆర్‌సి, హిజాబ్ వంటి అంశాలతో ప్రజలను చీల్చిన ఆ పార్టీ 2024 ఎన్నికలకు సైతం అదే వ్యూహంతో సిద్ధమౌతోంది. దీనిలో భాగంగానే అయోధ్యలో రామాలయాన్ని 2023లో పూర్తి చేస్తామని ప్రకటించింది. కాశీలో జ్ఞానవాపి మసీదు అంశాన్ని ముందుకు తీసుకువచ్చింది. అవసరమైతే మరో ఒకటి, రెండు దేవాలయాలను వివాదంలోకి లాగుతుంది. అప్రమత్తంగా ఉండాల్సింది.. ఆలోచించాల్సింది ప్రజలే!

కూల్చివేత వెనుక భారీ కుట్ర !

- కె గడ్డెన్న

1992 డిసెంబరు6న బాబ్రీ మసీదు కూల్చివేత యాదృచ్ఛికంగా జరిగిందేమీ కాదు. బిజెపి, సంఘ్‌పరివార్ ఒక పథకం ప్రకారమే దాన్నీ కూల్చేశాయి. కార్పొరేట్లకు ఒక వైపు ఊడిగం చేస్తూ, మరో వైపు హిందూత్వ ఎజెండాను ముందుకు తెచ్చి ప్రజల మధ్య చీలిక తెచ్చేందుకు మతతత్వ బిజెపి ప్రయత్నిస్తున్నది.

ఆ రోజు ఏం జరిగింది?

1992 డిసెంబరు6న అయోధ్యలో కరసేవ నిర్వహించడం వల్ల బాబ్రీ మసీదు కట్టడానికి ఎటువంటి ముప్పు ఉండబోదని సుప్రీం కోర్టుకు సమర్పించిన ప్రమాణ పత్రానికి భిన్నంగా బిజెపి, ఆరెస్సెస్‌లు మోసపూరితంగా వ్యవహరించాయి. అయోధ్యలో యథాతథ స్థితి (స్టేటస్‌కో)ను మార్చే ఎటువంటి యత్నాన్ని తన ప్రభుత్వం అనుమతించబోదని సుప్రీం కోర్టుకు, కేంద్ర ప్రభుత్వానికి యుపి ముఖ్యమంత్రి కల్యాణ్ సింగ్ పదే పదే హామీ ఇచ్చారు. వివాదాస్పద స్థలిలో ఎవరూ గుమికూడరాదని నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ కొన్ని రోజుల ముందు నుంచే కరసేవకులు అక్కడ పెద్ద సంఖ్యలో చేరుకోనారంభించారు. జూలై–ఆగస్టు నెలల్లో 13 రోజులపాటు ప్రతీ ఏటా ఝూలా యాత్ర లక్షలాదిమంది భక్తులతో జరుగుతుంది. సరిగ్గా ఆ సమయాన్ని సంఘపరివార్ ఎంచుకుంది. యుపిలో బిజెపి ప్రభుత్వ అండతోనే ఇదంతా జరిగింది. కరసేవకులు దాడి చేస్తుంటే కల్యాణ్ సింగ్ ప్రభుత్వం చోద్యం చూసిందే తప్ప, వారిని ఆపడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కేంద్రంలో పివి నరసింహారావు ప్రభుత్వం చేష్టలుడిగినట్లు వ్యవహరించడం వల్లే ఆరెస్సెస్ ఆధ్వర్యంలో మూకలు బాబ్రీ మసీదును పూర్తిగా నేలమట్టం చేయగలిగాయి. మసీదు కూల్చివేతకు సంబంధించి కరసేవకులకు కొన్ని నెలల ముందు నుంచే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.. రెగ్యులర్ డ్రిల్లుతో బాటు ఎత్తయిన కట్టడాలను ఎక్కడంలో,. నేలను తవ్వడం, తాడు పట్టుకుని పైకి ఎగబాకడం వంటి వాటిలో వారు తర్ఫీదు పొందినట్టు కోబ్రా పోస్ట్ నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో వెల్లడైంది. బాబ్రీ మసీదు కూల్చివేసిన తరువాత బిజెపి పాలిత రాష్ట్రాలు స్కూల్ పాఠ్యాంశాలను కాషాయీకరించే యత్నం చేశాయి. చివరికి గణితాన్ని కూడా వదల్లేదు. ఉదాహరణకు ఒక మసీదును కూల్చడానికి పది మందికి వారం రోజులు పడితే, వంద మంది ఆ పని పూర్తి చేయడానికి ఎన్ని రోజులు పడుతుంది? ఇటువంటి ప్రశ్నల ద్వారా విద్యార్థుల మనసుల్లో విద్వేషాన్ని కుమ్మరించే యత్నం చేసింది. అందుకే బిజెపిని ఆటవిక, అనాగరిక పార్టీ అని పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబాసు వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై అప్పటి ప్రధాని వాజ్‌పేయి గింజుకున్నారు. పశ్చిమ బెంగాల్‌లో పర్యటనకు వెళ్లిన సమయంలో జ్యోతిబసు కలసినప్పుడు 'మా పార్టీని ఎందుకలా తీవ్ర పదజాలంతో నిందించారు' అని అడిగారట. దీనికి జ్యోతిబసు చక్కని బదులిస్తూ, 'డిక్షనరీలో ఇంతకన్నా తీవ్రమైన పదాలేవైనా ఉన్నాయా అని వెతికాను. కానీ, దొరకలేదు' అని చెప్పారు. దీంతో వాజ్‌పేయి కంగుతిన్నారు.

మతోన్మాదం... దేశానికి ప్రమాదం

బాబ్రీ మసీదు విధ్వంసంలో బిజెపి, సంఘ్ పరివార్ శక్తులు రెచ్చిపోతున్నాయి. కేంద్రంలో అధికారంతో పాటు కీలక రాష్ట్రాల్లో పాగా వేసిన బిజెపి, తన పరివార్ అజెండాను అన్ని రంగాల్లోనూ అమలు చేస్తోంది. దీనికి రాజ్యాంగ వ్యవస్థలన్నింటినీ నీరుగారుస్తోంది. బాబ్రీ మసీదు విధ్వంసం జరిగి 30 ఏళ్ల అయిన సందర్భంగా రాష్ట్రంలో పలువురు ప్రముఖ సాహితీవేత్తలు, మాజీ ఉపకులపతులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు స్పందించారు. స్పందన వారి మాటల్లోనే....

మతం వ్యక్తిగతం.. మనం భారతీయులం..!

- **శాసనమండలి మాజీ ఛైర్మన్ ఎంఎ షరీఫ్, పశ్చిమ గోదావరి జిల్లా**



1992 డిసెంబర్ ఆరో తేదీన జరిగిన బాబ్రీమసీదు కూల్చివేత ఘటన అప్రజాస్వామికం. అది బాధాకరమైన ఘటన. ప్రపంచంలోనే ప్రజాస్వామ్య విలువలకు భారతదేశానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఏదైనా సమస్య వస్తే చర్చలు, న్యాయస్థానాల ద్వారా పరిష్కరించుకునే అవకాశాలున్నాయి. కానీ బాబ్రీమసీదు కూల్చివేతతో జనబలం, సంఖ్యాబలం ఉంటే ఏదైనా చేస్తారనే భావన ప్రజల్లో నెలకొంది. మతసామరస్యానికి ఇది అత్యంత విఘాతం కలిగించే అంశంగా మారింది. మసీదును కూల్చగలిగారు గానీ చివరికి మళ్లీ న్యాయస్థానానికి వెళ్లాల్సి వచ్చింది. ప్రజాస్వామ్య దేశంలో ఇష్టానుసారంగా వ్యవహరించడం కుదరదు. మనం చిన్నప్పటి నుంచి స్కూల్స్‌లో భారతదేశం మన మాతృభూమి, మనమంతా సహోదరులమంటూ చెబుతుంటాం. మతం వ్యక్తిగతం. ముందుగా మనం భారతీయులమని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. ప్రతి ఒక్కరూ దేశ గౌరవం, ప్రతిష్టను కాపాడుకునేందుకు పాటుపడాలి. మతాన్ని రాజకీయ కోణంలో చూడటం ఇబ్బందికరంగా మారుతోంది. దీంతో మతసామరస్యానికి తీవ్ర విఘాతం కలిగే పరిస్థితిని తీసుకొస్తున్నారు. హిందూ, ముస్లిం ప్రజానీకంలో బేధాలు లేవు. మతసామరస్యం, లౌకిక విధానం ఇప్పటికీ దేశ ప్రజల్లో ఉంది. మతంతో సంబంధం లేకుండా అందరిలోనూ కలివిడితనం ఉంది.. మనిషి బతకడానికి మతం కాదు..ఆర్థిక సామాజిక ప్రోత్సాహాలను ప్రభుత్వాలు అందించాలి. మతం అనేది ఆధ్యాత్మిక చింతన మాత్రమే. ఎవరికి నచ్చిన దేవుణ్ని వాళ్లు కొలుస్తారు. మానవత్వం కాపాడితే అదే మనల్ని కాపాడుతుంది.

సామ్రాజ్యవాదానికి మతోన్మాదం తోడు ప్రమాదకరం

- **ద్రవిడ యూనివర్శిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కెఎస్ చలం, విశాఖ**

మనదేశంలోని లౌకిక మూలాలు అశోకుని కాలం నుంచీ ఉన్నాయి. తన రాతి శాసనాల్లో అందరినీ సమానంగా చూడాలని ఆదేశాలూ ఉన్నాయి. మనుషులంతా ఒక్కటే అనే నినాదం పురాణకాలంలోనూ విస్తరించింది. 1991లో ఆర్థిక సామ్రాజ్యవాద విధానంతో పాలకులు అనుసరించిన సంస్కరణలు కొంత మేర దేశ లౌకిక మూలాలను దెబ్బతీశాయని చెప్పవచ్చు. ఓ పక్క ఈ ప్రమాదకర సంస్కరణలపై దేశ ప్రజల్లో ఆందోళన కొనసాగుతున్న క్రమంలో 1992 డిసెంబరు 6న బాబ్రీ మసీదు కూల్చివేత జరిగింది. ఈ దేశంలో లౌకిక వాదానికి పెద్ద ప్రమాదం దాపురించింది. ఇది యాధృచ్ఛికమా? లేదా కావాలని చేశారా? అనే అంశాన్ని పరికించి చూస్తే.. ఆ రోజు అనేది భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి. దేశంలోని హిందూత్వ శక్తులు ఈ రోజును ఎంచుకుని బాబ్రీ విధ్వంసానికి పాల్పడడం దేశంలోని ప్రజలంతా విస్మయానికి గురైన సంగతిని నేటికీ మరచిపోలేము. ఇది యాధృచ్ఛికంగా జరిగింది కాదన్నది రూఢి పరచుకోవచ్చు.ఇంతవరకూ ఈ విధ్వంసంపై చాలా విశ్లేషణలూ వెలువడ్డాయి. హిందూత్వ మూకలు పని గట్టుకుని బాబ్రీ మసీదును నాశనం చేసి తమ అజెండా అమలుకోసం నాటినుంచీ ప్రయత్నిస్తున్నారు. ఆనాటి నుంచీ ఈ దేశం హిందూత్వం వైపు పయనించేలా కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయి. ఈ తరహా దుర్మార్గ ఘటనలు మనదేశంలో ఎక్కడా సరిగ్గా లిఖించబడకపోవచ్చు. మానవ నాగరికతను మరింత వెనక్కి నెట్టే చర్యలపై మేథావి వర్గం నోరుమెదపాలి. ఆర్థిక సామ్రాజ్యవాదం ఒకవైపు, మతోన్మాదం మరోవైపు భారతదేశ మూలాలపై దాడులు చేస్తూ ప్రజలను, వ్యవస్థలను తీవ్ర అవస్థలకు గురిచేయడం అందరూ ఖండించాల్సిన విషయం. లౌకిక వాదులు ఈ అంశాలపై ఆలోచించాల్సిన విషయం ఎంతైనా ఉంది. భవిష్యత్‌లో ప్రమాదకర పోకడలు పెరగకుండా అభ్యుదయ శక్తులు కలసికట్టుగా పునరేకీకరణ కావాల్సిన అవసరం ఉంది.

మతతత్వంపై పోరుకు విశాల ఐక్యవేదికలు

- **కృష్ణా–గుంటూరు ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు**

హిందూ, ముస్లిం, క్రిస్టియన్, బౌద్ధం, జైనం, సిక్కు, పార్శి తదితరమతాల భిన్నత్వంతో సాంప్రదాయాలతో కొనసాగుతున్న పరిస్థితులు దేశంలో ఉన్నాయి. లౌకిక వాదం, లౌకిక విధానాల ద్వారానే భారత దేశ భిన్నత్వం రక్షించబడుతోంది. రాజ్యాంగ నిర్మాతలు రాజ్యాంగంలో మత స్వేచ్ఛకు, లౌకిక వాదానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మత సామరస్యం కొనసాగాలని ఆకాక్షించారు. కానీ ప్రస్తుతం మతతత్వ శక్తులు, ముఖ్యంగా సంఘ్ పరివార్, ప్రజలను మతపరంగా విభజించడం ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఆ ప్రయత్నాలను చైతన్యవంతంగా ఎదుర్కొని దేశ సమైక్యతను కాపాడాలి. మతతత్వంపై పోరాటం కేవలం మతానికి సంబంధించినదే కాదు, సాంస్కృతికంగా, సామాజికంగా, రాజకీయంగా పోరాటం చేయాలి. విశాలమైన శక్తులను కలుపుకోవాలి. పౌర సమాజంలోని ప్రజాసంఘాలు, సాంస్కృతిక సంఘాలు, మేథావులు, విద్యావేత్తలను కలుపుకొంటూ ప్రజా ఉద్యమాలు నిర్మించాలి. విశాల ఐక్యవేదికలు నిర్మించి ప్రజలల్లో చైతన్యం తెస్తూ మతతత్వ శక్తులను ఎదుర్కోవాలి.

ఆర్‌ఎస్‌ఎస్ రాజకీయ రూపంగా జనసంఘ్ పార్టీ ఏర్పాటు చేసినప్పటికీ విజయవంతం కాలేదు. 1970లో ఏర్పడిన బిజెపి 1984 తరువాత మతపరమైన అంశాలతో ఎదగడానికి ప్రయత్నాలు చేసింది. రాజీవ్ గాంధీ అనుసరించిన మెతక వైఖరి విధానాలతో రామశిలాపూజలు నిర్వహించడం, కరసేవకులను రప్పించడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టింది. గత మూడు దశాబ్దాలుగా కార్పొరేటీకరణ, మతతత్వ విధానాలు కలసి కొనసాగుతున్నాయి. బిజెపి ప్రాబల్యం పెరగడం, కాంగ్రెస్ క్రమంగా క్షీణిస్తున్న పరిస్థితుల్లో కార్పొరేట్ సంస్థలు, కార్పొరేట్ మీడియా, నరేంద్రమోడీ రూపంలో కొత్తనాయకుడ్ని ముందుకు తెచ్చాయి. 2014 ఎన్నికల్లో బిజెపి నరేంద్రమోడీ నాయకత్వం విజయం సాధించడానికి కారణం ఇదే. గత 8 ఏళ్లలో నరేంద్ర మోడీ కార్పొరేట్ , మతతత్వ విధానాలు అమలు చేస్తూ ప్రజలతో మత పరంగా చీలికలు తెస్తున్నారు. మైనార్టీలపై దళితులపై దాడులు, రామాలయనిర్మాణం, కాశ్మీర్ 370 రద్దు, సిఎఎ వంటి చట్టాలు తేవటం, విద్యారంగ కాషాయికరణ మొదలైనవన్నీ దీనిలో భాగమే. దీనితో పాటు ప్రభుత్వ రంగ సంస్థలను లాభాలతో నడుస్తున్న వాటిని ప్రైవేటీకరిస్తున్నారు.

అప్రమత్తత అవసరం

- **ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, కడప**

దేశంలో విద్వేష వాతావరణం పెచ్చరిల్లడం అవాంఛనీయం. బాబ్రీ మసీదు విధ్వంసం నుంచి జ్ఞానవాపి వివాదం, తాజాగా తంజావూరు కులాల గొడవల వరకు చోటుచేసుకున్న ఘటనలు అవాంఛనీయ పరిణామాలని గుర్తుపెట్టుకోవాలి. ఇవి సమాజంలో విచ్ఛిన్నకర, విద్వేష వాతావరణం పెచ్చరిల్లడానికి దారితీశాయని చెప్పవచ్చు. దేశంలో ఇటీవలి కాలంలో ఇటువంటి మత అసహన దోరణులు విస్తరించడం ఆందోళన కలిగిస్తున్నది. అభ్యుదయ మహాకవి గురజాడ అవార్డు ప్రకటన అనంతర పరిణామాలు విస్మయాన్ని కలిగించాయి. ఎటువంటి ఆశయ నిబద్ధత లేని వ్యక్తులకు అవార్డును కేటాయించడం, ఆ అవార్డును స్వీకరించడం వంటి పరిణామాలను సమాజం చవిచూసింది. మహాకవి గురజాడ ఆశయ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకుపోవాలి. మతాలన్నీ మాసి పోవును.. జ్ఞానమొక్కటే నిలిచి ఉండును అనే సూక్తి ఎప్పటికీ శాశ్వతంగా నిలిచిపోతుందని గుర్తుంచుకోవాలి. భారతదేశం కూడా భిన్న మతాలు, కులాల, భిన్నసంస్కృతులతో విలసిల్లిందని గ్రహించాలి. ఇటువంటి వైవిధ్యం కలిగిన జాతులు, కులాలు, సంస్కృతుల మధ్య సయోధ్యను చేకూర్చాలి. వాటిని విధ్వంసం చేయడం దుర్మార్గం. దేశంలో ఇటువంటి సంకీర్ణ సంస్కృతి నాశనమయ్యే పరిస్థితి ఉత్పన్నం కావడం అత్యంత ప్రమాదకరమని గుర్తించాలి. ఇటువంటి మత, కుల అసహన ధోరణుల పట్ల పౌర సమాజం అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది.

దేశానికి చీకటి రోజు

- **ఇమామ్, 'కదలిక' సంపాదకులు, అనంతపురం**

డిసెంబర్ 6వ తేదీన బాబ్రీ మసీదు కూల్చివేసి లౌకిక రాజ్యాంగంపై దాడి జరిగి దేశానికి చీకటి రోజుగా నిలిచింది. దేశమూలాలపై జరిగిన దాడిగా దీనిని భావిస్తున్నాం. భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక మతం మరొక మతంపై ఇలా దాడి చేయడం సహించరానిది. సెక్యులరిజాన్ని దెబ్బతీయడమే అవుతుంది. ప్రజాస్వామ్య మూలాలపై జరిగిన దాడి. మోడీ ప్రభుత్వం దేశంలో ప్రమాదకర ధోరణులు, ద్వంద విధానాలను అనుసరిస్తోంది. మైనార్టీల పట్ల దయాదాక్షిణ్యం లేకుండా వ్యవహరిస్తోంది. ప్రభుత్వంలో ఏకపక్ష పరిపాలన సాగుతోంది. దేశాన్ని అక్బర్ 100 సంవత్సరాలు పరిపాలించారు. ఔరంగజేబు పరిపాలననూ విన్నాం. వారు సర్వమతాలనూ గౌరవించారు. దేశంలో ముస్లిం, క్రిస్టియన్‌లు, హిందూవులు, సిక్కులు అన్నదమ్ములుగా జీవిస్తున్నారు. సంకుచిత ఆలోచనలతో ఉన్న పాలకులు చేసే రాజ్యాంగ వ్యతిరేక విధానాలను సమిష్టిగా తిప్పికొట్టాల్సిన అవసరం ఉంది.

బిజెపి వైఖరితోనే మత ఘర్షణలు

- **ఎపిసిసి నూతన అధ్యక్షులు గిడుగు రుద్రరాజు**

రాజ్యాంగంలో కీలకమైన లౌకికతత్వం ద్వారానే అభివృద్ధి, శాంతి, సౌభ్రాతృత్వం ఉంటాయి. కేంద్రంలో మోడీ ప్రభుత్వం సృష్టిస్తున్న మతోన్మాదంతో నిరంతరం ఘర్షణలు జరిగి అశాంతి పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతింటున్నాయి. దేశంలో అన్ని కులాలు, మతాలు కలిసి ఉండాలనేది కాంగ్రెస్ పార్టీ పుట్టుకతో వచ్చిన విధానం. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల మత ఘర్షణలు పెరుగుతున్నాయి. దీనివల్ల అంతిమంగా పేదలే దెబ్బతింటున్నారు. ప్రజల మధ్య చీలికలు తెస్తున్న బిజెపి, దానికి వంతపాడుతున్న రాష్ట్రంలోని కొన్ని పార్టీలు ఆ విధానాలను మానుకోవాలి. ఇటీవల కాలంలో దేశంలో ముస్లింలను వేరు చేసేందుకు వీలుగా ఎన్ఆర్‌సి, సిఎఎ తీసుకొచ్చారు. ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగిన వారు తాము భారతీయులమేనని నిరూపించుకోవాల్సి రావడం అన్యాయం. ఎన్నికలు వచ్చే ప్రతిసారీ దేశంపై ఉగ్రవాదులు దాడి జరుపుతున్నారనే పేరుతో యుద్ధవాతావరణం తీసుకొచ్చి ప్రజలను రెచ్చగొట్టే విధంగా బిజెపి వ్యవహరిస్తోంది. వైసిపి ప్రభుత్వం కూడా అటువంటి బిజెపి చర్యలను అడ్డుకోకుండా కాలయాపన చేస్తోంది. ఇక్కడ పరస్పరం విమర్శలు చేసుకుంటున్నట్లు కనిపించినా కేంద్రంలో బిజెపి ఏది చెబితే..వైసిపి నేతలు అదే చేస్తున్నారు. . పార్లమెంటులో కేంద్రం తెచ్చే ప్రతి బిల్లుకూ వైసిపి, టిడిపిలు అనుకూలంగా ఓటు వేశాయనే విషయాన్ని మర్చిపోకూడదు.

వివాదాస్పదంగా సుప్రీం తీర్పు

మొట్టమొదటిసారిగా విశ్వాసాల ప్రాతిపదిక

-కెఎస్‌వి ప్రసాద్

చట్టాల అమలు, రాజ్యాంగ రక్షణ, రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కుల పరిరక్షణ న్యాయస్థానాల విధి. అటువంటి బృహత్తర కర్తవ్య సాధనలో కోర్టులు విఫలమైతే? అయోధ్యలో వివాదాస్పద బాబ్రీ మసీదు– రామజన్మభూమి కేసులో దేశ సర్వోన్నోత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు న్యాయ వ్యవస్థ సమగ్రతకు, నిష్పక్షపాతానికి మాయని మచ్చే. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ పాలనలో 150 ఏళ్లు, తదుపరి స్వాతంత్ర్యం వచ్చాక 70 ఏళ్లు మసీదు–మందిరం వివాదం నడిచింది. ఇంత సంక్లిష్టమైన, దేశ రాజకీయాలను మార్చేసిన, మత విద్వేషాలకు కారణమైన కేసులో సుప్రీం కోర్టు తీర్పు శాస్త్రీయ ఆధారాలపై కాకుండా విశ్వాసాల ప్రాతిపదికన రావడం పెద్ద 'విశేషం'. 1992 డిసెంబర్ 6న అయోధ్యలో బ్రాబ్రీ మసీదును బిజెపి నేత అద్వానీ నేతృత్వంలో సాధు సంతులు, సంఘ్ పరివారం నేలమట్టం చేసింది. ఆ సమయంలో, అనంతరం దేశ వ్యాప్తంగా చెలరేగిన మత ఘర్షణల్లో వేలాది మంది బలయ్యారు. ఎంతో మంది నిరాశ్రు లయ్యారు. అంతటి ఘోర కలిపై పలు దర్యాప్తులు జరిగాయి. అయోధ్యలో మసీదు–మందిరం ఉన్నట్లు చెబుతున్న వివాదాస్పద 2.77 ఎకరాలు తమవేవని సున్నీ వక్ఫ్‌బోర్డు, నిర్మోహి అఖాడా, రామ్‌లల్లా విరాజిత్‌మాన్ అనే సంస్థలు కోర్టుకెళ్లాయి. 2010 సెప్టెంబర్ 30న అలహాబాద్ హైకోర్టు విచిత్రమైన తీర్పు చెప్పింది. వివాదాస్పద భూమి 2.77 ఎకరాలనూ మూడు సంస్థలూ మూడు సమాన భాగాలుగా పంచుకోవాలంది. ఆ తీర్పును సుప్రీంలో సవాల్ చేయగా చిట్ట చివరికి దేశ అత్యున్నత న్యాయస్థానం 2019 నవంబర్ 9న తుది తీర్పు చెప్పింది. నాటి చీఫ్ జస్టిస్ రంజన్ గొగొయ్ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో ఎస్ఎ బాబ్డే, డివై చంద్రచూడ్, అశోక్ భూషణ్, ఎస్ అబ్దుల్ నజీర్ ఉన్నారు. ఏకాభిప్రాయంతో తీర్పు చెప్పారు.

లౌకిక సిద్ధాంతానికి విఘాతం

వివాదాస్పద 2.77 ఎకరాలను రామజన్మభూమి నిర్మాణానికి 'సుప్రీం' కేటాయించింది. ఆ స్థలాన్ని కేంద్రం అధీనంలో ఉంచి ఒక ట్రస్టును ఏర్పాటు చేయమంది. ఐదు మాసాల్లో మందిరాన్ని నిర్మించాలంది. రామ్‌లల్లా–రాజజన్మభూమి న్యాస్‌కు భూమినంతా ఇచ్చేసింది. మరో హిందూ సంస్థ నిర్మోహి అఖాడాకు ట్రస్టులో ప్రాతినిధ్యం కల్పించాలంది. ఇంకో వైపు బాబ్రీ మసీదు పునర్నిర్మాణానికి అయోధ్యలోనే కేంద్రం లేదా రాష్ట్రం ప్రత్యామ్నాయంగా 5 ఎకరాలు కేటాయించాలని ఆదేశించింది.

నమ్మకమే ప్రాతిపదిక

కూల్చివేయబడిన మసీదు గోపురాల మధ్యనే రాముడు జన్మించాడని హిందువులు బ్రిటిష్ వారి కాలం నుంచి విశ్వసిస్తున్నారని కోర్టు విశ్వసించింది. మసీదు ప్రాంగణంలో రామ్ చబూత్రాకు అది పరిమితం కాదని నొక్కి చెప్పింది. నాటి బ్రిటిష్ ప్రభుత్వం కంచె వేసిన కారణంగా వారు చబూత్రాకు పరిమితమయ్యారని అభిప్రాయపడింది. మరో వైపు ఆ స్థలంపై తమకు యాజమాన్యపు హక్కు ఉందన్న వక్ఫ్ బోర్డు వాదన కూడా రాముడు పుట్టాడన్న నమ్మకానికి ప్రతిబింబం వంటిదేనని రెంటినీ ఒకటిగా చెప్పింది. బాబర్ కాలంలో మసీదును ఖాళీ స్థలంలో కట్టలేదనీ, దాని కింద దొరికిన అవశేషాలు ఇస్లామేతర కట్టడానికి సంబంధించినవనీ సుప్రీం కోర్టు తీర్పులో చెప్పింది. అయితే అవతలి పక్షం వాదిస్తున్నట్టు అది రామాలయం అనడానికి గాని, దాన్ని కూల్చి ఇది కట్టారని చెప్పడానికి గాని ఆధారం లేదని పురావస్తు నివేదికల అధ్యయనంతో నిర్ణయానికి వచ్చింది. అలాగే అక్కడ మసీదు లేదనీ ప్రార్థనలు జరగడమే లేదని చెప్పడం కూడా వాస్తవం కాదని పేర్కొంది. అదే ప్రాంగణంలో గతం నుంచి ఇరుమతాల ప్రార్థనలు జరుగుతుండగా 1949లో సీతారామ లక్ష్మణుల విగ్రహాలు తెచ్చి పెట్టడం, 1992లో కూల్చివేత వారి విశ్వాసాలకు విఘాతమని కూడా స్పష్టీకరించింది. ఎక్కడైనాగాని ఆస్తి తగాదాల్లో భూమిపై హక్కుదారును నిర్ధారించేది ఆధారాలు, సాక్ష్యాలపైన. ఈ స్థలం నాది అని ఎవరైనా అంటే మీ వద్ద ఉన్న పత్రాలు తెమ్మంటారు. కానీ సుప్రీం కోర్టు అందుకు భిన్నంగా విశ్వాసాలను ప్రాతిపదికగా చేసుకుంది. ఇంకో విషయం.. బాబ్రీ మసీదు కూల్చివేత తప్పేనని కోర్టు చెప్పింది. కూల్చివేతకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోమనీ పేర్కొంది. మరో వాదనా ఉంది. బాబ్రీ మసీదును కూల్చేశారు కాబట్టి అక్కడ మందిర నిర్మాణానికి అనుమతి లభించింది. అదే మసీదు అలానే ఉంటే మందిర నిర్మాణానికి అనుమతి ఇవ్వడం దుర్లభం. ఇటువంటి సందేహాలకు కోర్టు తీర్పు అవకాశం కల్పించడం విచారకరం.

ప్రార్థనా స్థలాల చట్టానికి తూట్లు

సుప్రీం తీర్పు వెలువడగానే అయోధ్యలో రామమందిర నిర్మాణాన్ని 2020 ఆగస్టు 5న ప్రధాని మోడీ అట్టహాసంగా ప్రారంభించారు. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు నాటికి మందిర నిర్మాణం పూర్తి చేసి రాజకీయ లబ్ధి పొందాలని బిజెపి, సంఘ్ పరివారం వడివడిగా అడుగులేస్తున్నాయి. అయోధ్యతో ఆగకుండా కాశీ, మధుర, హైదరాబాద్‌లో భాగ్యలక్ష్మి గుడి వంటి వివాదాలకు ఆజ్యం పోస్తోంది. అయోధ్య వివాదం తారాస్థాయికి చేరిన తరుణంలో 1991లో కేంద్రం ప్రభుత్వం.. 1947 ఆగస్టు 15కు (స్వాతంత్ర్యానికి) ముందు అయోధ్య మినహా దేశంలో అన్ని ప్రార్థనా స్థలాల యాజమాన్యాలపై యథాతథ స్థితి కొనసాగించే చట్టాన్ని తెచ్చింది. ఆ యాక్టుకు సవరణలు తెచ్చి మరిన్ని మత విద్వేష వివాదాలు సృష్టించాలని బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కుట్రలు పన్నుతున్నాయి. కోర్టులో ఈ విషయంపై పిటిషన్లు దాఖలవుతున్నాయి. ఈ పరిణామం ఆందోళనకరం. మన రాజ్యాంగ పునాది లౌకికతత్వానికి విఘాతం. దేశ సమైక్యత సమగ్రతకు ముప్పు. ప్రజలు జాగరూకత వహించాల్సిన సమయమిది.

అక్షరం

ప్రజాశక్తి
www.prajasakti.com
facebook/prajasakti, twitter/prajasakti

4 | విజయవాడ
సోమవారం 5 డిసెంబర్ 2022

"ఉత్తమ సాహిత్యానికి జన్మస్థానం సమాజ జీవితమైనట్లే .. దాని గమ్యస్థానం కూడా సమాజ జీవితమే." - రా.రా.

రెక్కల ఆకాశం

స్వేచ్ఛ- ఊహల విశ్వంలో రెక్కల ఆకాశం
స్వాతంత్ర్యం
ఊపిరి సముద్రంలో పక్షుల ప్రతిబింబం
పౌరుడా! నీటి ఊటవి నీవు
నీ నుంచే నదులూ.. సముద్రాలు..
సమస్త అధికార ఆవరణల దరిదాపుల్లో
పదవులూ.. హెూదాలూ..
ప్రాతినిధ్య పరిచే జలవి నీవు!

నీ ఆనంద రహస్యం స్వేచ్ఛ
నీ స్వేచ్ఛ కిటుకు ధైర్యం
నీలో పక్షితనం పంజరంలో ఉంటే
స్వేచ్ఛకు సంకెళ్లు పడ్డట్టే!
అన్ని నిర్బంధతలకు లొంగిపోయి
తలొగ్గడం స్వేచ్ఛ కాదు
ఊహను మించిన అవధి లేదు
మనసుకి రెక్కలివ్వు
స్వేచ్ఛను హరించే అన్ని హద్దుల్ని
దాటి ఎగరనివ్వు ...

స్వేచ్ఛ అచ్చంగా గాలి లాంటిదే!
ఊపిరాడని స్థితిలో చిక్కుకున్నప్పుడు
దాని విలువేమిటో గ్రహింపుకొస్తుంది
చేతికున్నవో కాళ్ళకున్నవో
కనిపించేవో కనిపించనివో
సంకెళ్లను తెంచుకోకుండా
దోపిడి సముద్రాలను ఈదలేవు
పీడన పంజరాలను దాటలేవు ...

చైతన్యపు నదుల్లో
నీరు ప్రసాదమైనపుడు
సాగరాల్ని సైతం పీల్చే
నిర్బంధాల మహా విపత్తు
ఎటు చూసినా ఎద్దడి.. ఎడారి..

వీరుడా! జర జాగ్రత్త
అధికారం
ప్రజల చేతిలో ప్రగతి చక్రం
నియంతల చేతిలో ఇనుప సుత్తి
ప్రజలే ప్రభువులని
సూక్తులు చెప్పే ప్రభువులకు
ప్రజలే బలిపశువులు.. బకరాలు..

అడ్డదారులకు అడ్డంగా మొలిచి
ప్రశ్నలయి వెలుగుతున్న దీపాల్ని
అదృశ్య ఖద్దరు గద్దింపులతో
పగలగొడుతుంటారు
వెలుతుటి నెత్తురు పలుచటి ధారగా
నదుల్లో కలుస్తుంది
వాటి పరివాహక ప్రాంతమంతా
పున్న చక్రీయంగా
సారవంతమవుతుంది -

తల విదిల్చి లేచిన తడి మట్టిలో
తారలు మొలిచిన నేలలో
మహా పదునుగా మెరుస్తూ
కొన్ని పాత ప్రశ్నలు
మరెన్నో కొత్త ప్రశ్నలు
ప్రశ్నల కుత్తుకల్ని కత్తిరిస్తే
వాటి నెత్తుటి చుక్కలు యింకిన నేలలో
రక్తపు గింజలన్నీ మళ్లీ
ప్రశ్నలయి మొలుస్తాయి -

నాగరిక జీవనంలో
నిగూఢ నియమం స్వేచ్ఛ
ఏ ప్రజాస్వామ్య దేశానికయినా
రెండో రాజ్యాంగం ప్రశ్న!

- కంచరాన భుజంగరావు
94415 89602

పాదం పుట్టిన నేల

ఇక్కడి గాలి
కేవలం ఊపిరి పీల్చడానికే కాదు
దేహంలోంచి
బీజాక్షరాల్ని పుట్టిస్తుంది

ఇక్కడి నీరు
కేవలం దాహం తీర్చుకోడానికే కాదు
అది లేత మొక్కల వంటి పదాల్ని కూడా సృష్టిస్తుంది

ఇక్కడి మట్టి
నడుస్తున్న పాదాల్లోంచి
పైపైకి తల దాకా అట్టే అల్లేస్తుంది
కన్ను తెరిచిన ప్రతి కొత్త వాక్యం
ఓ పూ పరిమళభరిత లతిక
ఇక్కడి ఉదయించబోయే సూరీడు
లోకాన్నే కాదు
లోపలి పద్యాల్ని తట్టి లేపుతాడు
ఇక్కడి ఆకాశం రాత్రి పూట
తన అందాల్ని సంపూర్ణంగా చూడగలిగే అవకాశాన్నిస్తుంది

ఇక్కడి పరిసరాలన్నీ
మళ్లీ
ఆరేళ్ల బాలుణ్ణి చేసి ఆడుకొంటాయి
ఇక్కడికి రావడమంటే
ముగ్గురు తల్లుల వద్దకు ముద్దుగా చేరుకోవడం ...
ఒకరు మాత
మరొకరు మాగాణి మాత
ఇంకొకరు - ఇంటిముందు
చలువ కొమ్మల చల్లని మాత

- రవి నన్నపనేని
91821 81390



డిసెంబర్ 6 తర్వాత...

లే!
బట్టలు మార్చుకో
ఇంట్లోనుండి బయటికి రా
అయిందేదో అయింది...
రాత్రి గడిస్తే పగలు
ఈ రోజు దాటితే రేపు
అయిందేదో అయింది...

ఊపిరి
లోపల కొట్టుకున్నంత కాలం
ఆకలి
కడుపుల్ని దహిస్తున్నంత వరకు
దప్పికతో
గొంతుకలెండి పోతున్నంత దాకా
చరిత్ర అంటే ఇదే
నాగలి భుజాన పెట్టు
పొలం వైపు కదులు
అయిందేదో అయింది...
వచ్చిపోయే బాటల్లో
ఆ నెత్తురు కళ్ళాపులు చల్లి
మృగాలు అలిసిపోయాయి
కట్టె పేళ్ళలాగా
మళ్ళీ పొయ్యిల్లో జ్వలించు
అయిందేదో అయింది...

ఎందరో చనిపోయారు
ఎందుకు
సర్వం కోల్పోయారు
ఎందుకు
అయిందేదో అయింది ఎందుకు
జీవన స్వప్నాల్లో మాయం
ప్రశ్నలు రేపే కల్లోలం
మందిరాల్లో
దేవుడిని కీర్తిస్తూ భజనలు
మసీదుల్లో
ఆహ్వానిస్తూ ఆజాలు
అసలు మనిషెక్కడ
మనిషి కోసం
మరో విరహగీతం
అయిందేదో అయింది...

హిందీ మూలం : నీదా ఫాజ్ లీ
తెలుగు అనువాదం : గడియారం శ్రీవత్స

'కంజిర' పొయిట్రీ బులెటిన్ ఆరవ సంచికని, 1992 డిసెంబర్ ఆరున బాబ్రీ మసీదు కూల్చివేత సంఘటన తర్వాత వచ్చిన కవితలతో ప్రచురించాము. దీనిని 1993 ఆగస్టులో వెలువరించాము. ఇందులో అప్పటికే పత్రికల్లో వచ్చినవి, అచ్చు కానివీ కలిపి మొత్తం 31 కవితలు వేశాము. 28 మంది తెలుగు కవులవి, నీదా ఫాజ్ లీది ఒకటి, సుదీప్ బెనర్జీవి రెండు కవితల అనువాదాలు కూడా చేర్చాము. ఈ సంచికే అన్నింటిలోకీ ఎక్కువ పుటలతో వచ్చింది. ఇవీ వెనుక అట్ట మీద కె.శ్రీనివాస్ గారి వాక్యాలు :

వాస్తవాస్పదం!
రాముడు అక్కడే పుట్టాడు - ఒక నమ్మకం
బాబరు గుడి కూల్చి మసీదు కట్టాడు
- ఒక వివాదం
కరసేవకులు మసీదు ధ్వంసించారు
- ఒక నిజం.

- నామాడి శ్రీధర్

అబద్ధాల పుట్ట

ఒకటి రెండు అబద్ధాలు చెప్పు
పీచు మిఠాయిల్లా బాగుంటాయి
గొర్రెలా ఎవడైనా తలూపుతాడు
మరీ అబద్ధాల కొండను నిర్మిస్తే
నవ్వుతారు
రాజ్యాంగం నీ ఇంటి గుమ్మంలో వేలాడే
దిష్టిబొమ్మ కాదు

రక్షక దళాలనూ న్యాయస్థానాలనూ
నీ ఇలాకాలో గుంజకు కట్టేసుకుని
తూతూ అబద్ధాలను జపిస్తే మాత్రం
తప్పు ఒప్పైపోదు

నిజం నిజమే అబద్ధం అబద్ధమే
నువ్వు పారించిన రక్తపుటేరులు
నువ్వు చేసిన గాయపు మరకలు
దేశం మరిచిపోలేదు

ఛిద్రమైన శరీరాల చుట్టూ కమ్ముకున్న
పచ్చినెత్తుటి వాసన
ఇంకా చెరిగిపోలేదు

చెదిరిన అనాథ గర్భాల కల
తెగిన పేగులతో హాహాకారాలు పెట్టడమే
ఇప్పటి కొత్తదు్ఃఖం

గాయం రసి కారుతూనే వుండటం
వాస్తవ దుర్ఘటన

నటించడంలో నీకు పోటీ ఎవరూ
లేరులే
నటించి నటించి నటించి
నీ అసలు రంగుని నువ్వే బయటపెట్టుకుని
నీ ముగింపు వాక్యాన్ని
నువ్వే రాసుకుంటావు

నీ అబద్ధాల పుట్టని పగలగొట్టడమే
ఇప్పుడు సరికొత్త ప్రారంభం!

- చంపావతి
96764 93680

రాజీ పడని విమర్శకుడు .. శిల్పమెరిగిన కథకుడు

సందర్భం

శ్రీశ్రీ అనే పేరుతో ప్రసిద్ధుడైన రచయిత శ్రీరంగం శ్రీనివాసరావు. అలాగే 'రా.రా' అనేక రెండక్షరాల పేరుతో ప్రసిద్ధమైన రచయిత రాచమల్లు రామచంద్రారెడ్డి. ఈ ఇద్దరి మధ్య ఈ సామ్యంగా ఉండడం ఒక వాస్తవం కాగా, శ్రీశ్రీ రారానూ క్రూరుడైన విమర్శకుడని నిర్వచించడం మరో వాస్తవం. ఈ ఇద్దరూ మార్క్సిస్టు సాహిత్యం తానులో పోగులే! రారా మార్క్సిస్టు మేధావి, అభ్యుదయ రచయిత. తెలుగు అభ్యుదయ రచయితల్లో రారా రెండోతరం రచయిత. కుందుర్తి, ఆరుద్ర, అవంత్స, గజ్జెల మల్లారెడ్డి వంటి వారి తరానికి చెందిన రచయిత. రారా ప్రధానంగా సాహిత్య విమర్శకుడు, ఆ తర్వాత అనువాదకుడు. అనువాద తత్వవేత్త, కథకుడు, బాల సాహిత్య రచయిత, పాత్రికేయుడు.

1922 సెప్టెంబర్ 28న కడప జిల్లా సింహాద్రిపురం మండలం పైడిపాళెంలో ఒక వ్యవసాయ కుటుంబంలో ఆయన జన్మించారు. లక్ష్మమ్మ, బయపరెడ్డి వారి అమ్మానాన్నలు. 1931-37 మధ్య పులివెందులలో పాఠశాల విద్యా, 1937-39 మధ్య అనంతపురంలో ఇంటర్ చదివారు. ఆ తర్వాత చెన్నైలోని ఇంజనీరింగ్ కళాశాలలో చేరి, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని, కళాశాల నుంచి బహిష్కరణకు గురయ్యారు. క్షమాపణ చెప్పి ఉంటే చదువు కొనసాగేది. రాజీపడలేదు గనుక చంద్ర పుల్లారెడ్డితో పాటు రారా కూడా చదువుకు స్వస్తి చెప్పవలసి వచ్చింది. రారా సవ్యసాచి (1959 -63), సంవేదన (1968-69) వంటి అనే సాహిత్య పత్రికలకు సంపాదకత్వం వహించారు. ప్రజా సాహిత్య వికాసానికి దోహదం చేశారు. విశాలాంధ్ర దినపత్రికలో ఆరు నెలలు (1964 జనవరి - జూన్) ఉప సంపాదకులుగా పని చేశారు. ఈనాడులో రెండేళ్ళు (1977 ఏప్రిల్-1979 మార్చి) పనిచేశారు. మాస్కోలో ఆరేళ్ల ప్రగతి ప్రచురణాలయంలో (1969-75) అనువాదకుడిగా పనిచేశారు. 1959-85 మధ్య దాదాపు మూడు దశాబ్దాలు ఆయన రచనా జీవితం గడిచింది. 1957 - 59 మధ్య ఆయన కొన్ని కథలు రాశారు. అవి 1960లో అలసిన గుండెలు పేరుతో వచ్చాయి. 1959 - 85 మధ్య విభిన్న పత్రికల్లో ఆయన రాసిన సాహిత్య వ్యాసాలు 'సారస్వత వివేచన' (1976), 'వ్యక్తి స్వాతంత్ర్యం సామాజిక శ్రేయస్సు' అనే గ్రంథాలుగా వచ్చాయి. స్వయంగా అనువాద అనుభవం ఉండటం వల్ల, అనువాదం గురించి నిర్దిష్టమైన అభిప్రాయాలు ఉండటం వల్ల ... రారా అనేక రకాల తెలుగు అనువాదకుల రాతలను అధ్యయనం చేసి 'అనువాద సమస్యలు' అనే పేరుతో ప్రచురించారు. ఈ గ్రంథానికి కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం వచ్చింది. ఇంకా కొన్ని సాహిత్య లేఖలు, బాలల రచనలు చేశారు.

1829 నుంచి క్రమంగా వికసిస్తూ వస్తున్న ఆధునిక తెలుగు సాహిత్య విమర్శలకు కట్టమంచి 'కవిత్వతత్వ విచారం'తో ఒక పరిణామరూపం ఇచ్చినట్లే.. 1930లలో మొదలై క్రమ వికాసం పొందుతున్న మార్క్సిస్టు సాహిత్య విమర్శకు రారా తన వ్యాసాలతో పరిణతరూపం కల్పించారు. రారా కన్నా ముందు రాచకొండ నరసింహారెడ్డి, శ్రీశ్రీ, కొ.కు, మద్దుకూరి వంటి అనేకులు మార్క్సిస్టు సాహిత్య విమర్శకు వేసిన పునాదిని రారా పటిష్ఠం చేసి పరిపుష్టం చేశారు. మార్క్సిస్టు విమర్శకులు ఎక్కువగా సాహిత్యంలో వస్తువునే అన్వేషిస్తున్న సమయంలో రారా వస్తు పరామర్శతో పాటు సాహిత్య రూపాన్ని కూడా గౌరవిస్తూ చర్చించారు. సాహిత్య శిల్పం గురించి గట్టి ఆలోచనలు చేశారు. సాహిత్యానికి సంబంధించి రారా అందించిన సూత్రాలు చాలా విలువైనవి. అభ్యుదయ రచయితలకు వర్గదృక్పథం, మార్క్సిస్టుతత్వ దృక్పథం తప్పకుండా ఉండాలని ఆయనన్నారు. అభ్యుదయ కవిత్వం ఆనందం కన్నా ఉత్తేజం ఇవ్వాలన్నారు. జీవితంలో లాగే సాహిత్యంలోనూ రాజకీయాలు ఉంటాయని, అయితే రాజకీయాలే సాహిత్యం కాదని గట్టిగా చెప్పారు. ఏ రకం రచయితలకైనా నిబద్ధత అనివార్యంగా ఉంటుందని కూడా రారా చెప్పారు. సాహిత్యానికి ప్రచార గుణం ఉన్నా కేవలం ప్రచారమే సాహిత్యం కాదన్నారు రారా. రచనలో వస్తువు, శిల్పంతో పాటు కళ కూడా ప్రధానంగా ఉంటుందని రారా అభిప్రాయపడ్డారు. వస్తు శిల్పాలు రెండూ సమన్వయం పొందాలని ఆయన పేర్కొన్నారు. "సాహిత్యంలో వస్తువు, శిల్పం అని రెండు అంకాలున్నాయి. ఒక రచనలో వస్తువు యెంత అమూల్యమైనదైనా, శిల్పం లేకుంటే దాన్ని సాహిత్యం అనం. అట్లే ఒక రచనలో శిల్పం యెంత అమోఘంగా వున్నా వస్తువు హీనమైనదో, నిరాదరణీయమైనదో అయితే దాన్ని కూడా సాహిత్యం అనం. పరిపుష్టమైన శిల్పమూ, విలువ గల వస్తువు యీ రెండూ వున్నప్పుడే ఒక రచన ఉత్తమ సాహిత్యమౌతుంది" అని మన ఆయన ఒక గొప్ప మార్క్సిస్టు సాహిత్య సూత్రం చెప్పారు. వస్తు శిల్పాలు కళగా పరిణతి చెందినప్పుడే రచన పాఠకుని హృదయాన్ని తాకుతుందని ఆయన సిద్ధాంతం చేశారు.

తెలుగు రచయితలను పరామర్శిస్తూ, రారా ... నిర్మొహమాటంగా మాట్లాడారు. ఒక రచయితను ఎంతవరకు ఆమోదించాలో, ఎంతవరకు తిరస్కరించాలో రారా చేసి చూపించారు. ఎంతో నిగ్రహంగా మాట్లాడే రారా రచయితల్లోని అపసవ్య ధోరణులను ఎత్తి చూపేటప్పుడు కొంత కటువుగా మాట్లాడారు. ఒక రచయితకు గానీ, ఒక రచన గానీ తూకం వేసినట్లు, శాస్త్రీయంగా అంచనా కట్టడమెలాగో రుజువు చేశారు. 'మహానుభావుడు చలం' అనే వ్యాసంలో చలం గురించి గొప్ప గౌరవాన్ని ప్రకటించారు. 'చలమే లేకపోతే' అంటూ వరుసగా పరివాక్యాలు రాసి... చలం వల్ల తెలుగు సాహిత్యానికి ఒనగూర్చిన మేలును కీర్తించారు. ఇదే సమయంలో 'పురూరవ' నాటకంలోని శిల్పం నచ్చక సిద్ధాంతపరంగా పురూరవ గొప్పది కావొచ్చుగానీ, సాహిత్య పరంగా అది 'నికృష్టమైన రచన అని అభిప్రాయపడ్డారు. ఆర్ఎస్ సుదర్శనం గారిని గొప్ప మేధావిగా గుర్తిస్తూనే, అతనిది 'మేర మీరిన మేధ' అని నిర్వచించారు. 'అన్నీ మన వేదాల్లో ఉన్నాయని అనేవాళ్ళు మనదేశంలో యింకా వున్నారని తెలుసు గానీ, సుదర్శనం గారి వంటి మేధావి వాళ్ళ గురుపీఠానికి విశ్వనాథ సత్యనారాయణతో పోటీ పడడం ఈ దేశ దౌర్భాగ్యం' అనడానికి రారా వెనుకాడలేదు. రారా దిగంబర కవిత్వాన్ని, విప్లవ సాహిత్యాన్ని ఆమోదించలేదు. దిగంబర కవుల మీద ఘాటైన విమర్శ పెట్టారు. 'సమాజం కుళ్ళిపోయిన మాట నిజమే కానీ, సమాజం పతనమైన మాట వాస్తవమే కానీ, యెంత పతనమైనా యీ దిగంబరుల పైత్యాన్ని కవిత్వంగా అంగీకరించేంతగా పతనమయిందా?' అని ప్రశ్నించారు. అంతేకాదు, దిగంబర కవులను లిటరరీ లంపెన్ ప్రోలిటేరియట్ అనటానికి సంకోచించలేదు. నచ్చని దానిని అంత కఠినంగా వ్యాఖ్యానించిన రారా, నచ్చినదానిని 'యీ యుగానికి పథనిర్దేశకులు ఈ యిద్దరూనూ' (శ్రీశ్రీ, కొ.కు) అన్నారు. కెవి రమణారెడ్డి 'మహోదయం' గ్రంథం గురజాడకు సంబంధించిన విజ్ఞాన సర్వస్వం' అని నిర్వచిస్తూనే- 'ఆయన శైలీ ఒక విధంగా ఆయన కృషికి అన్యాయం చేస్తుంది' అన్నారు. గురజాడ తన కాలం నాటి మిగతా రచయితల కన్నా చాలా ముందు చూపున్న రచయిత అని గుర్తిస్తునే, గిరీశం పాత్రను సృష్టించడం మాత్రం, గురజాడ మనస్తత్వంలోని విపరీత ధోరణి' అన్నారు.

మహీధర రామమోహనరావు గారి కొల్లాయి గట్టితేనేమి? నవలను గొప్ప చారిత్రక నవలగా నిర్వచిస్తూ విశ్లేషించారు. వాచక విమర్శను ఎంత లోతుగా చేయవచ్చునో రుజువు చేశారు. చారిత్రక నవలను నాలుగు ప్రమాణాలను పేర్కొని, అన్వయించిన తీరు అమోఘం. చారిత్రకత, దేశ కాల నిర్దిష్టత, పాత్రల మధ్య సంఘర్షణ, చరిత్ర పాఠకుడిలో అది తన చరిత్రేనని అనుభూతం కావడం వంటి కొత్త లక్షణాలను చెప్పి, నవలను పరామర్శించారు ఈ వ్యాసం నవలను సమాజంలోకి తీసుకొచ్చింది. తిలక్‌ను వస్తుత: భావకవి అని రారా నిర్వచించారు. అభ్యుదయ సాహిత్యంలో స్తబ్దత ఏర్పడిందనుకునే సమయంలో రారా అభ్యుదయ సాహిత్యాన్ని సరికొత్తగా వ్యాఖ్యానించారు. 'విరసం పుట్టుకే అనారోగ్యకర వాతావరణంలో జరిగింది అని రారా ఆ సాహిత్యోద్యమాన్ని వ్యతిరేకించాడు. నార్ల వెంకటేశ్వరావు కథానికకు చెప్పిన లక్షణాలను రారా సవరించారు. రారా సాహిత్య విమర్శతో కాలం చెల్లిన భావాలను తిరస్కరించడం, ఆధునిక భావాలను సవరించడం, శాస్త్రీయమైన భావాలను ప్రతిపాదించడం అనే మూడు లక్షణాలు కనిపిస్తాయి.

రారా గొప్ప కథాశిల్ప విజ్ఞాని. చాలామంది కథకులకు ముందు మాటలు రాశారు. కథలు రాశారు. కథలు ఎలా రాయాలో నేర్పించటానికన్నట్టు ఆయన కథలు రాశారు. 1950 తర్వాత తెలుగు కథల్లో వదులుతనం ప్రవేశించి వస్తుబలం, శిల్పశక్తి బలహీనపడుతున్న సమయంలో రారా కథలు రాశారు. పాఠకుల సంస్కారంలో మార్పు తేవడమే కథా ప్రయోజనమని రారా అభిప్రాయం. ఈ దృష్టితోనే ఆయన కథలు రాశారు. అభ్యుదయ రచయితగా రారా ... ఆర్థిక పరిస్థితులు మానవ జీవితం మీద కలిగించే ప్రభావాన్ని చాలా కథల్లో చిత్రించారు. మన ఆర్థిక వ్యవస్థ మానవులకు అనుకూలమైంది కాదు. అది మానవతా శత్రువు, మానవతా ద్వేషి.' అని తన దేశంలోని దేవతా కన్యలు అనే కథలో సిద్ధాంతం చేశారు. అలసిన గుండెలు కథలో ఒక మధ్య తరగతి తల్లి, చిన్నప్పుడు చనిపోయిన ఇద్దరు పిల్లల్ని తలచుకుని, 'వాళ్ళు బతికుంటే ఎంతకష్టంగా ఉండేది' అనుకుంటుంది. ఆర్థికంగా అలసిపోయిన తల్లి మనస్తత్వానికి ఈ కథ అక్షరచిత్రం. డబ్బు ముందు అన్ని నైతిక విలువలూ ఎలా మసకబారిపోతాయో రారా 'నీతిగానుగ' కథలో ఆవిష్కరించారు. ఎవరినో ప్రేమించిన అమ్మాయి తనకు వద్దంటూ మొరాయించిన పెళ్ళి కొడుకు, రెండు వేలు అధికంగా కట్నం ఇస్తామంటే, ఆమెను పెళ్ళాడడానికి తయారవుతాడు ఈ కథలో. 'ఏదో ఒకటి అమ్ముకోకుండా బతికే పద్ధతి మనదేశంలో ఇంకా ఎవరూ కనిపెట్టలేదు' అన్న సూత్రంతో రారా 'ఆత్మహత్య' కథ రాశారు. సమాజంలోని మనుషులు, దేహాలనో, ఆత్మలనో, దేనినో ఒకదానిని అమ్ముకునే బతుకుతున్నారని ఈ కథ ధ్వనిస్తుంది. కుహనా సంస్కర్తల స్వభావం ఎలా ఉంటుందో 'ఓడిపోయిన సంస్కారం' కథలో వితంతువును పెళ్ళాడిన మగవాడి పాత్ర ద్వారా ప్రదర్శించారు. రారా 'అనువాద సమస్యలు' లోతైన పరిశోధన, విలువలు గల గ్రంథం. అనువాదంలో తెలుగువాళ్ళు చేస్తున్న తప్పులను నిర్దాక్షిణ్యంగా ఎత్తి చూపారు రారా ఈ గ్రంథంలో. 'టైం' అనే మాటను తెలుగులో ఎన్ని రకాలుగా ఉపయోగిస్తాయో ఒక వ్యాసంలో ఆసక్తికరంగా చర్చించారు. అనువాద సమస్యల్ని చర్చించే క్రమంలో అనువాద సూత్రాలను కూడా రూపొందించారు. అనువాదం మూలరచనలోని భావాన్ని సంపూర్ణంగా వ్యక్తం చేయాలి. శైలి, రచనావిధానం మూల రచనలో ఉన్నట్లే అనువాదంలోనూ ఉండాలి. మూలరచన పాఠకునితో ఎంత హాయిగా చదివిస్తుందో, అనువాదం కూడా అంత హాయిగా చదివించాలి. ఇలాంటివి ఆయన రూపొందిన సూత్రాలు. అనువాదకులు కొత్త పదాలను సృష్టించడం అవసరమంటారు. ఒక భాషా గ్రంథం నచ్చడం వల్లనే ఎవరైనా అనువాదానికి పూనుకుంటూరంటారు రారా. మంచి అనువాదమంటే రారా ఇలా చెప్పారు : 'మూలభాష మాతృభాషగా గలవానికి మూల రచనలోని సారాంశం యెంత స్పష్టంగా అర్థమై, యెంత గాఢమైన అనుభూతిని కలిగిస్తుందో, లక్ష్య భాష మాతృభాషగా గల వానికి అనువాదంలోని సారాంశం అంత స్పష్టంగాను అర్థమై అంతగాఢమైన అనుభూతిని కలిగిస్తే, అది మంచి అనువాదం" రష్యన్ సాహిత్య అనువాదకుడుగా, ఆ భాషానువాదంలో సమస్యలను రారా బాగా వివరించారు.

తెలుగు సాహిత్యంలో కదలిక మందగించింది. తెలుగు సాహిత్యంలో వ్యాపార ధోరణి ప్రకాశించింది అనుకుంటున్న సమయంలో అభ్యుదయ చింతనాపరుడిగా తెలుగు సాహిత్య పురుజ్జీవనానికి బిగించిన రచయిత, విమర్శకుడు రారా. సాహిత్య విమర్శ ఎలా ఉండాలి? విమర్శ భాష ఎలా ఉండాలి? సాహిత్య విమర్శకులు ఎలా ఉండాలి? సాహిత్యతత్వం ఏమిటి? సాహిత్య ప్రయోజనం ఏమిటి? రచయితల కుండవలసిన లక్షణాలు, బాధ్యతలు ఏవి? సాహిత్యంలో ఆమోద, అంశాలెలా ఉంటాయి? మొదలైన ప్రశ్నలకు రారాను చదవి సమాధానాలు తెలుసుకో వచ్చు. సాహిత్య విమర్శ ద్వారా సాహిత్య రచనలో జరిగే లోపాలను ఎలా సవరించవచ్చో రారా నేర్పారు. ఆయన ఒక గొప్ప ఉపాధ్యాయుడు.

(ఇది రా.రా. శత జయంతి సంవత్సరం)

- రాచపాళెం చంద్రశేఖరరెడ్డి

బాలల వైజ్ఞానిక నాటికోత్సవం

విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ అండ్ టెక్నాలజికల్ మ్యూజియం (నేషనల్ కౌన్సిల్ ఫర్ సైన్స్ మ్యూజియమ్స్, సాంస్కృతిక శాఖ) భారత ప్రభుత్వం వారు ప్రతి సంవత్సరం దక్షిణ భారత ప్రాంతీయ స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్‌ను ఏటా డిసెంబర్‌లో నిర్వహిస్తారు. ఐదు దక్షిణాది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలైన మహే, పుదుచ్చేరి నుంచి దశలవారీ పోటీల నుంచి ఎంపికైన నాటికలను ఇక్కడ ప్రదర్శిస్తారు. ఆ విధంగా 12 నాటికలు ఎంపిక పూర్తి చేసి జోన్‌స్థాయిలో, దేశంలోని ఆరు జోన్లకు కలిపి జనవరిలో జాతీయస్థాయిలో పోటీ నిర్వహిస్తారు. ఈ సంవత్సరం జాతీయ సైన్స్ డ్రామా ఫెస్టివల్ 2023 జనవరి 4, 5 తేదీల్లో బెంగళూరులోనే జరగనుంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం మానవాళి ప్రయోజనాల కోసమే అన్న ఇతివృత్తంతో ఈ పోటీలను ఒక ఉత్సవంగా నిర్వహిస్తారు.

ఎస్సీఈఆర్టీ సహాయంతో వివిధ రాష్ట్రాల్లో తొలుత దశలవారీ పోటీలు నిర్వహిస్తారు. హిందీ, ఇంగ్లీష్, ప్రాంతీయ భాషల్లో ఈ ప్రదర్శనలు ఇవ్వవచ్చు. ఈసారి దక్షిణాది ఫెస్ట్‌కి ఆంధ్రప్రదేశ్, తమిళనాడుల నుంచి ఎంపిక పోటీలు నిర్వహించలేదు. తెలంగాణ, కర్ణాటక, కేరళ, మాహే, పుదుచ్చేరిల నుంచి ఎనిమిది నాటికలు పోటీపడ్డాయి. ఈ ఫెస్టివల్ డిసెంబర్ 1న ఉదయం బెంగళూరు విశ్వేశ్వరయ్య మ్యూజియం ఆడిటోరియంలో ప్రారంభమైంది. రంగస్థలం నట దర్శకులు డాక్టర్ బివి రాజారాం ముఖ్య అతిథిగా



విచ్చేయగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యాస్ట్రోఫిజిక్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ అన్నపూర్ణి సుబ్రహ్మణియన్ సభకు అధ్యక్షత వహించారు. ముగింపు సభ రెండో తేదీ. జరిగింది. ఈ సైన్స్ డ్రామా ఉత్సవం- పోటీలు విద్యార్థులు, ఉపాధ్యాయులు, సైన్స్ ప్రచారకులు తమ ప్రయోగాలు రంగస్థల లబ్ధి పొందేందుకు నిర్వహిస్తారు. సైన్స్ అండ్ సొసైటీ ఈ సంవత్సరం ప్రధాన థీమ్ కాగా, వాక్సిన్స్ కథ, పాండెమిక్స్ అండ్ సోషల్ సైంటిఫిక్ అంశాలు, జీవన ప్రమాణాలను పెంచడంలో శాస్త్ర సాంకేతిక కొత్తదారులు, బేసిక్ సైన్సెస్, నిరంతరాభివృద్ధి- సబ్ థీమ్స్. ఈ నాలుగింటిపై బెంగళూరు విశ్వేశ్వరయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ మ్యూజియంలో వారి సారధ్యంలోనే రానున్న కొత్త సంవత్సరంలో జాతీయ స్థాయి పోటీలు జరగనున్నాయి.

- మల్లేశ్వరరావు ఆకుల
79818 72655

రావి రంగారావు సాహిత్య స్వర్ణోత్సవ సంచిక ఆవిష్కరణ

గుంటూరు, బ్రాడీపేట, తాలూకా ఆఫీసు ప్రాంగణంలోని పెన్షనర్ల సంఘ భవనంలో డిసెంబర్ 11 ఆదివారం ఉదయం 10 గంటలకు బులుసు కామేశ్వరరావు సంపాదకత్వంలో ప్రచురించిన 'డా. రావి రంగారావు సాహిత్య స్వర్ణోత్సవ సంచిక' ఆవిష్కరణ సభ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రెండు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ సాహితీవేత్తలు పాల్గొంటారు.

- పింగళి భాగ్య లక్ష్మి, కన్వీనరు,
అమరావతి సాహితీమిత్రులు

తెలుగు భారతి కథల పోటీ

తెలుగు భారతి సంస్థ నిర్వహిస్తున్న కథావిరించి కథల పోటీ నిర్వహిస్తోంది. కథల్లో కొత్తదనంతో పాటు కథా కథనమూ, చదివించే గుణమూ వుండాలి. కథాంశం, కథ నిడివి విషయంలో ఎలాంటి పరిమితులూ లేవు. అయితే ఏ వర్గాన్ని కించపరిచే కథలు స్వీకరించబడవు. బహుమతుల వివరాలు : ప్రథమ బహుమతి : లక్ష రూపాయలు, ద్వితీయ బహుమతి : రూ.50 వేలు, తృతీయ బహుమతి : రూ.30 వేలు. పాల్గొనే వారు కథలను ఈ కింది ఈమెయిల్ కు 05 -01-2023వ తేదీ లోపు పంపాలి. email : telugubharathi2021@gmail.com

మద్దూరి నగేష్ బాబు స్మారక కవితా పురస్కారం

ధిక్కార కవి మద్దూరి నగేష్ బాబు జనవరి 10న వర్ధంతి సందర్భంగా ప్రతి సంవత్సరం కవిత్వానికి పురస్కారాలు ఇవ్వదలిచాము. ప్రధాన పురస్కారానికి రూ.5 వేలు, మరో మూడు ప్రోత్సాహక పురస్కారాలకు వేయి చొప్పున నగదు బహుమతి, జ్ఞాపిక, సత్కారం వుంటాయి. కవులు 2020 - 22 మధ్య ప్రచురించిన తమ కవితా సంపుటాలను 4 కాపీలు డిసెంబర్ 20 లోగా ఈ కింది చిరునామాకు పంపాలి. జనవరి 10న విజయవాడలో పురస్కార ప్రదాన సభ వుంటుంది. పుస్తకాలు పంపాల్సిన చిరునామా : కన్వీనర్, తంగిరాల సోని, ఇంటి నెం. 12-45/1, జెడ్పీ హైస్కూలు దగ్గర, కంచికచర్ల (పోస్ట్, మండలం), ఎన్టీఆర్ జిల్లా - 521 180. సెల్: 96766 09234

'ప్రైవేటు'లో రిజర్వేషన్లు

- డిఎస్ఎంఎం మహాసభ డిమాండ్

హాజరైన ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు

పాట్నా : ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని దళిత శోషణ్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) డిమాండ్ చేసింది. బీహార్లోని బెగుసరాయ్‌లో జరుగుతున్న ఆ వేదిక మూడవ అఖిలభారత మహాసభ రెండవరోజైన ఆదివారం ఈ మేరకు తీర్మానాన్ని ప్రతిపాదించారు. రాజ్యాంగం నిర్దేశించిన సమానత్వ సాధనకు ప్రైవేటు రంగంలోనూ రిజర్వేషన్లు కల్పించడమే మార్గమని పేర్కొన్నారు. ఈ తీర్మానాన్ని హర్షధ్వానాలతో ప్రతినిధులు ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో పాటు కుల వివక్షను నిర్మూలించాలని, దాడులను అరికట్టాలని మహాసభ కోరింది. ఎస్సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని కోరుతూ మరో తీర్మానాన్ని ఆమోదించింది. దళిత మహిళల సమస్యలను పరిష్కరించాలని, ఎస్సి ఎస్‌టి సబ్‌ప్లాన్ కింద నిధులు మంజూరు చేసి, ఖర్చు చేయాలన్న తీర్మానాలను కూడా మహాసభ ఆమోదించింది. అంతకుముందు రెండవ రోజు చర్చల్లో తొలుత మాట్లాడిన మాజీ రాజ్యసభ సభ్యులు పస్మండ ముస్లిం ఫ్రంట్ అధ్యక్షులు ఆలీ అన్వర్ దళితులపై జరుగుతున్న అమానుష దాడులను ఎదుర్కొనేందుకు ఐక్య ఉద్యమాలు నిర్మించాలన్నారు. మనువాదానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా అన్ని శక్తులను కలుపుకుని ముందుకుపోవాలని చెప్పారు. బిజెపిని ఓడించడం ద్వారా మాత్రమే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. కార్యదర్శి నివేదికపై రాష్ట్రం నుండి చర్చల్లో పాల్గొన్న కె. క్రాంతిబాబు కెవిపిఎస్ ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాలను వివరించారు. కులవివక్ష, దళితులపై దాడులు, డప్పు కళాకారులు, దళిత ఉద్యోగులు, సఫాయి కార్మికుల తదితరుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఐక్యపోరాటాలు చేస్తున్నట్లు చెప్పారు. కర్నూలు, చిత్తూరు జిల్లాలో జరిగిన పోరాటాలను వివరించారు. రానున్న రోజుల్లో ఈ తరహా పోరాటాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని, కులవివక్షను పూర్తిగా నిర్మూలించేందుకు విశాల ఐక్య ఉద్యమాలను చేపట్టాలని నిర్ణయించినట్లు చెప్పారు.

పోలింగ్ 50 శాతమే!

- ఢిల్లీపుర సమరంలో గతం కంటే క్షీణించిన ఓటింగ్

న్యూఢిల్లీ : దేశ రాజధాని ఓటర్లు ముఖం చాటేశారు. ఢిల్లీ మహానగర పురపాలక సంస్థ (ఎంసిడి) ఎన్నికల్లో ఆదివారం ఉదయం 8 నుంచి సాయంత్రం 5.30 వరకు జరిగిన పోలింగ్‌లో 50 శాతం మంది ఓటర్లే తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. సాయంత్రం 5.30 గంటలకే పోలింగ్ ముగియాల్సివున్నా పలుచోట్ల ఓటర్లు క్యూ లైన్లలో ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ అధికారులు తెలిపారు. అందువల్ల ఓటింగ్ శాతం పెరగవచ్చునని పేర్కొన్నారు. గత రెండు ఎన్నికల్లో నమోదైన ఓటింగ్‌తో పోలిస్తే ఆదివారం నమోదైన పోలింగ్ శాతం తక్కువగా ఉంది. 2017లో 53.55 శాతం పోలింగ్ నమోదైంది. ఆదివారం జరిగిన ఎన్నికల్లో మధ్యాహ్నం 12.30 వరకు 18 శాతం పోలింగ్ నమోదు కాగా 2.30 గంటలకు 30 శాతానికి పెరిగిందనీ, సాయంత్రం 4 గంటల సమయంలో 45 శాతం పోలింగ్ నమోదు కాగా పోలింగ్ ముగింపు సమయమైన సాయంత్రం 5.30 గంటలకు 50 శాతం ఓటింగ్ నమోదైందని రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్ఇసి) ప్రకటించింది. అవాంఛనీయ ఘటనలేవీ చోటుచేసుకోలేదని పేర్కొంది. 250 వార్డుల్లో మొత్తం 1349 మంది అభ్యర్థులు బరిలో ఉన్న ఎంసిడి ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ నెల 7న చేపట్టనున్నారు.

ఎన్నికలను బహిష్కరించిన శివారు గ్రామ ప్రజలు

నార్త్ వెస్ట్ జిల్లాలోని కటేవర గ్రామంలో ప్రజలు ఎంసిడి ఎన్నికలను బహిష్కరించారు. తమ గ్రామానికి సరైన రోడ్లు లేవని, ఉన్న రోడ్లు గుంతలమయమైనా పట్టించుకోవడం లేదని, మురుగునీటి వ్యవస్థ కూడా సరిగా లేదని, అందువల్లే తాము ఎన్నికలను బహిష్కరించాల్సి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలన్నీ పరిష్కారమయ్యేదాకా ఏ ఎన్నికల్లోనూ పాల్గొనే ప్రసక్తే లేదని వారు స్పష్టం చేశారు.

ఇల్లు కూలుస్తుంటే చూస్తూ వూరుకుంటారా?

- పోలీసులపై పాట్నా హైకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ : అల్లర్లు, ఘర్షణల్లో ప్రమేయం వుందంటూ అసమ్మతివాదుల ఆస్తులను కూల్చివేయడానికి దేశవ్యాప్తంగా గల ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, ఒక వ్యక్తి ఇంటిని అక్రమంగా కూల్చివేయడంపై పాట్నా హైకోర్టు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతి భద్రతల సమస్య తలెత్తినా ప్రేక్షకుల్లా చూస్తూ వూరుకున్నారని పోలీసులను విమర్శించింది. చట్టపరంగా అనుసరించాల్సిన క్రమాన్ని సరిగా చేపట్టకుండానే పాట్నాలో ఒక ఇంటిని అక్రమంగా కూల్చివేసినందుకు పోలీసు అధికారులను పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సందీప్ కుమార్ తీవ్రంగా మందలించారు. కొంతమంది భూమాఫియాతో అధికారులందరూ కుమ్మక్కయ్యారని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అక్టోబరు 15న తన ఇంటిని కూల్చివేశారంటూ సహ్యోగ దేవి దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి విచారించారు. ఈ కేసు విచారణ నవంబరు 24న జరగగా, ఆనాడు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలు శనివారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి.

ఇరాన్‌లో నలుగురికి ఉరి

దుబాయ్ : ఇజ్రాయిల్ గూఢచారి సంస్థ మొసాద్‌కి సహకరిస్తున్నందుకు దోషులుగా తేలిన నలుగురు వ్యక్తులకు ఇరాన్ ఆదివారం ఉరిశిక్ష అమలు చేసింది. తమ భూభాగంపై కోవర్టు కార్యకలాపాలు నిర్వహిస్తున్నందంటూ ఎప్పటినుంచో ఇజ్రాయిల్‌పై ఇరాన్ ఆరోపణలు చేస్తూనే వస్తోంది. ఇరాన్‌లో అంతర్యుద్ధం చెలరేగేలా ఇజ్రాయిల్, పశ్చిమ దేశాల ఇంటెలిజెన్స్ సంస్థలు కుట్ర పన్నాయని ఇటీవల ఇరాన్ ఆరోపించింది. మొసాద్‌కి సహకరిస్తున్న నేరానికి నలుగురికి విధించిన ఉరి శిక్షను సుప్రీం కోర్టు సమర్ధించిందని, అందువల్ల ఆ శిక్షలు అమలయ్యాయని ఇరాన్ ప్రభుత్వ మీడియా తెలిపింది. మరో ముగ్గురికి ఐదు నుంచి పదేళ్ల పాటు జైలు శిక్ష విధించారు. జూన్‌లో వీరిని పోలీసులు అరెస్టు చేశారు.

మూడున్నరేళ్లలో రాయలసీమకు ఏం చేశారు?

- సీమ గర్జనతో మరోసారి మోసం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రాయలసీమకు మూడున్నరేళ్లలో వైఎస్ జగన్ సర్కార్ ఏం చేసిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రశ్నించారు. ఇప్పుడు సీమ గర్జన పేరుతో మరోసారి ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. రెండు రోజుల పాటు జరిగిన సిపిఐ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పాల్గొన్న రామకృష్ణ ఆదివారం నాడిక్కడ ఏపి భవన్‌లో మీడియాతో మాట్లాడారు. సీమ గర్జన ఎందుకు చేపడుతున్నారో ప్రజలకు సిఎం జగన్, వైసిపి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కర్నూల్‌లో హైకోర్టు పెడతామన్న పార్టీ వైసిపి రాష్ట్రంలో అధికారంలో ఉందని, పెట్టాల్సిన పార్టీ బిజెపి కేంద్రంలో అధికారంలో ఉందని తెలిపారు. కర్నూల్‌లో హైకోర్టు పెడతామంటే ఎవరు ఆపుతున్నారని ప్రశ్నించారు. సుప్రీం కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది కెకె వేణుగోపాల్ హైకోర్టును ఎక్కడికీ తరలించబోమని, అమరావతిలోనే ఉంటుందని చెప్పినట్లు గుర్తు చేశారు. ఇలా కర్నూల్ హైకోర్టు విషయంలో ప్రభుత్వం ద్వంద్వవైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. మూడున్నరేళ్లలో హంద్రీనీవా కాల్వల ఆధునీకరణ జరిగిందా? ఒక్క కొత్త ప్రాజెక్ట్ తెచ్చారా? అని ప్రశ్నించారు. సిఎం సొంత జిల్లాలో ఉన్న గండికోట ప్రాజెక్ట్‌లో 16 టిఎంసిలు ఉన్నా, కాల్వలు లేకపోవడం వల్ల ఒక్క ఎకరాకు కూడా నీరు అందించలేకపోతున్నారని అన్నారు. గాలేరు నగిరి ప్రాజెక్టును గాలికొదిలేశారని విమర్శించారు. రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు రాకపోగా, ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయని చెప్పారు. ప్రభుత్వ దౌర్జన్యకాండ వల్ల పరిశ్రమలు పెట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదని అన్నారు. కడపలో స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9 నుండి 13 వరకు పాదయాత్ర చేస్తున్నామని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

'ఉచిత' భాష్యం అవమానకరం

- కార్పొరేట్లకు దోచిపెట్టేందుకే సంక్షేమ రాజ్యంపై దాడి
- బెంగళూరు కనెక్ట్ సదస్సులో ఆర్థిక వేత్త థామస్ ఐజాక్

బెంగళూరు : సంక్షేమ రాజ్యాన్ని 'ఉచితాలు'గానూ లేదా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభివర్ణించినట్లు 'ఉచితాల సంస్కృతి'గానూ పేర్కొనడమంటే వివిధ రాయితీల కోసం ప్రజలు చేసిన పోరాటాలను అవమానించడంతో సమానమని సిపిఎం నాయకులు, కేరళ మాజీ ఆర్థిక మంత్రి డాక్టర్ టిఎం థామస్ ఐజాక్ అన్నారు. బెంగళూరులో ఆదివారం నాడు 'ఉచితాలపై వక్రభాష్యాలు.. ప్రజాస్వామ్యం, సంక్షేమంపై దాడి' అనే అంశంపై 'బెంగళూరు కనెక్ట్' నిర్వహించిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో థామస్ ప్రసంగించారు. ఆరోగ్య రక్షణ, ఇళ్లు, ఆహారం వంటి ప్రాథమిక అవసరాలకు సంబంధించిన ప్రజల ఆకాంక్షలను, ప్రజాతంత్ర హక్కులను 'ఉచితాలు'గా పేర్కొనడం వెనుక పెద్ద కుట్ర దాగుందని థామస్ వివరించారు. సంక్షేమ రాజ్యంపై జరుగుతున్న ఈ దాడి నిత్యావసర సేవలను ప్రయివేటీకరించేందుకేనని ఆయన తెలిపారు. వైద్యం, నివాసం, తిండి పౌరుల పట్ల ప్రభుత్వం నెరవేర్చాల్సిన ప్రాథమికమైన, రాజ్యాంగబద్ధమైన బాధ్యతలని, 'ఉచిత' ముద్రలతో ఇప్పుడు ఆ బాధ్యతల నుంచి ప్రభుత్వం చేతులు దులిపేసుకోవాలని చూస్తోందని ఆయన విమర్శించారు. కుట్రపూరితమైన ఈ 'ఉచిత' భాష్యాల వల్ల 'ఆర్థిక క్రమశిక్షణ'కు పరిమితమై.. దానిపైనే దృష్టి సారించడంతో ప్రజల అవసరాలను, ఆకాంక్షలను తగిన విధంగా గుర్తించడంలో రాజకీయ పార్టీల యోగ్యతపై తీవ్ర ప్రభావం పడుతుందని థామస్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఐదేళ్లలో కార్పొరేట్లకు రూ.10 లక్షల కోట్ల రుణాల మాఫీ

ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి గత ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్లకు పైగా రుణాలను కేంద్ర ప్రభుత్వం రైటాఫ్ (మాఫీ) చేసిందనీ, ఈ రుణాల్లో అత్యధికం బడా కార్పొరేట్ సంస్థలు తీసుకున్నవేనని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఖజానాను ఇబ్బందుల్లోకి నెట్టిన ఈ చర్యపై 'ఉచితాల' వక్రభాష్యాలు చెప్పేవారు నోరు మెదపడం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీలకు ఇంత పెద్ద మొత్తంలో దోచిపెడుతున్న రుణాల సొమ్మును 'ఉచితం'గా పేర్కొనేందుకు కూడా వారు ప్రయత్నించరని థామస్ విమర్శించారు. కష్టజీవులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను మాత్రం 'ఉచితాలు'గా ముద్ర వేస్తూ అవమానిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ విషయంలో మరింత దారుణంగా వ్యవహరిస్తున్నారని తప్పుబట్టారు. ప్రజలకు వైద్యం, విద్య, ఆహారం, విద్యుత్ వంటి వాటిని బాధ్యతగా పౌరులకు అందుబాటులో ఉంచుతున్న సంక్షేమ పథకాలను ప్రధాని మోడీ 'ఉచితాలు' ముద్ర వేసి, వీటివల్ల ఆర్థిక వృద్ధికి విఘాతం కలుగుతోందని పదేపదే వ్యాఖ్యానిస్తున్న సంగతి విదితమే. మోడీ చేసిన ఈ వ్యాఖ్యలపై థామస్ స్పందిస్తూ.. ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమల్జేస్తున్న కేరళ వంటి రాష్ట్రాల ప్రభుత్వాల కార్యకలాపాలను ప్రధాని చులకన చేసి మాట్లాడటం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాధికారాన్ని ప్రభావితం చేసేలా మాట్లాడటం సమాఖ్య స్ఫూర్తికి హానికరమని ఆయన తెలిపారు.

నేడు గుజరాత్ తుది పోరు

- 93 స్థానాల్లో 833 మంది పోటీ

అహ్మదాబాద్ : గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ తుది ఘట్టానికి చేరుకుంది. చివరిదైన రెండో విడత పోలింగ్ సోమవారం జరగనుంది. ఉత్తర, మధ్య గుజరాత్‌లోని 14 జిల్లాల పరిధిలోని అహ్మదాబాద్, గాంధీనగర్, మేహసన, పటాన్, బనస్కాంత, శబర్కాంత, అరావళి, మహిసాగర్, పంచమహల్, దాహోద్, వడోదర, ఆనంద్, ఖేద, ఛోహోత, ఉదయిపుర్‌లోని 93 అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఈ పోలింగ్‌లో 833 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. 2.51 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. రెండోవిడత పోలింగ్ కోసం ఎన్నికల కమిషన్ 26,409 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఈ ఎన్నికల్లో 36,000 ఇవిఎంలను వినియోగించనున్నారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు దాదాపు 29 వేల మంది ప్రిసైడింగ్ అధికారులను, సుమారు 84 వేల మంది పోలింగ్ అధికారులను ఇసి నియమించింది. రెండో విడతలో కీలక నియోజవర్గాల్లో గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ పోటీ చేస్తున్న ఘట్లోడియా, పాటిదార్ నేత హార్దిక్ పటేల్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీరంగం, మరో బిజెపి కీలక నేత అల్పేష్ ఠాకూర్ బరిలో నిలిచిన గాంధీ నగర్ సౌత్ ఉన్నాయి. గుజరాత్ అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అభ్యర్థి అయిన సుఖరాం రథవ పోటీ చేస్తున్న ఛోహతా ఉదయిపుర్ నియోజకవర్గం కూడా ఉంది. కాంగ్రెస్ ప్రముఖుల్లో లఖాభాయి భర్వాద్ (వీరంగం), జిగ్నేశ్ మేవానీ (వడగామ్), అమీ యజ్ఞిక్ (ఘట్లోడియా) కూడా రెండో విడతలోనే బరిలో ఉన్నారు. ఈ నెల 1న 89 స్థానాలకు జరిగిన తొలి విడత పోలింగ్‌లో 63.31 శాతం ఓటింగ్ నమోదైన సంగతి విదితమే. హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటే గుజరాత్ శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఈ నెల 8న చేపట్టనున్నారు.

యుపిలో 'ఉప' సమరం

ఉత్తరప్రదేశ్‌లో మినీ సమరం కూడా సోమవారమే జరగనుంది. ఒక లోక్‌సభ స్థానానికి, రెండు అసెంబ్లీ స్థానాలకు జరగనున్న ఈ ఎన్నికల్లో అధికార బిజెపి, సమాజ్‌వాదీ పార్టీ – రాష్ట్రీయ లోక్‌దళ్ (ఆర్ఎల్‌డి) కూటమి మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఈ మూడు స్థానాల్లోనూ కాంగ్రెస్, బిఎస్‌పి పోటీ చేయడం లేదు. ఉత్తరప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి విడుదల చేసిన ప్రకటన ప్రకారం మొత్తం 24.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకులు ములాయం సింగ్ మరణించడంతో మెయిన్‌పురి పార్లమెంటరీ స్థానానికి ఉప ఎన్నికలు నిర్వహించాల్సిరాగా.. వేర్వేరు కేసుల్లో ఎస్‌పి ఎమ్మెల్యే అజంఖాన్, బిజెపి ఎమ్మెల్యే విక్రమ్ సింగ్ సైనీ దోషులుగా తేలడంతో రాంపూర్ సదర్ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ, కథౌలి అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఎన్నికలు అనివార్యమయ్యాయి. అజంఖాన్ విద్వేష ప్రసంగాలు చేసిన కేసులో శిక్షను ఎదుర్కోగా, బిజెపి నేత సైనీ 2013 ముజఫర్‌నగర్ మత ఘర్షణల్లో దోషిగా తేలి శాసన సభ్యత్వాన్ని కోల్పోయారు. మెయిన్‌పురిలో ఆరుగురు, కథౌలిలో 14 మంది, రాంపూర్ సదర్‌లో 10 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మెయిన్‌పురిలో ములాయం సింగ్ యాదవ్ పెద్ద కోడలు, ఎస్పీ అధ్యక్షులు అఖిలేశ్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్ పోటీ చేస్తుండగా, బిజెపి తరపున రఘురాజ్ సింగ్ శాక్యా బరిలో ఉన్నారు. రాంపూర్ సదర్‌లో బిజెపి నుంచి అకాష్ సక్సేనా, సమాజ్‌వాదీ పార్టీ తరుపున అజంఖాన్ అనుచరుడు అసిం రాజా పోటీ చేస్తున్నారు. కథౌలీలో విక్రమ సింగ్ సైనీ భార్య రాజ్‌కుమారీ సైనీకి, ఆర్ఎల్‌డి నేత మదన్ భయ్యా మధ్య పోటీ నెలకొంది. ఈ ఎన్నికల ఫలితాలు కూడా ఈ నెల 8న వెలువడనున్నాయి.

హిజాబ్ నిరసనలతో వెనకడుగు

- మొరాలిటీ పోలీసు విభాగం రద్దు చేసిన ఇరాన్

టెహరాన్ : హిజాబ్ పేరుతో పోలీసుల దాడులను నిరసిస్తూ ఇరాన్ అంతటా మహిళా ఉద్యమం పెల్లుబకడంతో ఆ దేశం వెనక్కుతగ్గింది. దేశ మొరాలిటీ పోలీసు విభాగాన్ని రద్దు చేయనున్నట్లు ఇరాన్ అటార్నీ జనరల్ మహ్మద్ జాఫర్ మోంటాజెరీ ప్రకటించారు. మహిళలు తలపై ముసుగు ధరించాలని కోరుతున్న దశాబ్దాల నాటి చట్టంలో మార్పులు ఏమైనా చేయాలా అని అధికారులు సమీక్షిస్తున్నారని ఆయన తెలిపారు. మత ప్రాతిపదికన ప్రవర్తన, వ్యవహార శైలికి సంబంధించిన కార్యకలాపాలను న్యాయ వ్యవస్థ పర్యవేక్షించడం కొనసాగుతుందని చెప్పారు. మొరాలిటీ పోలీసులకు, న్యాయ వ్యవస్థకు ఎలాంటి సంబంధం లేదని అటార్నీ జనరల్ వ్యాఖ్యానించినట్లు ఇరాన్ మీడియా ఆదివారం తెలిపింది. 1979లో ఇస్లామిక్ విప్లవం తర్వాత దేశంలో భారీ ఎత్తున హిజాబ్ నిరసనలు తలెత్తిన నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నారు. సెప్టెంబరులో 22 ఏళ్ల యువతి మషా అమిని హిజాబ్‌ను సరిగా ధరించలేదని మొరాలిటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారి కస్టడీలో ఆమె ప్రాణాలు కోల్పోయింది. దీంతో, ఇరాన్‌వ్యాప్తంగా పెద్ద ఎత్తున హిజాబ్‌కు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు, ఆందోళనలు నెలల తరబడి కొనసాగుతున్నాయి.

మొరాలిటీ పోలీసులంటే...

ఇస్లామిక్ డ్రస్ కోడ్‌లు, బహిరంగ వ్యవహార శైలిపై గల చట్టాలను అమలు చేసే బాధ్యత ఈ మొరాలిటీ పోలీసు విభాగానిది. 2006లో అప్పటి అధ్యక్షుడు మహ్మద్ అహ్మది నెజాద్ ఏర్పాటు చేసిన తర్వాత వీధుల్లో వీరి గస్తీ ప్రారంభమైంది. కొత్త పేరుతో లేదా కొత్త నిబంధనలతో ఈ బలగాలను తిరిగి ఏర్పాటు చేస్తారా లేదా అనేది తెలియరాలేదు. 'నైతిక' నేరాలకు సంబంధించిన చట్టపరమైన కార్యకలాపాలు, మరణ శిక్షలు కొనసాగుతాయని ప్రభుత్వ వార్తా సంస్థలు తెలిపాయి. ఈ నిర్ణయాన్ని పరిశీలనా దృక్పథంతో చూడాల్సి వుందని ససెక్స్ యూనివర్శిటీలో అంతర్జాతీయ సంబంధాల సీనియర్ లెక్చరర్ కమ్రాన్ మాటిన్ వ్యాఖ్యానించారు. మొరాలిటీ పోలీసు విభాగమనేది న్యాయ వ్యవస్థలో భాగం కాదని, శాంతి భద్రతల సంస్థ లేదా పోలీసు బలగాల్లో భాగమని అటార్నీ జనరల్ వ్యాఖ్యానించారని, అందువల్ల ఈ ప్రకటనను కాస్త జాగ్రత్తగా పరిశీలించాల్సి వుందని మాటిన్ అన్నారు.

పరారీలో 'హంతకులు'

- షాహిద్ హత్యపై ఎఫ్ఐఆర్ నమోదు

అగర్తల : త్రిపురలోని ఛారిలాంలో సిపిఎం కార్యకర్త షాహిద్ మియాను హత్య చేసిన పలువురు దుండగులు పరారైనట్లు పోలీసులు చెబుతున్నారు. షాహిద్ హత్యలో కీలక నిందితుడైన అధికార బిజెపి మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్ దేవనాథ్ పరారైనట్లు స్థానిక మీడియా ఆదివారం పేర్కొంది. నవంబరు 30న సిపిఎం స్థానిక కార్యాలయం పునఃప్రారంభం సందర్భంగా బిజెపి హింసాకాండకు తెగబడటంతో షాహిద్ మియా ప్రాణాలు కోల్పోగా, పలువురు తీవ్రంగా గాయపడిన సంగతి విదితమే. షాహిద్ మియా తమ్ముడు అహిద్ మియా ఫిర్యాదు మేరకు విశాల్‌గఢ్ పోలీసులు శనివారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తన సోదరుడు షాహిద్ హత్యకు బాధ్యులుగా 52 మంది బిజెపి గూండాల పేర్లను అహిద్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసులో సూత్రధారిగా ఉన్న బిజెపి స్థానిక నేత రాజ్‌కుమార్ ఈ హత్య జరిగిన నవంబరు 30 నుంచి పరారీలో ఉన్నాడు. దుండగులను అరెస్టు చేయకుండా పోలీసులు నిర్లక్ష్యం వహిస్తూ అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. కీలక నిందితుడితో పాటు పలువురు పరారీలో ఉండటం గమనార్హం.

ఉక్రెయిన్ శరణార్థులకు బ్రిటన్ ఉచిత సేవల ఉపసంహరణ

లండన్ : ఉక్రెనియన్ శరణార్థులకు ఇప్పటివరకు అందజేస్తున్న ఉచిత సేవలను వెనక్కి తీసుకోవాలని బ్రిటన్ ప్రభుత్వ నిర్ణయించింది. క్లిష్టమైన ఆర్థిక పరిస్థితులు నెలకొన్నాయంటూ ప్రభుత్వం హెచ్చరించిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు కొత్త విధానాన్ని వివరిస్తూ శరణార్థులకు లేఖ అందింది. దాదాపు 1500 మంది శరణార్థులకు ఈ నిబంధనలు వర్తించనున్నాయి. శరణార్థులు ప్రస్తుతం హోటల్ గదుల్లో, హాలిడే పార్కుల్లో, ఇతర తాత్కాలిక వసతి కేంద్రాల్లో బస చేశారు. ఐదు వారాల పాటు వారు అందులో వుండవచ్చు, అంతకన్నా ఎక్కువ కాలం వుండాల్సి వస్తే వారు అందుకోసం నగదు చెల్లించాల్సి వుంటుంది.

రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడమేనా ప్రధాని పని?

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్తు, తాగునీరు, రైతు బంధు, బీమా, కల్యాణ లక్ష్మి వంటి పథకాలు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందజేస్తుంటే... కేంద్రం మెచ్చుకోవాల్సింది పోయి అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. రాష్ట్రాలు బాగుంటేనే దేశం బాగుంటుందని, దేశ శ్రేయస్సు దృష్ట్యా జాతీయ రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నామని పేర్కొన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా త్వరలోనే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 25 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని భరోసా ఇచ్చారు. పాలమూరులో ఐటీ సెక్టార్‌తోపాటు రూ.9,500 కోట్లతో బ్యాటరీ కంపెనీ రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలు ఇక్కడి సంక్షేమ పథకాలను చూసి ఆయా రాష్ట్రాలోని కొన్ని ప్రాంతాల ప్రజలు మన రాష్ట్రంలో కలపాలని కోరడం చూస్తుంటే తెలంగాణ సత్తా ఏంటో తెలుస్తోందన్నారు.

సొంత జాగా ఉంటే రూ.3 లక్షల ఆర్థిక సాయం

సొంత జాగా ఉంటే రెండు పడకల గదుల ఇంటి నిర్మాణానికి రూ. 3 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తామని, త్వరలో ఈ పథకాన్ని ప్రారంభిస్తామని కెసిఆర్ ప్రకటించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేస్తామన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 14 నియోజకవర్గాల అభివృద్ధికి రూ.220 కోట్లు ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో మంత్రులు శ్రీనివాస్ గౌడ్, నిరంజన్‌రెడ్డి, మల్లారెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

జి-20 శిఖరాగ్ర సమావేశం వ్యూహాలపై

నేడు అఖిలపక్ష సమావేశం

40 రాజకీయ పార్టీలకు పార్టీలకు ఆహ్వానం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

2023 సెప్టెంబర్‌లో భారతదేశం ఆతిథ్యమివ్వనున్న జి–20 శిఖరాగ్ర సమావేశానికి సంబంధించి సూచనలు, సలహాలు, చర్చలు, వ్యూహాలను ఖరారు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశం సోమవారం జరగనుంది. రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ సమావేశానికి ఇప్పటికే 40 పార్టీల చీఫ్‌ల (అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల)ను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి ఆహ్వానించారు. ఈ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్‌తోపాటు వివిధ పార్టీల నేతలు పాల్గొననున్నారు. రొటేషన్ పద్ధతిలో అవకాశం వచ్చే జి–20 అధ్యక్ష బాధ్యతలను ఈ నెల 1న భారతదేశం అధికారికంగా స్వీకరించింది. ఈ ఏడాది డిసెంబర్ నుంచి హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా 200 సమావేశాలను నిర్వహించనుంది. 2023 సెప్టెంబర్ 9, 10 తేదీల్లో ఢిల్లీలో జి–20 శిఖరాగ్ర సమావేశం జరగనుంది. దీనికి జి–20 సభ్య దేశాల అధినేతలు, ప్రతినిధులు హాజరుకానున్నారు. ఇటీవల ఇండోనేషియాలోని బాలిలో జరిగిన జి–20 శిఖరాగ్ర సమావేశంలో అధ్యక్ష బాధ్యతలను ఇండోనేషియా తరువాత రొటేషన్‌లో భారతదేశానికి అప్పగించింది. జి–20 (గ్రూప్ ఆఫ్ 20) ప్రపంచంలోనే ప్రధాన అభివృద్ధి చెందిన, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల ఉమ్మడి వేదిక. ఇందులో అర్జెంటీనా, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఫ్రాన్స్, జర్మనీ, ఇండియా, ఇండోనేషియా, ఇటలీ, జపాన్, రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మెక్సికో, రష్యా, సౌదీ అరేబియా, దక్షిణాఫ్రికా, టర్కీ, బ్రిటన్, అమెరికా, యూరోపియన్ యునియన్ (ఇయు) సభ్య దేశాలుగా ఉన్నాయి.

చరిత్రలో నిలిచిపోనున్న జయహో బిసి మహాసభ

- ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల రాజకీయ చైతన్యం కోసం వైసిపి నిర్వహించే జయహో బిసి మహాసభ చారిత్రాత్మక సభగా నిలిచిపోతుందని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. ఈ నెల 7న విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించనున్న మహాసభ ఏర్పాట్ల పనులను బూడి ముత్యాలనాయుడు, రాష్ట్ర బిసి సంక్షేమశాఖ, సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, గృహ నిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్, ఎమ్మెల్సీలు జంగా కృష్ణమూర్తి, తలశిల రఘురామ్, నవరత్నాల అమలు కమిటీ వైస్ ఛైర్మన్ నారాయణమూర్తి తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా మహాసభ ప్రాంగణంలో బూడి ముత్యాలనాయుడు, వేణుగోపాలకృష్ణ మీడియాతో మాట్లాడారు. మహాసభకు బిసిల నుంచి ప్రజాప్రతినిధులుగా గ్రామాల్లో వుండే వార్డుసభ్యులు మొదలు రాజ్యసభ సభ్యులుదాకా అంతా హాజరవుతారని తెలిపారు. రికార్డుస్థాయిలో 82వేల మంది బిసి ప్రజాప్రతినిధులను ఒకే చోటకు చేర్చడం ద్వారా ఈ మహాసభ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. 185 మంది బిసి ప్రతినిధులు సిఎం జగన్‌మోహన్‌రెడ్డితోపాటు ఒకే వేదికను అలంకరిస్తారని తెలిపారు. ఈ మహాసభలో వైసిపి ప్రభుత్వం బిసిలకు ఇచ్చిన ప్రాధాన్యతలను వివరించడంతోపాటు 14 ఏళ్లలో చంద్రబాబునాయుడు బిసిలకు చేసిన మోసాలను ఎండగడతామని తెలిపారు.

కార్మిక వ్యతిరేక బిల్లుపై సంతకం చేసిన బైడెన్

- తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కార్మికులు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ శుక్రవారం రైల్వే కార్మిక వ్యతిరేక బిల్లుపై సంతకం చేసి దాన్ని చట్టంగా మార్చారు. గతంలో రైల్వే కార్మికులకు కుదిరిన ఒప్పందాల కన్నా ఇది చాలా మెరుగైన ఒప్పందమంటూ బైడెన్ వ్యాఖ్యానించారు. కార్మికుల ఇష్టానికి వ్యతిరేకంగా ఆమోదించిన ఈ ఒప్పందాన్ని ఆయన సమర్థించుకున్నారు. 24శాతం వేతన పెంపు చారిత్రకమైనదని ఆయన వ్యాఖ్యానించారు. వాస్తవానికి ఐదేళ్ల కాలంలో అమలయ్యే ఈ పెంపులో ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుంటే వాస్తవ వేతనాల్లో కోత మాత్రమే మిగులుతుంది. సమ్మె వ్యతిరేక చట్టాన్ని కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మంగళవారం ఆన్‌లైన్ ర్యాలీకి రైల్ రోడ్ వర్కర్స్ కమిటీ పిలుపునిచ్చింది. కార్మికులందరూ వ్యతిరేకించిన ఒప్పందాన్ని తమపై బలవంతంగా రుద్దడాన్ని నిరసిస్తూ వారు ఈ ర్యాలీకి పిలుపునిచ్చారు. మద్దతుదారులందరూ తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ ఒప్పందంపై సర్వత్రా విమర్శలు ఎదురయ్యాయి. అమెరికాలో ప్రధాన రాజకీయ పార్టీలు అవినీతిమయమయ్యాయని, ప్రజలకు అవి ప్రాతినిధ్యం వహించడం లేదని పలువురు విమర్శించారు.

త్యాగధనులన్నారు.. ముంచేశారు..!

- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై పోలవరం నిర్వాసితుల తీవ్ర అసంతృప్తి
- ప్రాజెక్టు పనులపైనే శ్రద్ధ.. పునరావాసం, పరిహారం పంపిణీపై అశ్రద్ధ
- పాలకులు స్పందించకపోతే పోరాటాలు ఉధృతం
- ప్రాజెక్టు నిర్వాసితుల స్పష్టీకరణ

ప్రజాశక్తి - పశ్చిమ బ్యూరో

పోలవరం ప్రాజెక్టు పేరు చెప్పగానే పనులెంత వరకూ వచ్చాయని అంతా అడుగుతుంటారు. అయితే ఆ ప్రాజెక్టు వల్ల నిర్వాసితులకు సంబంధించిన పునరావాస కాలనీలు, పరిహారం, ప్యాకేజీ ఎంత వరకూ అందించారనేది ఏ ఒక్కరూ పట్టించుకోరు. ఫలితంగా అటు ప్రకృతి, ఇటు ప్రభుత్వ విధానాలతో పోలవరం నిర్వాసితులు తమ భవిష్యత్తు ఏమిటో అర్థం కాక బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు.

న్యూఢిల్లీ : ప్రపంచవ్యాప్తంగా వస్త్ర పరిశ్రమలో కాలనికనుగుణంగా కొత్త మార్పులు వస్తున్నాయి. ప్రస్తుత కాలంలో డిమాండ్ ఉన్న రంగాల్లో ఈ టెక్స్‌టైల్స్ సెక్టారూ ఒకటి. వస్త్ర పరిశ్రమ లాభాలను గడిస్తున్నప్పటికీ అందులో పని చేసే కార్మికుల పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉన్నది. కనీస వేతనాలకు నోచుకోలేని పరిస్థితి వారిది. కొన్ని సంస్థలు (క్లీన్ క్లాత్స్ క్యాంపెయిన్, షెంగ్ లూ, డెలావేర్ విశ్వవిద్యాలయం) లు సేకరించిన సమాచారం ఈ విషయాలను వెల్లడిస్తున్నాయి. గార్మెంట్ కార్మికులకు నెలవారీ కనీస వేతనాల వైవిధ్యాన్ని తెలుపుతున్నాయి. ప్రధానంగా ఆసియాలో కానీ, ఇటీవలి సంవత్సరాలలో పరిశ్రమ అభివృద్ధి చెందుతున్న ఆఫ్రికా దేశాల్లోనూ ఈ సంస్థలు దృష్టి సారించి సమాచారాన్ని క్రోడీకరించాయి.

షెంగ్ లూ, డెలావేర్ విశ్వవిద్యాలయం, ఇథియోపియా ప్రకారం.. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆఫ్రికన్ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ వస్త్ర పరిశ్రమలో అతి తక్కువ వేతనాలను కలిగి ఉన్నది. ఇక్కడ(ఇథియోపియా) నెలకు దక్కేది 23 యూరోలు (భారత కరెన్సీలో 1973 రూపాయలు) మాత్రమే. న్యూయార్క్ విశ్వవిద్యాలయం 2019లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. ప్రపంచంలోని అనేక ప్రసిద్ధ దుస్తుల సమూహం ప్రస్తుతం ఇథియోపియాలో వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్నాయి. అయితే, చాలా మంది ఇథియోపియన్ గార్మెంట్ కార్మికులు తమ కుటుంబాలను పోషించుకోలేకపోతున్నారు.

ఇతర దేశాల విషయానికొస్తే ఇథియోపియా తర్వాత తక్కువ వేతనాలు లభించే దేశంగా మడగాస్కర్ (రూ. 4,118) ఉన్నది. ఆ తర్వాతి స్థానాల్లో బంగ్లాదేశ్ (రూ. 7121), పాకిస్థాన్ (రూ. 7292) ఉన్నాయి. రూ. 10896 లతో భారత్ తర్వాతి స్థానంలో ఉన్నది. మయన్మార్, కంబోడియాలు భారత్ తర్వాత ఉన్నాయి. భారత్ కంటే చైనాలో వస్త్ర కార్మికులకు అధిక వేతనం లభిస్తున్నది. ఇక్కడ వస్త్రకార్మికులకు నెలకు రూ. 16,816 లు దక్కుతున్నాయి.

సోదరుడి బాటలో ప్రియాంక ..

త్వరలో ' మహిళా మార్చ్' .. !

న్యూఢిల్లీ : ప్రియాంక గాంధీ వాద్రా సోదరుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బాటలో పాదయాత్రకు సిద్ధమౌతున్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీ భారత్ జోడో' యాత్ర నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. వచ్చే ఏడాది రెండు నెలలపాటు ప్రియాంక 'మహిళా మార్చ్'ను నిర్వహించనున్నారు. జనవరి 26 నుంచి మార్చి 26 వరకు పాదయాత్ర కొనసాగుతుందని కాంగ్రెస్ ఎంపి కె.సి. వేణుగోపాల్ తెలిపారు. అన్ని రాష్ట్రాల రాజధానుల్లోనూ ఈ యాత్ర సాగుతుందని అన్నారు. రాహుల్ భారత్ జోడో యాత్ర ముగింపు రోజునే ప్రియాంక మహిళా మార్చ్ ప్రారంభమవుతుండటం గమనార్హం.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

- కో ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు టి.వి.ఫణిపేర్రాజు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన పెండింగ్ డిఎలు, పిఆర్‌సి బకాయిలు, జిపిఎఫ్, సరెండర్ లీవులు తదితర అంశాలపై ఉద్యోగుల్లో తీవ్ర అసంతృప్తి ఉందని ఎపి కో ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ అధ్యక్షుడు టివి ఫణిపేర్రాజు పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పోరాడతామన్నారు. ఆంధ్రప్రదేశ్ సహకార శాఖ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ ఎన్నికలు విజయవాడ సూర్యారావుపేటలోని సహకారభవన్‌లో ఆదివారం ఎన్నికలు జరిగాయి. రాష్ట్ర కమిటీకి పోటీ లేక పోవడంతో కమిటీ ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి జెవి సుబ్బరాజు ప్రకటించారు. అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా పి.శ్యామ్‌సుందర్ వ్యవహరించారు. జనరల్ సెక్రటరీ కె.భావన రుషి మాట్లాడుతూ నిబంధనలకు అనుకూలంగా బైలా నిబంధనలు సవరణ చేసుకుని కొత్త జిల్లాల్లో ఎన్నికలు నిర్వహించినట్లు చెప్పారు.

నూతన కార్యవర్గమిదే...

ఎపి కో ఆపరేటివ్ సర్వీస్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా టివి.ఫణిపేర్రాజు, అసోసియేట్ ప్రెసిడెంట్ టి.నాగరమణయ్య, ఉపాధ్యక్షులుగా కె.రవిశంకర్, కె.సుధాకర్‌రావు, ఎస్.శ్రీనివాసులురెడ్డి, కె.వెంకటేశ్వర్లు, పి.దుర్గాప్రసాద్, ఎవి హనుమంతరావు, ఎం. బాజ్జిరావు, జనరల్ సెక్రటరీగా కె.భావనరుషి, జోనల్ సెక్రటరీగా సూర్యత్రినాధరావు చింతల, ఎం.మోహన్‌బాబు, బి.శాంతి భూషణ్‌రెడ్డి, సెక్రటరీగా ఎం.దేవదాస్, కె.రవికుమార్, వి.సత్యనారాయణ, బి.శివశంకర నాయక్, కె.మురళీమోహన్, బి.రాజేష్‌కుమార్, కె.శ్రీనివాసరావు, కోశాధికారిగా వైవి కోటేశ్వరరావు, క్యాడర్ సెక్రటరీ (జూనియర్ ఇనెస్పెక్టర్)గా సిహెచ్ శ్రీకాంత్ ఎన్నికయ్యారు.

6వ పేజీ తరువాయి

ఆస్తి నెం. 3 : శ్రీ గొట్టిముక్కల సాంబశివరావు గారి పేరిట గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, రెడ్డిపాలెం, రైస్ మిల్లు ప్రక్కన, ధర్మా తేజ దాల్ మిల్ ఎదురు, ఐడి హాస్పిటల్ రోడ్డు ఎదురు, డి.నెం. 267, ప్లాట్ నెం. 17 వద్ద 265.0 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : ఉత్తరం :** గొట్టిముక్కల సాంబశివరావు గారి ఆస్తి - 45.0 అ॥, **దక్షిణం :** 25 అ॥ వెడల్పు గల రోడ్డు - 45.0 అ॥, **తూర్పు :** మారుపూడి చెంచురామయ్య గారి ఆస్తి - 53.0 అ॥, **పడమర :** కూరపాటి వెంకటేశ్వరరావు గారి ఆస్తి - 52.9 అ॥. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3987/2003, తేది : 29-04-2003, ఎస్ఆర్ఓ, గుంటూరు)**

రిజర్వు ధర : రూ. 53,00,000/- ధరావత్తు : రూ. 5,30,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 4 : శ్రీ మిట్టపల్లి రాజేంద్రబాబు గారి పేరిట గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, రెడ్డిపాలెం, రైస్ మిల్లు ప్రక్కన, ధర్మా తేజ దాల్ మిల్ ఎదురు, ఐడి హాస్పిటల్ రోడ్డు ఎదురు, డి.నెం. 267, ప్లాట్ నెం. 18 వద్ద 265.0 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : ఉత్తరం :** కొండా రాజ్యలక్ష్మి గారి ఆస్తి - 45.0 అ॥, **దక్షిణం :** 25 అ॥ వెడల్పు గల రోడ్డు - 45.0 అ॥, **తూర్పు :** కొండా రాజ్యలక్ష్మి గారి ఆస్తి - 52.9 అ॥, **పడమర :** ఆవుల కృష్ణ కుమారి గారి ఆస్తి - 52.9 అ॥. **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3494/2003, తేది : 16-04-2003, ఎస్ఆర్ఓ, గుంటూరు)**

రిజర్వు ధర : రూ. 53,00,000/- ధరావత్తు : రూ. 5,30,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 5 : శ్రీమతి వెచ్చా సునీత గారి పేరిట గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, గోరంట్ల, లాం ఫారమ్ దగ్గర, అమరావతి రోడ్డు, వైష్ణవి మార్బుల్స్ & గ్రానైట్స్ వెనుక, డి.నెం. 502 & 503/1, ప్లాట్ నెం. 512ఏ వద్ద 209.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : ఉత్తరం :** ప్లాట్ నెం. 512కి చెందిన ఆస్తి - 55.9 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 513కి చెందిన ఆస్తి - 55.9 అ॥, **తూర్పు :** ప్లాట్ నెం. 519ఏ కి చెందిన ఆస్తి - 36.6 అ॥, **పడమర :** 30 అ॥ వెడల్పు గల రోడ్డు - 36.6 అ॥, **(రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 1088/1997, తేది : 26-02-1997, ఎస్ఆర్ఓ, గుంటూరు)**

రిజర్వు ధర : రూ. 25,08,000/- ధరావత్తు : రూ. 2,50,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

18) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ కావేరి ఇండస్ట్రీస్ ప్రై. లి., **రిజిస్టర్డ్ ఆఫీస్ :** 76-18-220, ప్లాట్ నెం. 220, ఐరన్ యార్డ్, భవానీపురం, విజయవాడ - 520012. **యూనిట్ అడ్రస్ :** సర్వే నెం. 562/2, ముప్పాళ్ళ గ్రామం, ఇనుమెల్ల రోడ్డు, బొమ్మరాజుపాలెం దగ్గర, ఈపూరు మండలం, గుంటూరు. **2) యర్రబోతుల నాగ శ్రీనివాసరెడ్డి,** తండ్రి : వెంకటేశ్వరరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, ఆర్/ఓ. హెచ్.నెం. ఎస్.ఎఫ్-1, భారత్ భవన్, మల్లిఖార్జునపేట, గుంటూరు- 522002. **3) యర్రబోతుల పద్మ,** భర్త : నాగ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్, ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-1, భారతీ భవన్ అపార్ట్‌మెంట్, 5వ లైన్, మల్లిఖార్జునపేట, అమరావతి రోడ్డు, గుంటూరు- 522002. **4) యర్రబోతుల నాగ శంకరరెడ్డి,** తండ్రి : వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్, ఫ్లాట్ నెం. ఎస్.ఎఫ్-1, భారతీ భవన్ అపార్ట్‌మెంట్, 5వ లైన్, మల్లిఖార్జునపేట, అమరావతి రోడ్డు, గుంటూరు- 522002. **5) యర్రబోతుల నాగ రాజశేఖరరెడ్డి,** తండ్రి : యర్రబోతుల నాగ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్, ఆర్/ఓ. ప్లాట్ నెం. 220, ఐరన్ యార్డ్, భవానీపురం, విజయవాడ - 520012. **6) కన్నెదరి కోటేశ్వరరావు,** తండ్రి : కన్నెదరి యోగయ్య, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, ఆర్/ఓ. డి.నెం. 3-91, పాటిమీద బజారు, వినుకొండ, గుంటూరు- 522647. **7) మొహ్మద్ గౌస్ షేక్,** తండ్రి : షేక్ సిలార్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డోర్ నెం. 6-4-112/ఏ, 4/4 లైన్, అరండల్‌పేట, గుంటూరు. **8) తోట హర్షిణి,** తండ్రి : ఫణికర్, డి.నెం. 4-5-29/142, 2/2 విద్యానగర్, చంద్రమౌళినగర్, గుంటూరు. **9) అయేషా కుర్షీద్,** భర్త : మొహ్మద్ గౌస్ షేక్, డోర్ నెం. 6-4-112/ఏ, 4/4 లైన్, అరండల్‌పేట, గుంటూరు. **10) తోట ఫణికర్,** తండ్రి : రత్తయ్య, డి.నెం. 4-5-29/142, 2/2 విద్యానగర్, చంద్రమౌళినగర్, గుంటూరు.

బకాయి మొత్తం : ది. 31-03-2021 నాటికి రూ. 6,60,62,979.57/- (అక్షరాలా ఆరు కోట్ల అరవై లక్షల అరవై రెండు వేల తొమ్మిది వందల డెబ్బై తొమ్మిది రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే) కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఆస్తి నెం. 1 : శ్రీమతి షేక్ ఆయేషా కుర్షిద్, భర్త : యం.డి. గౌస్ గారి పేరిట గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, గుంటూరు, స్టేడియం మెయిన్ రోడ్డు, చిన్న బజారు, టి.ఎస్.నెం. 316, 332, 333, బ్లాక్ నెం. 3, కొత్త వార్డు నెం. 18, పాత వార్డు నెం. 8, కొత్త డి.నెం. 18-4-29, పాత డోర్ నెం. 18-4-17 వద్ద 141.4 చ॥గ॥ల విస్తీర్ణంలోని అర్బన్ రెసిడెన్షియల్ భూమి మరియు అందలి బిల్డింగ్‌నకు (ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్‌తో కూడిన ఈ ప్రాపర్టీ వాల్యుయేషన్ కోసం పరిగణించబడని ఆమోదిత ప్లాన్ లేకుండా నిర్మించబడినది.) **హద్దులు : ఐటమ్ నెం. 1 : తూర్పు :** 2వ ఐటమ్ ఆస్తి, **దక్షిణం :** ఇస్లామీ జమాత్ కి చెందిన గోడ ఆస్తి, **పడమర :** నాజీజ్ సేత్ కి చెందిన ఆస్తి, **ఉత్తరం :** జి.టి.రోడ్డు, **ఐటమ్ నెం. 2 : తూర్పు :** అబ్దుల్ రెహ్మాన్ సాహెబ్ గారి ఆస్తి, **దక్షిణం :** ఇస్లామీ జమాత్ కి చెందిన గోడ ఆస్తి, **పడమర :** 1వ ఐటమ్ ఆస్తి గోడ, **ఉత్తరం :** జి.టి.రోడ్డు.

రిజర్వు ధర : రూ. 1,76,25,000/- ధరావత్తు : రూ. 17,62,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 2 : శ్రీ షేక్ మొహ్మద్ గౌస్ తండ్రి : షేక్ సలార్ గారి పేరిట గుంటూరు, అరండల్‌పేట, 4వ లైన్, టి.ఎస్.నెం. 586, అసెస్‌మెంట్ నెం. 12104/డిఎన్, డోర్ నెం. 6-4-112/ఏ వద్ద 143 1/2 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి అందలి బిల్డింగ్ కి చెందిన గ్రౌండ్ ఫ్లోర్‌కి (ఆర్‌సిసి రూఫ్ రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ బిల్డింగ్‌తో కూడిన ఈ ప్రాపర్టీ వాల్యుయేషన్ కోసం పరిగణించబడని ఆమోదిత ప్లాన్ లేకుండా నిర్మించబడినది.) **హద్దులు : తూర్పు :** వి. లలితమ్మ గారి కాంపౌండ్ గోడ కొంత వరకు మరియు టి. సుబ్బారావు గారి ఆస్తి. **దక్షిణం :** మున్సిపల్ రోడ్డు, **పడమర :** పి. సారంగపాణి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం :** పి.సారంగపాణి & ఇతరుల ఆస్తి కొంత వరకు ఉమ్మడి మార్గం మరియు గోడ (రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3105/2008, తేది : 08-05-2008 ప్రకారం)
సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3724/2008, తేది : 02-06-2008 ప్రకారం **హద్దులు : తూర్పు :** విక్రేతలకు చెందిన ఆస్తి, **దక్షిణం :** విక్రేతలకు చెందిన ఆస్తి, **పడమర :** పి. సారంగపాణి మరియు ఇతరులకు చెందిన ఆస్తి, **ఉత్తరం :** డి. సీతా కళ్యాణి ఇంటి కాంపౌండ్ ఆస్తి.

రిజర్వు ధర : రూ. 1,61,00,000/- ధరావత్తు : రూ. 16,10,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 3 : శ్రీమతి తోట ఫణికర్, తండ్రి : రత్తయ్య గారి పేరిట గుంటూరు, ఆత్మకూరు గ్రామ పంచాయితీ, మంగళగిరి, డి.నెం. 162/1 291.1 చ॥గ॥ల విస్తీర్ణంలోని రూరల్ రెసిడెన్షియల్ భూమి నందు ప్లింత్ ఏరియా 1535 చ॥అ॥ల విస్తీర్ణంలోగల గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ నకు **హద్దులు : తూర్పు :** కె. శ్రీనివాసరావు గారికి చెందిన ఆస్తి, **దక్షిణం :** యం. ఆయోధ్య రామయ్య గారికి చెందిన ఆస్తి, **పడమర :** పి. పి. సాంబశివరావు గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** ఆత్మకూరు రోడ్డు

రిజర్వు ధర : రూ. 1,28,54,000/- ధరావత్తు : రూ. 12,90,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 4 : శ్రీ యర్రబోతుల నాగ శ్రీనివాసరెడ్డి, తండ్రి : వెంకటేశ్వరరెడ్డి గారి పేరిట గుంటూరు, కొరిటిపాడు, భారత్‌పేట, 5వ లైన్, కొరిటిపాడు డి.నెం. 176 వద్ద మొత్తం 383 చ॥గ॥ల విస్తీర్ణంలోని 50 చ॥గ॥ల విస్తీర్ణంలోని అవిభక్త మరియు పేర్కొనబడని వాటాలో ప్లింత్ ఏరియా 1400 చ॥అ॥లతో భారత్ భవన్ అపార్ట్‌మెంట్ నందు రెండవ అంతస్తు నందు ఎస్ఎఫ్-1కి చెందిన అర్బన్ రెసిడెన్షియల్ ఫ్లాట్‌కి **హద్దులు : తూర్పు :** డొంక, **దక్షిణం :** వి.సత్యనారాయణ గారి ఆస్తి, **పడమర :** డి. ధనలక్ష్మమ్మ గారి ఆస్తి, **ఉత్తరం :** వి. తిరుపతమ్మ గారి ఆస్తి. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** గ్రౌండ్ ఫ్లోర్‌కి ఓపెన్ ఏరియా, **దక్షిణం :** గ్రౌండ్ ఫ్లోర్‌కి ఓపెన్ ఏరియా, **పడమర :** కామన్ కారిడార్ కొంత వరకు మరియు కామన్ ఫీట్ కొంత వరకు, **ఉత్తరం :** శూన్యాకాశము మరియు ఫ్లాట్ నెం. ఎస్ఎఫ్-2కి మధ్య కొంతవరకు

రిజర్వు ధర : రూ. 48,50,000/- ధరావత్తు : రూ. 4,85,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 5 : శ్రీ కన్నెదరి కోటేశ్వరరావు, తండ్రి : యోగయ్య గారి పేరిట గుంటూరు, వినుకొండ మున్సిపాలిటీ, డి.నెం. 862/1, వినుకొండ టౌన్, కమ్మరి బజారు, కొత్త డోర్ నెం. 4-186/3, పాత డోర్ నెం. 4-263 వద్ద 231 చ॥గ॥ల విస్తీర్ణంలోని అర్బన్ రెసిడెన్షియల్ భూమి నందు ప్లింత్ ఏరియా 961 చ॥అ॥ల విస్తీర్ణంలో నిర్మించిన బిల్డింగ్ నందు గ్రౌండ్ ఫ్లోర్ నకు **హద్దులు : తూర్పు :** రోడ్డు, **దక్షిణం :** ఎస్.కె. రెహ్మత్ బి గారి ఆస్తి, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** కె.వి. నారాయణ & ఇతరులకి చెందిన ఆస్తి.

రిజర్వు ధర : రూ. 38,79,000/- ధరావత్తు : రూ. 3,90,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 6 : యర్రబోతు నాగ శ్రీనివాసరెడ్డి, తండ్రి : వెంకటేశ్వరరెడ్డి గారి పేరిట గుంటూరు, కొరిటిపాడు, భారత్‌పేట, భారత్‌పేట, 5వ లైన్, కొరిటిపాడు డి.నెం. 176 వద్ద మొత్తం 660 చ॥గ॥ల విస్తీర్ణంలోని నిర్మించిన భారత్ భవన్ అపార్ట్‌మెంట్ నందు గ్రౌండ్ ఫ్లోర్‌లోని అర్బన్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. 1కి **హద్దులు : తూర్పు :** డొంక, **దక్షిణం :** వి. సత్యనారాయణ గారి ఆస్తి, **పడమర :** డి. ధనలక్ష్మమ్మ గారి ఆస్తి, **ఉత్తరం :** వి. తిరుపతమ్మ గారి ఆస్తి. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** డొంకరోడ్డు, **దక్షిణం :** కామన్ ఏరియా, **పడమర :** విక్రేతల ఆస్తి, **ఉత్తరం :** కామన్ కారిడార్.

రిజర్వు ధర : రూ. 22,35,000/- ధరావత్తు : రూ. 2,23,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

19) ఋణగ్రహీత (లు) / కో ఆప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) : 1) శ్రీ ఏటుకూరి జాన్ రాయలు, ఫ్లాట్ నెం. జిఎల్ఎఫ్, కండిల అపార్ట్‌మెంట్స్, 1వ లైన్, లయన్స్ క్లబ్ హాస్పిటల్ వెనుక, లక్ష్మీపురం, గుంటూరు, **2) శ్రీ ఆవుల శంకరరావు,** తండ్రి : వెంకటేశ్వర్లు, డి.నెం. 4-471, యం.ఆర్.ఓ. ఆఫీస్ ఎదురు, శర్మ సర్వీస్ స్టేషన్, (హెచ్‌పి పెట్రోల్ పంప్), పెద్దకాకాని, గుంటూరు జిల్లా - 522509. **3) శ్రీమతి ఆవుల రేవతి లత,** భర్త : శంకరరావు, 15-9-87, 5వ లైన్, వినోభ నగర్, గుంటూరు - 522002. **4) శ్రీ కాంతిలాల్ పటేల్ పోకర్,** 7-1-68/69/జి1, డి.కె రోడ్డు, అమీర్‌పేట, హైదరాబాద్. **5) శ్రీ శౌరి రాయల్ ఏటుకూరి,** తండ్రి : ప్రకాశం, ఫ్లాట్ నెం. 504, తులసి హైట్స్, డి.నెం. 7-39, రామ్ చర్చ్ రోడ్డు, ఏటుకూరు, గుంటూరు జిల్లా. **6) శ్రీమతి ఏటుకూరి మారతమ్మ,** భర్త : శౌరి రాయలు ఏటుకూరి, ఫ్లాట్ నెం. 504, తులసి హైట్స్, డి.నెం. 7-39, రామ్ చర్చ్ రోడ్డు, ఏటుకూరు, గుంటూరు జిల్లా.

బకాయి మొత్తం : ది. 08-04-2021 నాటికి రూ. 2,43,39,987.57/- (అక్షరాలా రెండు కోట్ల నలభై మూడు లక్షల ముప్పై తొమ్మిది వేల తొమ్మిది వందల ఎనభై ఏడు రూపాయల యాభై ఏడు పైసలు మాత్రమే) ది. 01-04-2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు (ఏటుకూరు) : ఐటమ్ నెం. 1) శ్రీ ఏటుకూరి శౌరి రాయల్ గారి పేరిట గుంటూరు, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, ఏటుకూరు గ్రామం, దగ్గర డోర్ నెం. 20-11, డి.నెం. 86, ప్లాట్ నెం. 10 నందు 143.11 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలమునకు **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 11, ఇ. వరమ్మ గారికి చెందిన ఆస్తి, **దక్షిణం :** ప్లాట్ నెం. 9 కి చెందిన ఆస్తి, **పడమర :** 15 అ॥ వెడల్పుగల రోడ్డు, **ఉత్తరం :** కొనతం శ్రీనివాసరావు & ఇతరుల ఆస్తి. (సేల్ డీడ్ నెం. 3688/2014, తేది : 07-04-2014)
ఐటమ్ నెం. 2) శ్రీ ఏటుకూరి శౌరి రాయల్ గారి పేరిట గుంటూరు, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, ఏటుకూరు గ్రామం, డి.నెం. 86/బి, ప్లాట్ నెం. 18 మరియు 19 నందు 143.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలమునకు **హద్దులు : తూర్పు :** బి. అంకమ్మ గారి ఆస్తి, **దక్షిణం :** 18 అ॥ వెడల్పుగల రోడ్డు, **పడమర :** ఎ. విజయ్‌కుమారి గారి ఆస్తి, **ఉత్తరం :** సి. వెంకట శివ కుమార్ మరియు ఇతరుల ఆస్తి. (సేల్ డీడ్ నెం. 5008/2013, తేది : 15-04-2013)
3) శ్రీమతి ఏటుకూరి మారతమ్మ గారి పేరిట గుంటూరు జిల్లా, కొత్త గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్, ఏటుకూరు గ్రామం, దగ్గరి డి.నెం. 20-11, డి.నెం. 86, ప్లాట్ నెం. 11 నందు 148.22 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ స్థలమునకు **హద్దులు : తూర్పు :** 20 అ॥ వెడల్పుగల రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 12 కి చెందిన ఆస్తి, **పడమర :** ప్లాట్ నెం. 10 మరియు ఇ. శౌరి రాయల్ కి చెందిన ఆస్తి, **ఉత్తరం :** కొనతం శ్రీనివాసరావు మరియు ఇతరుల ఆస్తి. (సేల్ డీడ్ నెం. 9622/2013, తేది : 06-11-2013)

రిజర్వు ధర : రూ. 25,76,000/- ధరావత్తు : రూ. 2,57,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి వివరములు (బుడంపాడు) : ఐటమ్ -1 : శ్రీ ఆవుల శంకరరావు గారి పేరిట బుడంపాడు గ్రామం, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 400 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు :** డొంకరోడ్డు, **దక్షిణం :** ఆవుల శంకరరావు మరియు రేవతి లత గార్ల ఆస్తి, **పడమర :** ఐటమ్ నెం. 2 కి చెందిన ఆస్తి, **ఉత్తరం :** ఆవుల శంకరరావు మరియు రేవతి లత గార్ల ఆస్తి.
2 : శ్రీ ఆవుల శంకరరావు గారి పేరిట బుడంపాడు గ్రామం, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 400 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం. 1 ఆస్తి, **దక్షిణం :** ఆవుల శంకరరావు మరియు రేవతి లత గార్ల ఆస్తి, **పడమర :** ఐటమ్ నెం. 3 కి చెందిన ఆస్తి, **ఉత్తరం :** ఆవుల శంకరరావు మరియు రేవతి లత గార్ల ఆస్తి.
3 : శ్రీ ఆవుల శంకరరావు గారి పేరిట బుడంపాడు గ్రామం, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 200 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం. 2 ఆస్తి, **దక్షిణం :** ఆవుల శంకరరావు మరియు రేవతి లత గార్ల ఆస్తి, **పడమర :** యం. రమాదేవికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** ఆవుల శంకరరావు మరియు రేవతి లత గార్ల ఆస్తి.
ఐటమ్ - 2 : శ్రీ ఆవుల శంకరరావు మరియు శ్రీమతి ఆవుల రేవతి లత గార్ల పేరిట బుడంపాడు గ్రామం, సర్వీస్ రోడ్డు, అశోక్ లేలాండ్ సర్వీస్ సెంటర్ దగ్గర, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 250 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు :** డొంక రోడ్డు, **దక్షిణం :** ఎ. శంకరరావు మరియు ఎ. రేవతి లత గార్ల ఆస్తి, **పడమర :** ఐటమ్ నెం. 2 ఆస్తి, **ఉత్తరం :** యం. రమాదేవి గారి ఆస్తి.
2 : శ్రీ ఆవుల శంకరరావు మరియు శ్రీమతి ఆవుల రేవతి లత గార్ల పేరిట బుడంపాడు గ్రామం, సర్వీస్ రోడ్డు, అశోక్ లేలాండ్ సర్వీస్ సెంటర్ దగ్గర, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 250 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం. 1 ఆస్తి, **దక్షిణం :** ఎ. శంకరరావు మరియు ఎ. రేవతి లత గార్ల ఆస్తి, **పడమర :** యం. రమాదేవి గారి ఆస్తి, **ఉత్తరం :** యం. రమాదేవి గారి ఆస్తి,
ఐటమ్ -3 : శ్రీ ఆవుల శంకరరావు మరియు శ్రీమతి ఆవుల రేవతి లత గార్ల పేరిట బుడంపాడు గ్రామం, సర్వీస్ రోడ్డు, అశోక్ లేలాండ్ సర్వీస్ సెంటర్ దగ్గర, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 250 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు :** డొంక రోడ్డు, **దక్షిణం :** ఎ. శంకరరావు కి చెందిన ఆస్తి, **పడమర :** ఐటమ్ నెం. 2 ఆస్తి, **ఉత్తరం :** ఆవుల శంకరరావు & ఆవుల రేవతి లత గార్ల ఆస్తి.
2 : శ్రీ ఆవుల శంకరరావు మరియు శ్రీమతి ఆవుల రేవతి లత గార్ల పేరిట బుడంపాడు గ్రామం, సర్వీస్ రోడ్డు, అశోక్ లేలాండ్ సర్వీస్ సెంటర్ దగ్గర, డి.నెం. 286/ఎ, 287, 286/బి నందు 250 చ॥గ॥ల విస్తీర్ణములోని ఖాళీ నివాస స్థలమునకు **హద్దులు : తూర్పు :** ఐటమ్ నెం. 1 ఆస్తి, **దక్షిణం :** ఎ. శంకరరావు కి చెందిన ఆస్తి, **పడమర :** యం. రమాదేవికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** ఎ. శంకరరావు & ఎ. రేవతి లత గార్ల ఆస్తి.

రిజర్వు ధర : రూ. 1,40,00,000/- ధరావత్తు : రూ. 14,00,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

20) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) మెస్సర్స్ క్యూబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రై.లి. **మేనేజింగ్ డైరెక్టర్ : శ్రీ పిన్నమనేని హరీష్,** ఫ్లాట్ నెం. 13, వసుదేవ గార్డెన్స్, వినుకొండ రోడ్డు, నర్సరావుపేట, గుంటూరు జిల్లా - 522601. **2) శ్రీ పిన్నమనేని హరీష్ (మేనేజింగ్ డైరెక్టర్),** తండ్రి : రవి కిషోర్, ఫ్లాట్ నెం. 301, విద్యా విహార్ అపార్ట్‌మెంట్స్, ప్రకాష్ నగర్, నర్సరావుపేట-522601. **3) శ్రీ కోట పోతురాజు (డైరెక్టర్),** తండ్రి : రామయ్య, హెచ్.నెం. 5-68, చవిటిపాలెం, సంతమాగులూరు మండలం, ప్రకాశం జిల్లా, ఎపి-523302. **4) శ్రీ యం. లక్ష్మణకుమార్ (డైరెక్టర్),** తండ్రి : రామారావు, డి.నెం. 4-3-19, కోటప్పకొండ రోడ్డు, రవీంద్ర నగర్ దగ్గర, నర్సరావుపేట - 522601. **5) శ్రీ మోటుకూరి రామారావు,** తండ్రి : ఆంజనేయులు, హెచ్.నెం. 4-319, కోటప్పకొండ రోడ్డు, రవీంద్ర నగర్ దగ్గర, నర్సరావుపేట, గుంటూరు, ఎపి - 522607. **6) శ్రీమతి మరాసు హరిత,** భర్త: పిన్నమనేని హరీష్, ఫ్లాట్ నెం. 301, విద్యా విహార్ అపార్ట్‌మెంట్స్, ప్రకాశ్ నగర్, నర్సరావుపేట - 522601 (హామీదారులు / తనఖాదారులు).

బకాయి మొత్తం : ది. 01-04-2021 నాటికి రూ. 22,68,86,739.76/- (అక్షరాలా ఇరవై రెండు కోట్ల అరవై ఎనిమిది లక్షల ఎనభై ఆరు వేల ఏడు వందల ముప్పై తొమ్మిది రూపాయల డెబ్బై ఆరు పైసలు మాత్రమే) మరియు కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.

ఆస్తి వివరములు : ఐటమ్ నెం. 1 : గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, కొండకరువు గ్రామం, డాక్యుమెంట్ నెం. 1840/2015, తేది : 03-02-2015) : శ్రీ కోట పోతురాజు, తండ్రి : రామయ్య గారి పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, కొండకరువు గ్రామం, డోర్ నెం. 316-2 వద్ద విష్ణు ప్రియ గార్డెన్స్ నందు మొత్తం 947.88 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి. ప్లాట్ నెం. 24 (429 చ॥గ॥), ప్లాట్ నెం. 15 (260.75 చ॥గ॥) మరియు ప్లాట్ నెం. 16 (258.13 చ॥గ॥లు). **ప్లాట్ నెం. 24 హద్దులు : తూర్పు :** కార్యనిర్వాహకుని మిగిలిన భూమి, **దక్షిణం :** ప్లాట్ నెం. 23 స్థలము, **పడమర :** బి. శ్రీనివాసరావు, **ఉత్తరం :** కె. కొండ నుండి సిపిటి రోడ్డు, **ప్లాట్ నెం. 15 హద్దులు : తూర్పు :** వెంకటేశ్వర్లు భూమి, **పడమర :** 30 అ॥ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 14, **ఉత్తరం :** 3వ ఐటమ్, **ప్లాట్ నెం. 16 హద్దులు : తూర్పు :** యం. వెంకటేశ్వర్లు భూమి, **పడమర :** 30 అ॥ రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం. 17, **దక్షిణం :** 2వ ఐటమ్ కి చెందిన ప్లాట్ నెం. 15

రిజర్వు ధర : రూ. 68,25,000/- ధరావత్తు : రూ. 6,82,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 2 : (విద్యావిహార్ అపార్ట్‌మెంట్ ప్రకాశ్ నగర్, నర్సరావుపేట డాక్యుమెంట్ నెం. 5337/2010, తేది : 16-04-2010) శ్రీ పిన్నమనేని హరీష్, తండ్రి : రవి కుమార్ & శ్రీమతి పిన్నమనేని హరిత, భర్త : హరీష్ గార్ల పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట మున్సిపాలిటీ, సప్తపది మ్యారేజ్ హాల్ దగ్గర, ఐటిసి ఆఫీస్ రోడ్డు, ప్రకాష్ నగర్, దగ్గరి డోర్ నెంబర్లు : 12-19-21, 12-18-12/1, 12-18-12/2, 12-18-11, టి.ఎస్.నెం. 1796, 1803/1 వద్ద అవిభక్త మరియు పేర్కొనబడని వాటా 36 చ॥గ॥ (మొత్తం 600 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి) తో కలిపి 1500 చ॥అ॥ ప్లింత్ ఏరియాతో విద్యా విహార్ అపార్ట్‌మెంట్ నందు 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 301కి **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము, **దక్షిణం :** ఫ్లాట్ నెం. 302, **పడమర :** కామన్ కారిడార్, **ఉత్తరం :** శూన్యాకాశము.

రిజర్వు ధర : రూ. 43,20,000/- ధరావత్తు : రూ. 4,32,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 3 : (ప్రకాశం జిల్లా, నర్సరావుపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, సంతమాగులూరు గ్రామం, లక్ష్మి శ్రీనివాస గ్రానైట్స్ ఎదురు, డాక్యుమెంట్ నెం. 335/2008, తేది : 11-01-2008) శ్రీ మోతుకూరి లక్ష్మణకుమారి, తండ్రి : రామారావు, కంపెనీ డైరెక్టర్ (వ్యవసాయ భూమినుండి వ్యవసాయేతర భూమిగా మిర్పిడి చేసిన ఎల్.నెం. ఐ.ఆర్/ఆర్‌సి.నెం. 236/2013/07, తేది : 21-11-13) గారి పేరిట ప్రకాశం జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సంతమాగులూరు గ్రామం, డి.నెం. 28/ఇ-1బి1 వద్ద ఎకరా 1.25 సెంట్ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : తూర్పు :** నర్సరావుపేట నుండి వినుకొండ వెళ్ళే రోడ్డు, **పడమర :** జె. వెంకయ్య గారి ఆస్తి కొంత వరకు మరియు కాలువ, **ఉత్తరం :** జె. మంగయ్య గారి ఆస్తి **దక్షిణం :** యం. వెంకయ్య గారి భూమి.

రిజర్వు ధర : రూ. 56,25,000/- ధరావత్తు : రూ. 5,62,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 4 : (గుంటూరు జిల్లా, నర్సరావుపేట, వినుకొండ రోడ్డు, డాక్యుమెంట్ నెం. 910/2015, తేది : 19-01-2015) మెస్సర్స్ క్యూబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రై.లి. పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట మున్సిపాలిటీ ఔట్ సైడ్ ఏరియా, వినుకొండ రోడ్డు, సర్వే నెం. 301/సి, ప్లాట్ నెం. 13, వాసుదేవ్ గార్డెన్స్‌కి దక్షిణ భాగాన 233.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి మరియు అందలి నిర్మించిన రెండు అంతస్తుల బిల్డింగ్. (స్టిల్ట్ ఫ్లోర్ 986 చ॥అ॥ + జి.ఎఫ్. 986 చ॥అ॥ + ఎఫ్ ఎఫ్ 986 చ॥అ॥) హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 16, పడమర : ప్రధానోపాధ్యాయులు వదిలిన 30 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం : పి. యశోద రెడ్డి గారికి చెందిన ప్లాట్ నెం. 12, దక్షిణం : ప్లాట్ నెం. 14

రిజర్వు ధర : రూ. 89,10,000/- ధరావత్తు : రూ. 8,91,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 5 : (గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, కొండకరువు గ్రామం, డాక్యుమెంట్ నెం. 7027/2015, తేది : 15-05-2015) మెస్సర్స్ క్యూబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రై.లి. పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, కొండకరువు గ్రామ పంచాయితీ, కోటప్ప కొండ గార్డెన్స్, డి.నెంబర్లు : 298/ఎ, 298/బి, 338/ఎ, 300/ఎ, 300/బి, 300/సి, 301/2, ప్లాట్ నెం. 42 & 43 వద్ద 786.66 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఓపెన్ ప్లాట్స్. **తూర్పు :** 33 అ॥ రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 41, 44, **పడమర :** 33 అ॥ రోడ్డు, **ఉత్తరం :** 33 అ॥ వెడల్పు రోడ్డు

రిజర్వు ధర : రూ. 53,06,000/- ధరావత్తు : రూ. 5,30,600/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 6 : (గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, కొండకరువు గ్రామం, డాక్యుమెంట్ నెం. 6657/2016, తేది : 16-05-2016) మెస్సర్స్ క్యూబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రై.లి. పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, కొండకరువు గ్రామ పంచాయితీ, కోటప్ప కొండ గార్డెన్స్, డి.నెంబర్లు : 298/ఎ, 298/బి, 338/ఎ, 300/ఎ, 300/బి, 300/సి, 301/2, ప్లాట్ నెం. 29 & 30 వద్ద 465.00 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఓపెన్ ప్లాట్స్. **తూర్పు :** ప్లాట్ నెం. 31 & 32, **పడమర :** 33 అ॥ వెడల్పు గల పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** 33 అ॥ రోడ్డు, **దక్షిణం :** 33 అ॥ వెడల్పు రోడ్డు

రిజర్వు ధర : రూ. 31,38,000/- ధరావత్తు : రూ. 3,13,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 7 : (నర్సరావుపేట, కోటప్పకొండ, రవీంద్రనగర్, డాక్యుమెంట్ నెం. 4820/2008, తేది : 16-04-2008) శ్రీ మోతుకూరి రామారావు గారి పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట మండలం, యల్లమంద పంచాయితీ, కోటప్పకొండ రోడ్డు, రవీంద్ర నగర్, డోర్ నెం. 4-319, సర్వే నెం. 288/3-ఎఫ్ వద్ద 469.58 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి & బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** 20 అ॥ వెడల్పు గల రోడ్డు, **దక్షిణం :** 35 అ॥ వెడల్పు గల రోడ్డు, **పడమర :** జమ్ముల కోటయ్య గారు ఇతరులకు విక్రయించిన ఆస్తి, **ఉత్తరం :** సొంత ఆస్తి.

రిజర్వు ధర : రూ. 79,75,000/- ధరావత్తు : రూ. 7,97,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 8 : (నర్సరావుపేట, రవీంద్రనగర్, డాక్యుమెంట్ నెం. 1489/2017, తేది : 13-02-2017) శ్రీ మోతుకూరి లక్ష్మణకుమార్ గారి పేరిట కోటప్పకొండ రోడ్డు, అమరావతి హెూమ్స్, డి.నెం. 294-ఎ2ఎ, ప్లాట్ నెం. 12 వద్ద 159.72 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి & బిల్డింగ్. **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 13, **పడమర :** పుచ్చకాయల సుబ్బారావు, **ఉత్తరం :** ప్లాట్ నెం. 11

రిజర్వు ధర : రూ. 45,00,000/- ధరావత్తు : రూ. 4,50,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 9 : (ప్రకాశం జిల్లా, బల్లికురువ మండలం, అద్దంకి నుండి నార్కెట్‌పల్లి వెళ్ళే హైవే, వైదిన గ్రామం, డాక్యుమెంట్ నెం. 8976/2017, తేది : 18-07-2017) శ్రీ కోట పోతురాజు, తండ్రి : శ్రీ కోట రామయ్య గారి పేరిట ప్రకాశం జిల్లా, బల్లికురువ మండలం, వైదిన పంచాయితీ & గ్రామం, సర్వే నెం. 283/ఎ2 వద్ద ఎకరా 0.94 సెంట్ల విస్తీర్ణంలోని భూమికి హద్దులు : తూర్పు : షేక్ గోపి గారి భూమి, దక్షిణం : కె. అంకమ్మ గారి భూమి, పడమర : ఆర్ & బి రోడ్డు, ఉత్తరం : ఆర్. శివయ్య గారి భూమి.

రిజర్వు ధర : రూ. 21,15,000/- ధరావత్తు : రూ. 2,11,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఐటమ్ నెం. 10 : (ప్రకాశం జిల్లా, బల్లికురువ మండలం, గుడిపాడు గ్రామం, శంకరలింగం) మెస్సర్స్ క్యూబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రై.లి. పేరిట ప్రకాశం జిల్లా, బల్లికురువ మండలం, శంకరలింగం, గుడిపాడు గ్రామం, సర్వే నెం. 7/1, 7/2, 7/3, 7/4 మరియు 18/1ఎ వద్ద ఎకరా 11.10 సెంట్లు (ప్రైమరి సెక్యూరిటీ కింద ఎకరా 5.10 సెంట్లు & కొలాటరల్ సెక్యూరిటీ కింద ఎకరా 6.00 సెంట్లు) విస్తీర్ణంలోని ఫ్యాక్టరీ భూమి & బిల్డింగ్. (1) డాక్యుమెంట్ నెం. 15413/2014, తేది : 15-12-2014, 2) 15414/2014, తేది : 15-12-2014, 3) 15993/2014, తేది : 26-12-2014, 4) 15992/2014, తేది : 26-12-2014) **హద్దులు : తూర్పు :** పిఎస్ఎన్ రాజు గారి ఆస్తి మరియు ఇతరుల భూమి), **పడమర :** పిఎస్ఎన్ రాజు గారి ఆస్తి మరియు ఇతరుల భూమి, **ఉత్తరం :** నక్కల రోడ్డు మరియు కొండ, **దక్షిణం :** ఏల్చూరి సుబ్బారావు గారి ఆస్తి. **పైన పేర్కొన చిరునామా నందు మెస్సర్స్ క్యూబ్ ఇండియా పేపర్ మిల్స్ ప్రై.లి. కి చెందిన ప్లాంట్ మరియు మెషినరీ తో సహా.**

రిజర్వు ధర : రూ. 20,04,09,000/- ధరావత్తు : రూ. 2,00,40,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in** మరియు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి / ఛీఫ్ మేనేజర్ గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్ లేదు, ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తి పరిశీలన కోసం **Mail ID: arb.vijayawada@unionbankofindia.bank** లలో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్(ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 03-12-2022
ప్రదేశం : ANU క్యాంపస్, గుంటూరు

ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ

మీకోసం

రాజ్‌మా గింజలు ఉడికించేటప్పుడు కొద్దిగా ఇంగువ, శొంఠిపొడి వేస్తే అవి తిన్నవారికి గ్యాస్ ఫామ్ అవ్వకుండా ఉంటుంది.

జీవన సౌరభం

గొప్పగా జీవించడం అంటే ఆడంబరంగా జీవించడం కాదు.. ఆనందంగా జీవించడం.

చిన్నారులం

బుడిబుడి అడుగుల బుడతలం
చెంగు చెంగున దూకే ఉడతలం
చిన్నారి పొన్నారి పిడుగులం
కమ్మ కమ్మని చిలుక పలుకులం

ప్రకృతి ఒడిలో ఆడుకునే బొమ్మలం
చదువులమ్మ గుడిలోచదువే వెలుగులం
చిగురు వేస్తున్న చిరు రెమ్మలం
కందిపోయే లే లేత బుగ్గలం

పురి విప్పిన నెమలి నాట్యాలం
చందమామ స్వచ్ఛమైన నవ్వులం
సుగంధాలు వెదజల్లే పువ్వులం
భవిత కలల ఆశల సౌదాలం

తప్పటడుగుల తప్పులం
సరిదిద్దుకునే ఒప్పులం
అమ్మానాన్నల ప్రతిరూపాలం
టీచర్లు చెక్కిన అపురూప శిల్పాలం

- పి.బక్కారెడ్డి
97053 15250



అవి ఏవీ?

చిన్నారులూ, పై వరుసలో ఉన్న నక్కల్లో ఒకటి, కింది వరుసలో ఉన్న నక్కల్లో మరొకటి ఒకే విధంగా ఉన్నాయి. అవి ఏంటో కనిపెట్టండి.

జవాబు: 2-8

నేను గీసిన బొమ్మ



- బొడ్డు రాంచరణ్,
8వ తరగతి,
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
భూంపల్లి,
సిద్దిపేట జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

మత్తు ప్రమాదం

మత్తు పదార్థాలు మనిషి మానసిక స్థితిపై ప్రభావం చూపడమే కాకుండా శరీరంలోని అన్ని అవయవాలను అస్తవ్యస్తం చేస్తాయి. వాటికి బానిసలైన వారి ప్రవర్తన చాలా భిన్నంగా ఉంటుంది. వీటికి అలవాటుపడి యువత ప్రాణాలు కోల్పోతున్న వారెందరో. ఇప్పుడు పదహారేళ్ల వయస్సులో యువత ఈ పెడదోవ పడుతున్నట్లు అధ్యయనాలు వెల్లడించాయి. ఒకరిని చూసి మరొకరు అలవాటు చేసుకోవడం, పొగ, మద్యం తాగడం స్టైల్‌గా భావిస్తున్నారు. ఒకరిని చూసి మరొకరు అలవాటు చేసుకుంటున్నారు. దీనికి సినిమాలు కూడా ఎంతో కొంత ప్రభావం లేకపోలేదు. వీటి నుంచి బయట పడాలంటే చాలా కష్టం. అయినా అనుకుంటే సాధ్యకానిదంటూ ఏమీ లేదు. ప్రయత్నిస్తే త్వరగా బయటపడొచ్చు.

డ్రగ్స్‌లో నల్లమందు, గంజాయి, హెరాయిన్, మారిజువానా, కొకైన్, ఎల్.ఎస్.డి. చాలా రకాలున్నాయి. కొన్నిటిని ముక్కుతో పీలుస్తారు. కొన్నిటిని సిగరెట్‌లో నింపుకొని పొగ తాగుతారు. కొన్నిటిని మద్యంలో కలుపుకుని, మాత్రల రూపంలో, ఇంజెక్షన్‌ల రూపంలో తీసుకుంటారు. మాదక ద్రవ్యాల ఉత్పత్తి అత్యధికంగా జరుగుతున్న దేశాల్లోనూ, అధికంగా ఉపయోగిస్తున్న వారిలోనూ భారత్ ముందుంది. సమిష్టిగా అందరూ కృషి చేస్తేనే మాదక ద్రవ్యాల నిర్మూలన సాధ్యం అవుతుంది. అందుకు కుటుంబ సభ్యులు, డాక్టర్లతో పాటు స్వచ్ఛంద సంస్థలూ సహకారం చాలా అవసరం.

నాడీ వ్యవస్థపై ప్రభావం

మొదటిసారి మత్తు పదార్థం తీసుకున్నప్పుడు అది నాడీ మండలానికి చేరి మెదడులోని నాడీ కణాలను ఉత్తేజపరుస్తుంది. తద్వారా డోపమైన్ అనే రసాయన పదార్థం విడుదలై మత్తుగా, హుషారుగా ఉన్నట్లుగా అనుభూతి పొందుతారు. ఈ అనుభూతి పొందే ప్రయత్నంలోనే బానిసలవుతారు. దీనివల్ల దుష్ప్రభావాలు నేరుగా మెదడుపైన, కేంద్ర నాడీ వ్యవస్థపైన చూపుతాయి. ఊపిరితిత్తుల పనితీరు మందగిస్తుంది. రోగనిరోధక శక్తి వ్యవస్థ బాగా దెబ్బతింటుంది. శరీరం శుష్కించిపోతుంది. లివర్‌పై ఒత్తిడి ఏర్పడి, పని చేయని స్థితి ఏర్పడుతుంది. గుండె వేగంలో మార్పులు వస్తాయి. రక్తప్రసరణకు ఆటంకాలు ఏర్పడతాయి. జ్ఞాపకశక్తి క్షీణిస్తుంది. మూర్ఛ, పక్షవాతం వంటివి వస్తాయి.ఆకలీ తగ్గిపోతుంది. నిద్ర పట్టదు. నోరు ఎండిపోవటం, ఏకాగ్రత లేకపోవడం, ఎదురుగా ఏం జరుగుతుందో అర్థం చేసుకోలేని గందరగోళం ఏర్పడుతుంది. అందుకే మత్తుకు దూరంగా ఉండాలి. లేకుంటే కుటుంబాల్లో కలహాలు వస్తాయి. జీవితంలో ఆర్థికంగా, మానసికంగా కుంగిపోయే ప్రమాదమూ ఉంది. మత్తుకు బానిసైన వారు మానసిక వైద్యుల పర్యవేక్షణలో తప్పకుండా చికిత్స చేయించుకోవాలి.

తల్లిదండ్రులు గమనించాలి

మాదక ద్రవ్యాలకు బలహీనులైన విద్యార్థులు త్వరగా ఆకర్షణకు గురవుతున్నారు. అందుకే తల్లిదండ్రులు నిత్యం పిల్లల ప్రవర్తనని గమనిస్తూ ఉండాలి. ఆ అలవాట్లను ఏ పరిస్థితుల్లో అలవాటు చేసుకున్నారో తెలుసుకోవాలి. వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలి. కొట్టడం, తిట్టడం చేయకూడదు. కుటుంబసభ్యులు ఏవిధంగా బాధపడుతుందో తెలియజేయాలి. వారి భవిష్యత్తు పట్ల మీరు ఏ విధంగా కష్టపడుతున్నారో తెలియజేయాలి. నిత్యం మంచి మాటలు చెబుతుండాలి. ఓర్పు, సహనం ప్రదర్శిస్తూ వారితో స్నేహంగా మెలిగినప్పుడే వారి ప్రవర్తనలో మార్పు వస్తుంది. ఎటువంటి వారితో స్నేహం చేస్తున్నారనేది కూడా ఇక్కడ చాలా ముఖ్యం. పిల్లలు హాస్టల్లో ఉన్నట్లయితే మరింత జాగ్రత్త వహించాలి. అక్కడే వారికి స్వేచ్ఛ వస్తుంది. చెడు మార్గంలో అడుగు పెట్టే అవకాశమూ ఉంది. అందుకే అటువంటి దురలవాట్ల పట్ల అవగాహన కల్పించాలి. బలహీనతలను అధిగమించి చదువు మీద శ్రద్ధ పెట్టమని చెబుతుండాలి. పోటీ ప్రపంచంలో విజ్ఞానం ఎంత ముఖ్యమో గుర్తుచేస్తుండాలి. లక్ష్యసాధన వైపుగా వారి వెన్నంటే ఉండి ప్రోత్సహిస్తుండాలి.

ఒంటరిగా వదలకూడదు

మత్తుకు అలవాటుపడ్డవారిని ఒంటరిగా ఉంచకూడదు. ఒక్కోసారి విచక్షణ కోల్పోయి నేర ప్రవృత్తికి అలవాటు పడతారు. దాడులు చేయడం, విలాసవంతంగా ఉండడం చేస్తారు. దొంగతనాలకీ పాల్పడతారు. కాసేపు మత్తు పదార్థం లభించకుంటే పిచ్చివారిగా మారిపోతారు. కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు. పని చేసే శక్తి తగ్గిపోతుంది. అటువంటి వారిని వెంటనే గుర్తించాలి. తగిన వైద్యంతో పాటు కౌన్సిలింగ్ చేయడం చాలా అవసరం.

- డాక్టర్ బి. జయలక్ష్మి
ఆయుష్ మెడికల్ ఆఫీసర్

రోగ నిరోధకతను పెంచే

క్యాలీఫ్లవర్

క్యాలీ ఫ్లవర్లో ఆరోగ్యాన్ని పెంచే ఎన్నో గుణాలున్నాయి. ఇందులో విటమిన్ బి సమృద్ధిగా లభిస్తుంది. పోషకాలు ఎక్కువగానూ, క్యాలరీలు తక్కువగానూ ఉంటాయి. ఇందులో పుష్కలంగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, క్యాన్సర్ నుంచి రక్షించే ఫైటో న్యూట్రియంట్లు ఎక్కువగా ఉంటాయి.

- క్యాలీఫ్లవర్‌లో పీచుతోపాటు నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి దీన్ని తీసుకోవడం వల్ల శరీర బరువు తగ్గిస్తుంది. జీర్ణాశయాన్ని ఆరోగ్యంగా ఉంచేలా చేయడంలో సహాయ పడతాయి. ఊబకాయం, మధుమేహం, గుండె జబ్బుల బారిన పడకుండా రక్షించడంలో క్యాలీఫ్లవర్ తోడ్పడుతుంది. ఇందులో విటమిన్ కె ఎముకల దృఢత్వానికి దోహదపడుతుంది.
- క్యాలీఫ్లవర్ రసంలో యాంటీ ఆక్సిడెంట్లూ క్యాన్సర్ నుంచి రక్షించే ఫైటో న్యూట్రియంట్లూ ఎక్కువగా ఉంటాయి. తరచూ తీసుకుంటే క్యాన్సర్ తగ్గుముఖం పడుతుంది. పెద్ద ప్రేగులు శుభ్రమవుతాయి.
- బ్రెస్ట్ క్యాన్సర్ క్యాలీ ఫ్లవర్‌లో ఇండోల్ 3 కార్బినాల్ అనే యాంటీ ఆక్సిడెంట్ పుష్కలంగా ఉంటుంది. ఇది స్త్రీ, పురుషులిద్దరిలోనూ రొమ్ము, ప్రత్యుత్పత్తి అవయవ క్యాన్సర్లు రాకుండా కాపాడతాయి.
- శరీరంలో బ్లడ్ సెల్స్ లెవల్స్ తగ్గిపోయి రక్తహీనత ఏర్పడుతుంది. దీనివల్ల నీరసం, అలసట వస్తాయి. అప్పుడు క్యాలీఫ్లవర్‌ను ఉడికించి కూరలు లేదా సలాడ్స్ రూపంలో తీసుకోవడం మంచిది.
- మచ్చలు, ఎండకు కమిలిన చర్మంపై క్యాలీఫ్లవర్ రసం రాసుకుని, ఆరిన తర్వాత శుభ్రం చేసుకోవాలి. ఇలా వారం రోజులు చేస్తే.. గాయాలు తగ్గుతాయి. విటమిన్ సి, పీచు అధికంగా ఉన్న క్యాలీఫ్లవర్‌ను తినడం వల్ల యూరినరీ ఇన్ఫెక్షన్స్, కిడ్నీ సంబంధిత వ్యాధుల నుంచి సమస్యల నుంచి బయటపడొచ్చు.

వెండితెరపై మత సామరస్యం..

సినిమా అనగానే మనకు రకరకాల వినోదం గుర్తుకువస్తుంది. వాస్తవ సంఘటనల ఆధారంగా సినిమాలు రావడం చాలా తక్కువ. కానీ సినిమా గొప్ప ప్రభావవంత మాధ్యమం. వినోదం పంచడమే కాదు, విజ్ఞానదాయకంగా నడిచిన చరిత్ర సినిమా రంగానికుంది. ప్రేమ కథలు, కుటుంబ కథలే కాదు.. సమకాలీన పరిస్థితులు, కుల, మత అంతరాలు.. ధనిక, పేద తారతమ్యం ప్రతిబింబించే అనేక చిత్రాలు ప్రేక్షకులను అలరించాయి. ఆలోచింప చేశాయి. అభిరుచి గల ఎంతోమంది దర్శకులు గొప్ప ప్రభావవంత సినిమాలు తీసి సినిమా చరిత్రలో చెరగని ముద్రవేసుకున్నారు. అల్లర్లు, మారణహోమాలతో దేశం అల్లకల్లోలంగా మారిన వేళ మత సామరస్యం వంటి క్లిష్టమైన అంశాలు తెరకెక్కించిన సాహస దర్శకులు ఉన్నారు.

90వ దశకమంతా కుటుంబ కథ చిత్రాలు, ప్రేమ కథా చిత్రాలు, వినోదాత్మకం వంటి చిత్రాలే ఎక్కువగా రూపొందేవి. ఆ మూస ధోరణికి భిన్నంగా మణిరత్నం 'బొంబాయి' సినిమా తీశారు. అందమైన ప్రేమకథతో పాటు ఆనాటి సామాజిక పరిస్థితులకు తగ్గట్టుగా సినిమా కథ సాగుతుంది. 1995 మార్చి 10న ఈ సినిమా విడుదలైంది.

1992లో బాబ్రీ మసీదు కూల్చివేత ఘటనను సినిమా కథలో జోడించడమంటే పెద్ద సాహసమని చెప్పాలి. ఆ ఘటన తరువాత దేశం యావత్తు నివురుగప్పిన నిప్పులా రగులుతోంది. ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా మత విద్వేషాలకు దారితీస్తోంది. ముఖ్యంగా ముంబయి మహానగరం అట్టుడికిపోతోంది. సంఘ విద్రోహ శక్తుల అరాచకాలు ఎక్కువయ్యాయి. సామాన్యజనం అల్లాడిపోయారు. అటువంటి క్లిష్టపరిస్థితుల్లో మణిరత్నం 'బొంబాయి' సినిమా ఎంచుకున్నారు. తానే స్వయంగా కథ సిద్ధం చేసుకున్నారు. అరవిందస్వామి, మనీషాకొయిరాల ప్రధాన పాత్రలుగా చేసిన ఈ సినిమా తమిళంలో విడుదలై తెలుగు, హిందీలో డబ్ అయ్యింది. సినిమా కంటెంట్ బలంగా ఉంటే భాషతో పనిలేదని నిరూపించిన సినిమాల్లో 'బొంబాయి' ఒకటి. మతసామరస్యం ప్రతిబింబించే ఎన్నో సంఘటనల సమాహారంగా చిత్రం సాగుతుంది. దేశ ప్రజల్లో గొప్ప మతసామరస్యాన్ని ప్రజ్వలింపజేసిన చిత్రంగా 'బొంబాయి' ఎప్పటికీ నిలిచిపోతుంది.

బాబ్రీ మసీదు కూల్చివేత ఘటన ప్రభావంతో 'ఖడ్గం' సినిమా తెరకెక్కించానని చాలా సందర్భాల్లో కృష్ణవంశీ చెప్పేవారు. కోడైరెక్టర్‌గా ఉన్న వంశీ అప్పట్లోనే ఆ అంశంపై ఓ కథ కూడా సిద్ధం చేసుకున్నారు. అయితే ఆ తరువాత ఆయన డైరెక్టరుగా మారి పెద్ద పెద్ద హీరోలతో సినిమాలు చేయడం మొదలుపెట్టారు. 2002 నాటికి గాని తొలి రోజుల్లో రాసుకున్న కథను 'ఖడ్గం' పేరుతో సినిమాగా తెరకెక్కించగలిగారు. అయితే ముంబయి ఘటన ప్రభావమని చెప్పినా ఈ సినిమా ఆద్యంతం దేశభక్తి ప్రధానంగా సాగుతుంటుంది. రవితేజ, శ్రీకాంత్, ప్రకాష్‌రాజ్ ప్రధాన తారాగణంగా రూపొందిన ఈ సినిమాలో తీవ్రవాదం, దేశభక్తి చూపిస్తూనే.. మరోపక్క సినిమా రంగం దాని ప్రభావాన్ని మరో అంశంగా స్పృశించారు. మతసామరస్య చిత్రంగా దీన్ని చెప్పలేకపోయినా హిందూ ముస్లిం ఐక్యతను ప్రతిబింబించే దేశభక్తి పాటలకు కేరాఫ్ అడ్రస్‌గా 'ఖడ్గం' సినిమా ప్రేక్షకుల మదిలో నిలిచిపోయింది.

మత సామరస్యం చాలా సున్నితమైన అంశం. భావోద్వేగాల భరితం. మన సినిమాల్లో అభిరుచి గల దర్శకుల చిత్రాల్లో ఎక్కడో ఒక చోట ఒక సన్నివేశ రూపంలోనో.. పాట రూపంలోనో మతసామరస్య అంశాలు దర్శనమిస్తుంటాయి. అలనాటి చిత్రం 'నిప్పులాంటి మనిషి'లో హిందూ, ముస్లిం పాత్రల్లో సీనియర్ ఎన్‌టిఆర్, కైకాల సత్యనారాయణ నటించారు. వారి స్నేహానికి చిహ్నంగా 'స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం..' అంటూ సాగే పాట అప్పట్లో పెద్ద హిట్ సాంగ్‌గా నిలిచింది. తెలుగు సినిమా చరిత్రలో అటువంటి మతసామరస్య పాటలు అనేకం. అలాగే హిందు, ముస్లిం యువతీ, యువకుల మధ్య ప్రేమ చిగురించడం, రెండు వేరు వేరు మతాల యువకులు, యువతుల మధ్య స్నేహం, తమ మతం కాకపోయినా క్లిష్ట పరిస్థితిల్లో ఉన్న ఇతర మతాల కుటుంబాలను, పిల్లలను అక్కున చేర్చుకోవడం, మతాలతో సంబంధం లేకుండా మేమంతా ఒక్కటే అంటూ భిన్న మతాల వారంతా కలిసికట్టుగా ఉండడం వంటి సన్నివేశాలు 'ముఠా మేస్త్రీ', 'స్టాలిన్', 'సంపంగి', 'మళ్లీ మళ్లీ రాని రోజు' వంటి అనేక సినిమాల్లో కనిపిస్తాయి.

మతం కంటే మానవత్వం ముఖ్యమని చాటిచెప్పిన సినిమాలు కూడా చాలానే ఉన్నాయి. హిందూ, ముస్లిం ఐక్యతను సూచిస్తూ టైటిల్స్ పెట్టడం కూడా అప్పుడప్పుడూ కనపడుతుంది. సాయికుమార్ నటించిన 'ఈశ్వర్ అల్లా', కృష్ణ, రజనీకాంత్, చంద్రమోహన్ నటించిన 'రామ్ రహీమ్ రాబర్ట్', రవితేజ నటించిన 'అమర్ అక్బర్ ఆంటోని' వంటి చిత్రాలు ఆ కోవలోకి వస్తాయి.

మతం కంటే ముందు మనమంతా మనుషులమని చాటిచెప్పే ఈ తరహా సినిమాలు ఇప్పుడు మచ్చుకు ఒక్కటీ కనిపించడం లేదు. దేశంలో ఎక్కడో ఓ చోట అల్లర్లు, ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. ఆ ప్రభావం దేశ ప్రజలందరి మధ్య చిచ్చుపెడుతోంది. చాపకింద నీరులా వ్యాపిస్తున్న ఈ ధోరణిలో మార్పు రావాలంటే సినిమా రచయితలు, దర్శకులు తమ కలాలకు పదునుపెట్టాలి. దేశ ప్రజల ఐక్యతకు చిహ్నంగా వెండితెరపై మళ్లీ మత సామరస్య చిత్రాలను తెరకెక్కించాలి.

మెస్సీ మ్యాజిక్

క్వార్టర్‌ఫైనల్లో అర్జెంటీనా - ఆస్ట్రేలియాపై 2-1తో గెలుపు

దోహా (ఖతార్)

ఖతార్‌లో మెస్సీ మ్యాజిక్ కొనసాగుతోంది. కెరీర్ మైలురాయి మ్యాచ్‌లో లియోనల్ మెస్సీ.. అంచనాలను అందుకున్నాడు. సూపర్ గోల్‌తో అర్జెంటీనాను క్వార్టర్‌ఫైనల్‌కు తీసుకెళ్లాడు. ఆస్ట్రేలియాతో ప్రీ క్వార్టర్‌ఫైనల్ పోరులో అర్జెంటీనా 2-1తో ఘన విజయం సాధించింది. ప్రథమార్ధంలో ఓ గోల్, ద్వితీయార్ధంలో ఓ గోల్ నమోదు చేసిన అర్జెంటీనా.. క్వార్టర్‌ఫైనల్ బెర్త్‌ను సొంతం చేసుకుంది. గత ఆరు ప్రపంచకప్‌ల్లో ఐదుసార్లు అర్జెంటీనా ప్రీ క్వార్టర్‌ఫైనల్లో విజయం సాధించింది. 2018 ప్రపంచకప్‌లో చాంపియన్ ఫ్రాన్స్ చేతిలో ఓడి, క్వార్టర్స్‌కు ముందే నిష్క్రమించింది. 35వ నిమిషంలో లియోనల్ మెస్సీ మ్యాజిక్ గోల్ కొట్టగా, 57వ నిమిషంలో జులియన్ అల్వారెజ్ మరో గోల్ సాధించాడు. అర్జెంటీనా మిడ్‌ఫీల్డర్ ఎంజో ఫెర్నాండెజ్ సాయంతో ఆస్ట్రేలియా 77వ నిమిషంలో గోల్ నమోదు చేసింది. అగ్ర జట్టు అర్జెంటీనా చేతిలో ఓటమితో ప్రపంచకప్ నుంచి ఆస్ట్రేలియా నిష్క్రమించింది. ఫిఫా ప్రపంచకప్‌లో కంగారూ జట్టుకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. 2006 ప్రపంచకప్‌లో సైతం ప్రీ క్వార్టర్స్‌కు చేరుకున్న ఆస్ట్రేలియా.. అప్పటి చాంపియన్ ఫ్రాన్స్ చేతిలో ఓటమిపాలైంది. గత నాలుగు ప్రపంచకప్‌లుగా ఆస్ట్రేలియా దక్షిణ అమెరికాకు చెందిన జట్ల చేతిలో భంగపాటుకు గురవుతూనే ఉంది. బ్రెజిల్ (2006), చిలీ (2014), పెరూ (2018), అర్జెంటీనా (2022)లు ఆస్ట్రేలియాపై విజయాలు సాధించాయి. ఇక కీలక క్వార్టర్‌ఫైనల్లో నెదర్లాండ్స్‌తో అర్జెంటీనా తలపడనుంది. 1974, 1978, 2010 ప్రపంచకప్ ఫైనల్స్ చేరినా నెదర్లాండ్స్ రన్నరప్‌గానే నిలిచింది. అర్జెంటీనా 1930, 1978, 1986, 1990, 2014 ప్రపంచకప్ ఫైనల్స్ ఆడగా.. 1978, 1986 ప్రపంచకప్ విజేతగా నిలిచింది.

మెస్సీ ఉత్సాహం : ఆస్ట్రేలియాతో ప్రీ క్వార్టర్స్‌లో అర్జెంటీనాకు ఆశించిన ఆరంభం లభించలేదు. ఆస్ట్రేలియా ఆటగాళ్లు అర్జెంటీనా ప్లేయర్లను బాగానే ఇరకాటంలో పడేశారు. డిఫెన్స్‌లో గట్టిగా నిలబడిన ఆస్ట్రేలియా.. అర్జెంటీనాను అంత తేలిగ్గా కదలివ్వలేదు. దీంతో అర్జెంటీనా దూకుడు ప్రదర్శించినా ఫలితం లేకపోయింది. 35వ నిమిషంలో లియోనల్ మెస్సీ అభిమానుల నిశ్శబ్దానికి ముగింపు పలికాడు. ఫ్రీ కిక్ వృథా కాగా.. అర్జెంటీనా ఆ అవకాశాన్ని పున సృష్టించింది. అలెక్సిస్ అలిస్టర్ బంతిని నికోలస్‌కు పాస్ చేశాడు. గోల్ పోస్ట్‌కు ముందు బంతిని మెస్సీకి పాస్ చేశాడు నికోలస్. ఇద్దరు ఆస్ట్రేలియా డిఫెండర్లను, గోల్ కీపర్‌ను మాయ చేసిన మెస్సీ.. లెఫ్ట్ కిక్‌తో బంతిని నేరుగా గోల్‌పోస్ట్‌లోకి పంపించాడు. మెస్సీ గోల్‌తో స్టేడియం దద్దరిల్లింది. గోల్‌పోస్ట్ వెనకాలకు వెళ్లిన మెస్సీ.. అభిమానుల ముంగిట వరల్డ్‌కప్ నాకౌట్ దశలో తొలి గోల్ సంతోషాన్ని పంచుకున్నాడు. మెస్సీ మెరుపు గోల్‌తో ప్రథమార్ధాన్ని 1-0తో ఆధిక్యంతో ముగించింది అర్జెంటీనా.

అర్జెంటీనా ప్రయత్నాలను ఆస్ట్రేలియా నిలకడగా నిలువరించింది. ద్వితీయార్ధంలో మరోసారి గోల్ చేసే అవకాశం ముంగిట నిలిచిన మెస్సీ.. అనూహ్యంగా జారి కిందపడ్డాడు. లేదంటే, మెస్సీ మరో గోల్ కొట్టేవాడే. 57వ నిమిషంలో ఆస్ట్రేలియా గోల్ కీపర్ మాథ్యూ రియాన్ పొరపాటును జులియన్ అల్వరెజ్ గొప్పగా సద్వినియోగం చేసుకున్నాడు. గోల్ ప్రయత్నాన్ని అడ్డుకున్న మాథ్యూ బంతిని తన వద్ద నిలుపుకోలేదు. అది అతడికి కాస్త ముందు జరిగింది. దీంతో అక్కడే ఉన్న అల్వరెజ్ మెరుపు వేగంతో బంతిని గోల్‌పోస్ట్‌లోకి కొట్టాడు. దీంతో అర్జెంటీనా ద్వితీయార్ధం ఆరంభంలోనే మరో గోల్ నమోదు చేసింది. 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. 77వ నిమిషంలో ఆస్ట్రేలియా సైతం గోల్ ఖాతా తెరిచింది. సబ్‌స్టిట్యూట్‌గా వచ్చిన క్రెయిగ్ గుడ్‌విన్ గోల్‌పోస్ట్‌కు 25 అడుగుల దూరం నుంచి కిక్ కొట్టాడు. అర్జెంటీనా డిఫెండర్ ఫెర్నాండెజ్ ఆ బంతిని అడ్డుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో బంతి దిశను మార్చగా, అది నేరుగా గోల్ పోస్ట్‌లోకి చేరుకుంది. 1-2తో రేసులోకి వచ్చిన ఆస్ట్రేలియా మ్యాచ్ ముగియడానికి క్షణాల ముంగిట మరో అద్భుతమే చేసేందుకు సిద్ధమైంది. ఆసీస్ డిఫెండర్ అజీజ్ బెహిచ్ ఏకంగా నలుగురు అర్జెంటానా ఆటగాళ్లను దాటుకుని గోల్ కోసం దూసుకెళ్లాడు. ఆసీస్ రెండో గోల్ చేసిందనే అందరూ అనుకున్నారు. సరైన సమయంలో బంతిని పట్టుకున్న అర్జెంటీనా గోల్ కీపర్.. మ్యాచ్ అదనపు సమయానికి దారితీయకుండా నిలువరించాడు.

మిరాజ్ మిరాకిల్ : మీర్పూర్

బంగ్లాదేశ్ లక్ష్యం 187 పరుగులు. 136 పరుగులకే 9 వికెట్లు పతనం. చివరి వికెట్‌కు బంగ్లాదేశ్ 51 పరుగులు చేయాలి. భారత్ ఒక్క వికెట్ పడగొడితే చాలు. టీమ్ ఇండియా విజయం లాంఛనమే అనిపించింది. కానీ మెహిది హసన్ మిరాజ్ (38 నాటౌట్, 39 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) అదరగొట్టాడు. ముస్తాఫిజుర్ రెహమాన్ (10 నాటౌట్, 11 బంతుల్లో 2 ఫోర్లు)తో కలిసి పదో వికెట్‌కు అజేయంగా 51 పరుగులు జోడించాడు. భారత్‌తో తొలి వన్డేలో బంగ్లాదేశ్‌ను వికెట్ తేడాతో విజయాన్ని అందించాడు. కెప్టెన్ లిటన్ దాస్ (41, 63 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), షకిబ్ అల్ హసన్ (29, 38 బంతుల్లో 3 ఫోర్లు) మెరిసినా.. భారత బౌలర్ల మెరుపులతో బంగ్లాదేశ్ వరుసగా వికెట్లు కోల్పోయింది. మిరాజ్, ముస్తాఫిజుర్‌లు అద్వితీయ ప్రదర్శనతో 46 ఓవర్లలోనే ఛేదన ముగించారు. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 41.2 ఓవర్లలోనే కుప్పకూలింది.

ఇన్నింగ్స్‌తో మిరాజ్ (38) గెలుపు గర్జన

కెఎల్ రాహుల్ (73, 70 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) అర్ధ సెంచరీతో భారత్‌ను ఆదుకున్నాడు. షకిబ్ (5/43), హొస్సేన్ (4/47) భారత్ పతనాన్ని శాసించారు. అసమాన ఇన్నింగ్స్ నమోదు చేసిన మెహిది హసన్ మిరాజ్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు. భారత్, బంగ్లాదేశ్ రెండో వన్డే బుధవారం మీర్పూర్‌లోనే జరుగనుంది.

అతనొక్కడే! : 187 పరుగులను బంగ్లా సులువుగా ఛేదించాల్సింది. కానీ భారత బౌలర్లు సమిష్టిగా పోరాడారు. భారత్‌ను తిరిగి రేసులోకి తీసుకొచ్చారు. ఇన్నింగ్స్ తొలి బంతికే చాహర్ వికెట్ తీయగా.. మిడిల్ ఓవర్లలో మహ్మద్ సిరాజ్ విజృంభించాడు. వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ సేన్‌లు సైతం మెరవటంతో బంగ్లాదేశ్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. కెప్టెన్ లిటన్ దాస్ (41), షకిబ్ అల్ హసన్ (29) ఉండగా బంగ్లాదేశ్ 74/2తో పటిష్ఠ స్థితిలో నిలిచింది. కానీ వరుస వికెట్లు బంగ్లాను ఒత్తిడిలో పడేశాయి. మహ్మదుల్లా (14), ముష్ఫికర్ (18), అనాముల్ (14), అఫిఫ్ (6) సహా హొస్సేన్ (0), మహమూద్ (0) నిరాశపరిచారు. 136 పరుగులకే 9 వికెట్లు చేజార్చుకున్న బంగ్లాదేశ్ ఓటమి కోరల్లో చిక్కుకుంది. ముస్తాఫిజుర్‌తో కలిసి చివరి వికెట్‌కు 41 బంతుల్లోనే 51 పరుగుల భాగస్వామ్యం నమోదు చేసిన మిరాజ్ (38 నాటౌట్) మీర్పూర్‌లో భారత్‌కు గట్టి పంచ్ ఇచ్చాడు. చివరి ఓవర్లలో యార్కర్లు సంధించని భారత్.. లెంగ్త్ బాల్స్‌తో మూల్యం చెల్లించింది. మిరాజ్ క్యాచులను రాహుల్, సుందర్ వదిలేయటం సైతం బంగ్లాకు కలిసొచ్చింది.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68